శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౨౭ } బహుధాన్యనామసంవత్సరము. చైత్రవైశాఖమాసములు. { సంచిక ౧



కాకినాడ:

కొత్తపల్లి సూర్యరావుచే బరిషత్కార్యాలయమునఁ

బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

విడిసంచిక, రు ౦-౮-౦.

1938 ఏప్రిల్, మే.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)



కాకినాడ:

ప్రమాథినామసంవత్సరము

సంపుటము ౨౮

1939-40

ప్రమాధినామసంవత్సరము.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౮. { ప్రమాథినామసంవత్సరము. చైత్రవైశాఖ మాసములు. } సంచిక

స్వవిషయము.

ఈసంచికతోఁ బరిషత్పత్రిక కిరువదియెనిమిదవ వత్సరము ప్రా భమయినది. స్థాపించినది మొదలు, ఆంధ్రభాషాభివృద్ధికై పరిష పాటుపడుచున్న విషయ మందఱకును దెలిసియున్నది. నాఁటికిని నేఁటి బరిషదాశయ మొకటియే. ప్రథమసమావేశమున వ్యావహారిక భా ప్రయోగము, అర్ధానుస్వారము, శకటరేఫము, సంధి, అన్యదేశ్యము గూర్చి పండితు లేకగ్రీవముగ నంగీకరించిన తీర్మానములే నేఁటికిని వ కాదర్శప్రాయములై యున్నవి. (1) 'గ్రంథరచనమునఁ బూర్వలా ణికమతానుసారమగు భాషను బ్రయోగింపవలయును గాని లక్షణవి ద్ధమగు భాషను బ్రయోగింపఁగూడదు. గ్రంథములను మృదుమధ శైలిని రచింపవలయుననుట సర్వజనసమ్మతము. అట్లాచరించుటకు ల ణాభంగ మావశ్యకము కాదు......' (2) అర్ధానుస్వారశకటరేఫము శబ్దస్వరూపావయవములగుటను, శబ్దవ్యుత్పత్తుల నిరూపించుటకు సాధ ములగుటను త్యాజ్యములుకావు.. (3) సంధి—గద్యరచన యందచ్ టచ్చట నర్థావబోధనార్థమును, బఠనసౌకర్యార్థము నావశ్యకమ తోఁచినపట్టులందు సంధిచేయకున్నను దోషము కాదు, కాని సం

యెప్పుడును జేయనక్కఱలేదని వాదించువారి వాద మంగీకార్యము
కాదు.

పరిమనుద్దేశ మిప్పటికి నిదియే. లక్షణగ్రంథములఁ గొన్ని ప్రయోగముల విషయమై గల భిన్నాభిప్రాయములను బండితబృంద మేదో యొక రీతిని బరిష్కరించుకొనవచ్చును. ఒండు రెండు ప్రయోగముల లక్షణకర్తలకును గవులకును భేదాభిప్రాయ ముండవచ్చును. కవి స్వతంత్రుఁడగు భాషాలక్షణముల నిచ్చవచ్చినటుల నుల్లంఘన మొనర్పవచ్చునను వాదము గ్రాహ్యము కాదు. "సంస్కారార్థో నియమః. అనియమాత్ గ్రామ్యం హి యత్త్వపభ్రంశః" అని చింతామణియు, "సహ్యాలవత్వా ద్ప్రాభత్వా ద్గృహీతత్వా చ్చ సాధుభిః। నాపభ్రంశత్వ మేవ స్యాత్ నియమాభావతస్తు తత్" అని వికృతివివేకమును ఘోషించుచున్నవి కదా. ఏకాలమందైనను, ఏదేశమందైనను, జనసామాన్యము మాట్లాడు భాషకును గ్రంథస్థమగు భాషకును వ్యత్యాస ముండక తప్పదు. గ్రంథస్థమగు భాషయుఁ బద్యగద్యముల భిన్నముగ నుండును. జనసామాన్య భాషయు వాడుకయందుఁ బండితులు మొదలు పామరుల వఱకు ననేక భేదములు గలిగి యుండుననుట నిర్వివాదాంశము. నేఁడు వ్యావహారిక మనఁబరఁగుచు నాటకకవులు, వ్యాసరచయిత లుపయోగించెడి భాష నియమము, పద్ధతియును లేక వక్రగతుల నడచుచున్నది. ఈ వ్యావహారికభాషావాదులు గ్రాంథికభాషను గృతకభాషయని దూఱుట పరిపాటి యయినది. నేఁడు వెలువడుచున్న గద్యపద్యములను, అందలి విశేషపద జాలము, సమాసములు, ప్రత్యయములు, పదముల కూర్పును, దిల కించినచో దేనిని గృతకభాష యనవలయునో విస్పష్టమగును. కొన్ని ప్రయోగముల సాధుత్వాసాధుత్వములనుగూర్చి భిన్నాభిప్రాయములమైనను గ్రాంథికభాషయందు దోషరహితముగ వ్రాయుట కష్టసాధ్యమని మన మెంచినను, సలక్షణమగు భాషయే మన కాదర్శముగ నుండవలయు నని నొక్కి వక్కాణింపఁగలము. సలక్షణమనిన సంస్కృతభాషాసంప

దాయములు, అతిదీర్ఘసమాసములు, దుర్గ్రాహ్యములగు పదములన
దీసికొన నవసరము లేదు. సుశబ్దములతో నాతికఠినముగ రచింప వీలగ
నదియే పరిషదుద్దేశము. కవులు దమఖండకావ్యముల నట్టి భాషలో
రచింపవచ్చును. ప్రబంధశైలిని రచింపుఁడని వీరి నెవరును నిర్బంధిం
చుట లేదు. ఈయుగమున గద్యరచనమున వీరేశలింగకవిప్రభృతులు
మనకు మార్గదర్శకులై పెక్కు గ్రంథముల రచించియున్నారు. నవలలు
ఖండకావ్యములు, నాటకములయందును పాత్రౌచితిని గమనించి, నీచ
పాత్రములకుఁ దగిన భాషను మనముపయోగింపవచ్చును. మన కాయా
సందర్భములఁగలిగిన భావముల మానవలోకమున కందఁజేయుటయే
భాషాప్రయోజనమై యున్నది. అట్లుగాక ప్రతివాఙ్మయనిర్మాతయు
దనభాషయు, రచనమును దనకొఱకే యని భ్రమించి, యిష్టము వచ్చి
నటుల రచింప మొదలిడినచో నది వాఙ్మయమున కనర్థదాయకము గ
ననుటలో సందియము లేదు. అట్టిపద్ధతులవలన భాషాప్రయోజనమున
నశించుచున్నది.

ఈశతాబ్దమున మన వాఙ్మయమునందుఁ గలిగిన మార్పు లితర
హైందవ భాషల సంబంధమువలనను, పాశ్చాత్యదేశముల ప్రాచీనాధు
నాతనపద్ధతుల సంఘర్షణము వలన నేర్పడినవని మనము గ్రహింప
వలసియున్నది. దేశీయవాఙ్మయముల ఖండకావ్యములు, నవలలు, చిన్ని
కథలు, నాటకములు జనసామాన్యము నెక్కువగ నాకర్షించుచున్నవి
అంకులకు లక్షణవిరుద్ధముగాని సులభశైలినే మనము వాడవచ్చును
భాషావిషయమునఁ గవులును, నాటకనవలారచయితలును దమతమ
బాధ్యతను గుర్తింపవలసియున్నది. భాషాభిమానము గలిగి దేశభాష
గౌరవమును నిలువఁబెట్టుకొనవలసియున్నది.

అర్ధానుస్వారశకటరేఫములను సంధులను విడనాడుటయే నూతన
మార్గమని తలఁపరాదు. ప్రతిభాషకు నేదియో విలక్షణత యుండును
దేశమునఁ గల వింత యక్షరము. మూడవ 'న'కార బిందుల కుదాహ

రణములు. ఆంగ్లమున F సంజ్ఞకు సరియగు నక్షరము మనదేశభాషలఁ గన్పడదు. ఇటులనే తెలుఁగుభాషను నర్ధానుస్వారశకటరేఫములును గలవు. వీనివలన శబ్దస్వరూప మెఱుకపడుటయే గాక పెక్కుపదముల భిన్నార్థములు వీనియుపయోగముపై నాధారపడియున్నవి. అర్ధాను స్వారశకటరేఫములను బ్రయోగించుటచే నర్థభేదము కలుగుచున్నది. వానిని విసర్జించుటవలన భాష కపకారము చేసినవార మగుదుము. సంధి యనునది పదములకూడికచేఁ గలిగిన మార్పగుటచే, సులభముగ నర్థముదెలియుటకై కొన్నిస్థలముల సంధినియమములఁ బాటింప నవ సరము లేదని యంగీకరింపఁబడినది. అట్లని సంధి త్యాజ్యముకాదు. స్వరవ్యంజనముల సాహచర్యముచే వలదన్నను సంధి కలుగుచునే యుం డును. సంధినియమములనుల్లఘించుట వలనను, విసంధినుపయోగించుట వలనను, భాషాసౌష్ఠవము, మాధుర్యము కొఱఁతవడుచున్నవి. ప్రయ త్నపూర్వకముగ సంధిసూత్రముల నుల్లంఘించుట మిక్కిలిశోచనీయము. నేఁటి వాఙ్మయరచయితలు వంగాదిభాషలఁ గల పద్ధతుల గతానుగతి కముగ ననుకరింపుచు భాష నొక వింతమార్గమున నడిపింప యత్నించు చున్నారు. అది మనభాష కనర్థదాయకమని తెలిసికొనవలసియున్నది. స్వస్థానవేషభాషాఽభిమతాః సంతో రసప్రలుబ్ధధియః... అను చింతా మణిసూత్రమును విస్మరింపకుఁడు.

కేవలము భాషావిషయముననే గాక భావములందును మనకు దాస్యము వృద్ధియగుచున్నది. నేఁటి నవలలు, చిన్నకథలును జాలవఱకు ననుకరణములే. మాతృక లెవ్వియో తెలుపక పెక్కు కథలు, వ్యాసము లుననువదింపఁ బడుచున్నవి. మూలమును దెలుపకపోవుట స్వతంత్రరచన మనుకొందురని వీరి యభిప్రాయమైయుండును. మహాకవులు, వాఙ్మయ నిర్మాతలు రచించిన కొన్నిగ్రంథము లవశ్య మన్యభాషల ననువదింప వలసినదే కాని యన్నివిషయముల నట్టి యన్యభాషారచనలనే యను కరింపుచు నవలలను, కథలను రచింపుట మనభాషకు గౌరవదాయకము

కాదు. అట్టివానిని విడచి, స్వతంత్రముగ గ్రంథముల రచించి కవు
నవలారచయితలు, కథకులు నాంధ్రభాషామతల్లి కమూల్యాలంకార
లొడఁగూర్తురుగాక.

కీ. శే. చరిత్రచతురానన
చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు.

ఈమేనెల 16 వ తేది సాయంకాలము 3-35 గంటలకు శ్రీ చరి
చతురానన చిలుకూరి వీరభద్రరావుపంతులుగారు కొవ్వూరులో స్వ
స్థులైరి. వీరిమరణమువలన సకలాంధ్రదేశమునకుఁ దీఱని లోటు వా
ల్లినది. వీరిని, వీరి ముఖ్యగ్రంథమగు నాంధ్రులచరితమును దెలియ
యాంధ్రుఁ డుండఁడనియే మానమ్మకము. కీ. శే. కొమఱ్ఱాజు లక్ష్మణరా
పంతులుగారు స్థాపించిన విజ్ఞానచంద్రికాగ్రంథమాలలో వీరియాంధ్రు
చరిత్రము మొదటి రెండుభాగములును ముద్రితములైనవి. వీరియాం
ధ్రులచరితమే యాంధ్రదేశమునకుఁ బెన్నిధి. పెక్కు పరిశోధనలను సలి
యాంధ్రుల ప్రాచీనచరిత్రమును యాౌన్నత్యమును వేనోళ్ళఁ జాటిన దీగ్ర
థమే. వీరి పరిశోధనాఫలితములఁ గైకొని నేటి యాంధ్రయువకుల
యాంధ్రులచరిత్రమునుగూర్చి వ్యాసముల రచింపుచున్నారు. వీరి పరి
శోధనము లాంధ్రదేశమునఁ బ్రసిద్ధినిగాంచినవి. ఆంధ్రమహాసభవా రొ
సంగిన చరిత్రచతురానన బిరుదము వీరియెడ సార్థకమయినది. ప్రథమ
మునుండియు వీరు సంఘసంస్కరణాభిలాషులు. ఆంధ్రభాషా, చరిత్రాభి
మానులు. దేశోపకారి, ఆంధ్రకేసరి పత్రికాసంపాదకులు. వివిధగ్రంథ
రచయితలు. వీరి లేఖిని వాదోపవాదములఁ బ్రళయతాండవమును దల
పించుననుట యతిశయోక్తి కాదు. అళియరామరాయ లనుగ్రంథమును
రచించి వీరు ఠివరెండు హీరాసుగారి వ్రాతలను సమూలముగ ఖండిం
చిరి. వీరికాకతీయాంధ్రరాజయుగచరిత్ర మాంధ్రులచరిత్రమున నైదవ

సంపుటముగఁ బ్రకటింపఁబడినది. అందు రాజమహేంద్రవరములోని యాంధ్రేతిహాసపరిశోధకమండలిచేఁ బ్రకటింపఁబడిన కాకతీయసంచిక యందలి పెక్కువిషయములు సప్రమాణముగ ఖండింపఁబడినవి. వీరు ప్రథమమున జీర్ణకర్ణాటసామ్రాజ్య మనుగ్రంథమును బ్రకటించిరి. వీరి భాషాభిమానము, చరిత్రాభిమానము నపారము. తిమ్మరసు, తిక్కన, శ్రీనాథుఁడు, శివాజీ, కర్ణసామ్రాజ్యము, నాయకురాలు మొదలయినవి వీరి యితరగ్రంథములు. వీరి విమర్శనాపాటవమును జవిచూడని వ్యాసకర్త లుండుట యరిది. వీరు మొగమోటము లేకుండఁ జారిత్రకదృష్టితో వారి వారి వ్రాతలను ఖండింపుచుండిరి. తమ యాంధ్రులచరిత్రమును దిరుగఁ బ్రకటించుటకై తగినసామగ్రిని సంపాదింపుచుఁ గొవ్వూరులో వీ రకాల మరణమునొందిరి. వీరి గ్రంథములతోడను వ్యాసములతోడను నాంధ్రులకొకనూతనయుగము ప్రారంభమైనది. ప్రథమముద్రణానంతరము దొరకిన నూతనవిషయముల గ్రహించి వీరి యాంధ్రులచరితమును తదితర చారిత్రకగ్రంథములను వీరిపేరఁ దిరిగి ప్రకటించుటయే వీరికి మనము కృతజ్ఞతాపూర్వకముగఁ జేయఁదగిన స్మారకచిహ్నము. వీరిభాషాచరిత్రాభిమానములు, కార్యదీక్ష, పట్టుదల, విమర్శనాతత్త్వమును బ్రశంసనీయములు. వీరిమార్గము నవలంబించియే శ్రీయుత మల్లంపల్లి సోమశేఖరశర్మగారును, పంతులుగారి మేనల్లుఁడగు కుందూరి ఈశ్వరదత్తుగారును, ఆంధ్రులచరిత్రమునుగూర్చి పరిశోధనల సలుపుచు నమూల్యములగు వ్యాసములఁ బ్రకటింపుచున్నారు. శ్రీవీరభద్రరావుపంతులుగారి మరణమును వినినంతనే శ్రీశర్మగారు తమదుఃఖము నాపుకొనఁజాలక యీమేనెల 17 వ తేది యాంధ్రపత్రికయందుఁ దమ యశ్రుతర్పణమును గావించిరి. శ్రీశర్మగారే కాదు. ఆంధ్రులందఱును శ్రీపంతులుగారిధన్యజీవితమును దలఁచి యశ్రుతర్పణ మొసఁగవలసియున్నది. భగవంతుఁడు వీరి యాత్మకు శాంతి నొసఁగును గాక.

ప్రాచీనాంధ్రభాషాగౌరవము.

శ్రీమత్తిరుమల పెద్దింటి రాఘవాచార్యులుగారు, కాకినాడ.

గీ. ఔదలను సీలనై యొప్పి నాంధ్రభాష
కావ్యమత గ్రంథవాసనా యమరభాష
రాజరాజనరేంద్ర పూర్వాపరకాల
ములను రెడ్లరాజ్యము మహిం వెలయువఱకు.

ఉ. భారతపారిజాతమును బావనవ్యాస మృదూక్తిద్యోమహా
తీరమునుండి నన్నయ సుధీసుముఖంబునఁ దెచ్చియాంధ్రవా
గ్తీరమునందునాటిన ప్రధీమణి రాజనరేంద్రుఁడేగఁగన్
బేరగుపెద్దలందఱును బెంచిరె తిక్కన దాఁకఁదత్తరున్.

గీ. ప్రభులదయనొంది గీర్వాణవాణియెక్కి
గద్దెఁ బట్టాభిషిక్తయై గంతులిడుచుఁ
జేతఁ జిప్పను దాల్చి ముష్టికినిబోయె
దిక్కులేకయ యానాఁడు తెలుఁగురాణి.

సీ. విద్వత్సభలయందు విద్యాలయములందు
సద్గ్రంథగ్రథనసత్సమితియందు
రాజగేహములందు రాజవీథులయందు
గీర్వాణభాషాక్ష కేంద్రమందు
బంధువర్గములందుఁ బాలనాకృతులందు
సందుగొందులయందు విందులందుఁ
గావ్యధర్మములందుఁ గళ్యాణములయందు
వినుతులందును మఱి చనవులందు
నాంధ్రభాషాసమానప్రజ్ఞాఢ్యనైన, రోగిఁగాఁజూచిరానాఁడులోకులెల్ల
నెక్కినాయుంటురోగంబు దుష్మువకుట, రెడ్డిరెజ్జుల సద్ధర్మలీలనిపుడు.
ప్రభుసమక్షానఁ జెల్లుటపలుకుబడియు, నాంధ్రపండితకవిబృందవ్యక్తిఁగాదు
నాఁడుసంపూర్ణగీర్వాణన్యాయవాక్కు, వారికొక ప్రక్కఁ గైదండపాలుగా
నుట.

ఉ. కాకతివంశ్యులైన ననుకంపను జూపని దేశభాష న
స్త్రాకలిఁగొన్నదాని గని రక్షులు తత్త్వవిశారదుల్ గడున్
లోకుల గొత్తదాఁటునకు లోఁగుచు దానికిఁ బీఠమిచ్చి పె
న్వేఁకను సంస్కృతాంబ వెలివెట్టక ప్రోచిరి పూర్వపద్ధతిఁ. ౬

గీ. కొంతకాలంబు తమచిత్తకాంతితులను
దూఁగు చిరుగురు మ్రొగ్గక వీఁగుచుండఁ
గాలవశమను ములు సూపె గౌరవంబు
తెలుఁగు తల్లికి శ్రీనాథ ఫలకమహిమ. ౭

సీ. ఆద్యంత పురుషార్థహారలసద్గ్రంథ
రాజానువాదంబు రాణకెక్కఁ
బల్నాటి వీరప్రపంచ విజయసూచ
కస్వతంత్ర చరితలు క్రాలఁదొడఁగఁ
గులమతదోష నాకులసరిత్పతివృద్ధి
సాంఘికబడబచే సర్దుకొనియె
వాఙ్మయతత్త్వాల వర్తనాచారము
లొండొక దానిని నూని యుండె

గీ. రసము ప్రాణంబు కావ్యసరస్వతికిని
బ్రభులయాదృతి భావి సౌభాగ్యబలము
ననుచు శ్రీనాథుకాలంబు వినుతిసేయఁ
గేతనమునెత్తి తద్గ్రంథగేహమందు. ౯

క. కవిసార్వభౌమపూర్వులు, నవిశేషఖ్యాతిఁ జెంది నుతులంబడయున్
గవితావాహినిపాయలు, గవిహృదంబున విజయనగరమునకుఁ బాఱెన్.

తే. మనుచరిత్రాది సత్కావ్యమాల కృష్ణ
రాయహృదయంబు పెనఁగొని రక్తినుంట
కూర్పు భారంబు మోపుట నేర్పరలేఁడు
పెద్దనాది కవీంద్రులఁ బెద్దసేసి. ౧౦

బంకించంద్రుఁడు.

— కొమాండూరి శఠకోపాచార్యులు. —

మనదేశ భాష లన్నిటిలోను హిందీతరువాత బంగాళీయే హెచ్చు
మందికి మాతృభాష. ఆంధ్రము దీని యనంతరస్థాన మందున్నది. నేం
యావశ్యకతలకుఁ దగిన యాధునిక వాఙ్మయము బంగాళీలోనే యధికము
నున్నది. ఇప్పటి వంగసాహిత్యము లక్కిన వాఙ్మయములకు మార్గదర్శ
మైనది. ఆ యభివృద్ధి 19 వ శతాబ్దిలోనే కల్గినది. ఆ వికాసమునకు ముఖ్య
కారకుఁడు "బంకిమ్‌చంద్ర చటర్జీ." "చటర్జీ" వీరివంశనామము. వంగభా
షలో వీరిని "చట్టోపాధ్యాయ" యందురు. వీరు బంగాళీ (గౌడ) బ్రా
ణులు. కలకత్తాకుఁ బండ్రెండుక్రోసులలో (24 పరగణాలను జిల్లాలో
"కాంతల్పార" యను కుగ్రామమున నిప్పటికి నూటేండ్ల క్రిందట
27-6-1838 వ తేదీని బంకించంద్రుఁడు జనించెను. అతనితండ్రి "యా
వచంద్ర చటర్జీ" గొప్పమనిషి, విద్వాంసుఁడు, గౌరవపాత్రుఁడు. ఇంగ్లీ
కంపెనీ సర్కారువారి ప్రభుత్వములో నాతఁడు 'డిప్యూటీకలెక్టరు'గఁ
చేసెను. సహజముగఁ దనకుమారున కాతఁ డింగ్లీషువిద్య నేర్పించె
బంకించంద్రుఁడు ధీమంతుఁడు. బాల్యమునుండియు నాతనికి జ్ఞానాపే
హెచ్చు. ఆటపాటలం దాసక్తిలేక, దీక్షతోఁ జదువుచు, 'మేదినీపుర'
దలి యున్నతపాఠశాలలోను, హుగ్లీకళాశాలలోను, ఆంగ్లవిద్య న
సించి, క్రమముగఁ బరీక్షలనిచ్చి, కలకత్తా "ప్రెసిడెన్సీ కళాశాల"
నాతఁ డున్నతవిద్యఁ బూర్తిచేసికొనెను. మనదేశమం దప్పుడే యాంగ్లవి
విద్యాలయము లేర్పడినవి. అతఁడు కలకత్తా విశ్వవిద్యాలయపుఁ బ్రథ
పట్టభద్రు లిరువురిలో నొకఁడై, మొదటితరగతిలోఁ గృతార్థుఁడాయె
ఈలోపుగనే సంస్కృతమునందును మంచి పాండిత్యమును సంపాదించె

అప్పుడు యువకుఁడు నుత్సాహియునగు బంకించంద్రుఁడు
భావిజీవితమంతయు సాహిత్యకృషికే వినియోగించుటకు మొదట న

శించెను; అందులకై, దేశభాషలోఁ బత్త్రికాసంపాదనమే వృత్తిగఁ జేసి కొనఁదలఁచి, వంగభాషలో నీశ్వరచంద్రగుప్తుఁడు నడుపు 'ప్రభాకర'పత్త్రి కకు బంకించంద్రుఁ డుపసంపాదకుఁడై, కొంతయనుభవము గడించెను. కాని దైవ మన్యథా తలఁచెను. అతఁడు చిరకాల మందులో నుండలేదు.

1857 లో మనదేశమందు 'సిపాయియుద్ధము' జరిగెనుగదా! అది యణఁగఁగనే, కంపెనీరాజ్య మంతరించి, బ్రిటిషుప్రభుత్వమే స్వయముగ నీదేశపాలన మారంభించినది. ఇట్లు లాంగ్లపాలనము స్థిరపడఁగనే, ఆంగ్లభాషకు విశేషప్రాధాన్య మేర్పడినది. అప్పటికి మనదేశీయులలో నాంగ్లవిద్వాంసులు చాలఁదక్కువ. వారికి సర్కారులో నతిసులభముగ నుద్యోగము దొరకుచుండెను. బంకించంద్రుఁడు ప్రతిభాయుతుఁడగుటఁ గనిపెట్టి, అప్పటి బెంగాలు (లెఫ్టనెంటు) గవర్నరాతనిఁ బిలిచి, మొదటనే డిప్యూటీకలెక్టరుపదవి నిత్తుమనియు, ప్రభుత్వోద్యోగ మంగీకరింపుమనియు,తొందరఁజేసెను. అప్పటి కాహోదా కధికారమును గౌరవమును హెచ్చు; దానియాకర్షణ దుర్నివారమైనది; మొదట సందేహించినను, బంకించంద్రుఁడు తుదకంగీకరించెను; అందును గొంత ప్రజాసేవ చేయవచ్చునని తృప్తినొందెను. ఇట్లతఁ డిరువదియేండ్ల వయస్సుననే సర్కారు రివిన్యూక్రిమినలుశాఖలం దున్నతోద్యోగియై, 33 సంవత్సరములుద్యోగముఁ జేసెను. ఆయన కార్యదక్షుఁడు, ప్రజ్ఞావంతుఁడు, న్యాయస్థుఁడు; మఱియు దీక్షతోను, జాగ్రత్తతోను, ఉత్సాహముతోను,తనవిధులను నిర్వర్తించెడివాఁడు. అట్టిమహనీయుని కార్యనిర్వహణము ప్రభుత్వమునకును బ్రజలకునుగూడ సంతృప్తినిచ్చెనన్న యాశ్చర్యమేమి? ఆయన ప్రజ్ఞను దీక్షను న్యాయపరతను గమనించి ప్రభుత్వమువారు కొన్ని యేడ్లకుఁ దమ కేంద్రస్థానమగు కలకత్తాలోని పాలకవర్గములో నాయనను సహాయకార్యదర్శిగఁ జేసికొనిరి; అప్పటికి బ్రిటిషుపాలనములో భారతీయులకట్టి బాధ్యతాయుతమగు నుద్యోగము లభించుటలేదు. ఇక్కడఁగూడ బంకిమ్ తనకార్యములను జాల సమర్థతతో నిర్వర్తించెను. కాని, బంకి

చంద్రుఁడు కేవలము ప్రజాహితైషి, మఱియు స్వతంత్ర భావుఁడు, ఆత్మగౌ
రవము రక్షించుకొనువాఁడు. కొందఱి యాంగ్లేయుల దుశ్చర్యల నాతఁ
తీవ్రముగ విమర్శించెను. అది ప్రభుత్వమువారికిఁ గష్టముగఁ దోఁచెను
ప్రభుత్వకేంద్రమందలి యాంగ్లపాలనరహస్యము లాతనికిఁ దెలియు
యు ప్రభుత్వమున కిష్టము లేకపోయెను. కనుక, ఆంగ్లయజమాను లా
నను కేంద్రస్థానమందుఁ జిరకాల ముంచలేదు; మఱియు, ఆయనక
జిల్లాకలెక్టరు బాధ్యత నీయలేదు. బంకించంద్రుఁ డిట్లు తనయుద్యోగకా
మంతయు డిప్యూటీకలెక్టరు హోదాలోనే గడపవలసివచ్చెను. కా
యప్పుడును, ఆయన బీదల నుద్ధరించుటకును, భారతీయులయాత్మగౌర
మును గాపాడుటకును, న్యాయము జరుపుటకు నవసరమైనప్పుడెంత
ధైర్యసాహసములనైనఁ గనఁబఱచుచు, మహాప్రజ్ఞతో నుద్యోగధర్మమున
నిర్వర్తించుచుండెనఁట. ప్రభుత్వసేవలోనుండియు సంఘసేవఁ జేయ
టకు ధీరుల కవకాశమున్నదనుట కాయనజీవితమం దనేకనిదర్శనము
లున్నవి. ఆయన యుద్యోగిగనుండిన ప్రాంతములందాయన ప్రజాప్రియు
డై స్వాతంత్ర్యభావముతో వ్యవహరించిన యితివృత్తము లనేకములు నేఁటి
కిని జెప్పుచుందురు. ఆయన ఖుల్నాలో నుద్యోగముఁ జేయునప్పుడక్కడ
నీలిమందువ్యాపారముఁ జేయు 'మారెల్', అను నాంగ్లేయుఁడు రయిత
లను బాధపెట్టెను; నీలివ్యాపారముఁ జేయు బ్రిటిషువారప్పుడు రయితుల
బీడించుచుండిరి. ఆ దొర ప్రోత్సాహమున చుట్టుపట్ల దోపిడులును,అగ్ని
ప్రమాదములును దౌర్జన్యములును జరిగెనఁట. 'మారెలు' కధికారుల
లోఁ బలుకుబడి యుండెను; ఆతనిజట్టువలనఁ దనకుఁ బ్రాణభయము గల్గ
నట్లుండినను, బంకించంద్రుఁడు సాహసముతో దోషు లందఱిని బట్టుటకు
విశ్వప్రయత్నముఁ జేసెను. 'మారెలు' ఆంగ్లేయులలోఁ దనపలుకుబడి నుప
యోగించి, యుక్తులుపన్ని, తప్పించుకొని, ఎట్లో విదేశమునకుఁ బారిపో
యెను. బంకించంద్రుని యద్భుతకృషివలనఁ గొందఱు పట్టుబడి శిక్షనొం
దిరి. ఆప్రాంతమున మఱల శాంతి యేర్పడినది. ఇట్లే, బంకిమ్ బ్రహ్మ

పురములో నుండినప్పుడు 'కర్నల్ డఫీను' అను నొకయాంగ్లోద్యోగి యాయనస్వతంత్రత కాగ్రహావిష్టుఁడై యాయనపైనఁ దిరుగఁబడి దౌర్జన్య మొనర్చెను. అందుకాయన చర్యజరిపెను. అప్పుడాప్రాంతమందు గొప్ప యాందోళనజరిగెను. తుదకిట్లో యా దొర క్షమార్పణఁ జెప్పుకోవలసి వచ్చి,భారతీయుల యాత్మగౌరవము నిలిచెను;హౌరాలో నతఁ డధికారిగ నుండినప్పుడు, కొందఱు సిపాయిలొక స్త్రీయింటఁ జొరఁబడి యల్లరిచేసి, పైగా, ఆమె యధికారులపై దిరుగఁబడినట్లామెపైనఁ గేసుపెట్టించిరి. అందుపైనఁ దీవ్రకోలాహలము గల్గెను; బంకించంద్రుఁ డా కేసు దీర్ఘముగ విచారణచేసి, ఆస్త్రీ నిర్దోషియనియెంచి విడుదలఁజేసి, న్యాయము జరిగించెను. పై యధికారియగు జల్లాకలెక్టరు బంకిము నందులకు దూషించెను; కాని బంకిము కలెక్టరుకోపాగ్ని నెదిర్చి, సాహసముతోఁబోరి, ఆయాంగ్లమండలాధికారియే లొంగునట్లుజేసి, దీనరక్షణఁజేసెను. ఆయన యిట్లు శ్రద్ధతో ప్రభుత్వసేవనుఁ బ్రజాసేవను, జేయుచునే, తనయభిమాన కళయగు వాఙ్మయరచనను నిరంతరముఁ జేయుచుండెను. నిజముగా నాయన వ్రాసిన యుద్గ్రంథములను, ఇతరవృత్తిలేకుండఁ దదేకదీక్షతో రచించిన సాహిత్తికులును, అప్పటికి మనదేశీయభాషలందు రచింపలే దనవచ్చును. రాజకీయములం దాయన స్వతంత్రధోరణి యొకప్పుడు ప్రభుత్వమునకుఁ గొంతకష్టముగఁ దోచెను; కాని, ఆయనఖ్యాతి ఇంగ్లండుకును వ్యాపించెను. వా రాయన కార్యదీక్షను, శ్రద్ధను, కౌశలమును, నిర్వహణప్రజ్ఞను గమనించి, రాయబహద్దరు సి. ఐ. ఇ. బిరుదములతో బంకిమును బహూకరించిరి. దరిమిలాను రమేశచంద్రదత్తు మొదలగు నున్నతోద్యోగులును జాతీయభావులు సాహిత్యసేవకులు నగుట కాయన మార్గదర్శకుఁడాయెను. బంకిము 1891 లో సర్కారు నౌకరీనుండి విరమించెను. తరువాత నాధివ్యాధులవలన బాధపడుచున్నను,ఆయన వాఙ్మయకృషినిఁ దాధ్యాత్మికకృషిని దుదివఱకుఁ జేయుచు, 1894 సం॥లో కాలధర్మమునొందెను.

బంకించంద్రుని శరీరవ్యక్తియు గొప్పది. ఆయనయున్నతలలాటము ఆజానుబాహువులు, విశాలవక్షము, స్ఫురన్నేత్రములును, ధవళ దేహమునకు మంచిసౌందర్యమిచ్చినవి. కాని, ఆయనబుద్ధికుశలత, ఔదార్యము, దయార్ద్రభావము, ధైర్యము జూడ, ఆయన యాకారసదృశప్రజ్ఞుఁడని విశదమగును. ఆయనదేహవర్చస్సును బ్రతిభయు ననురూపములు నద్భుతములు నని రవీంద్రకవీంద్రుఁడు తనయాత్మకథలో వర్ణించినాఁడు.

బంకించంద్రుని సాహిత్యకృషిలోని విశేషతనిప్పుడు గమనింతము. అందులకప్పటి మనదేశపు వాఙ్మయస్థితిని గ్రహింపవలెను. హిందీ తమిళములలోను గొంతవఱ కాంధ్రములోను బ్రశస్తమగు ప్రాచీనవాఙ్మయము కలదు. ఈవిషయమున వంగభాష వెనుకఁబడినది. మనదేశీయవాఙ్మయములు మనసాంఘికస్థితివలెనే ప్రగతినిగోల్పోయి, నిలువనీటిస్థితికి వచ్చినవి. సాంప్రదాయికమగు ప్రబంధములకు ధార్మికగీతములకుమాత్రము బాహుళ్యమేర్పడినది. ఈలోగాఁ బాశ్చాత్యసంఘములందభివృద్ధిగల్గుచు నక్కడ వాఙ్మయమందును నవ్యభావములేర్పడి, ప్రబంధనాటకముల ప్రాభవము తగ్గి, ప్రకృతమున నాఖ్యానయుగ మేర్పడినది. వానిసంపర్కమున మనవాఙ్మయములకు నుత్తేజనముగల్గినది. ఈపరిణామము తక్కినవానికన్న (ప్రభుత్వకేంద్రమగు) కలకత్తాప్రాంతమున ముందుగ నంకురించినది. శ్రీరాజారామమోహనరాయల సాంఘికకృషి సర్వతోముఖమై వాఙ్మయరంగమునకును బ్రసరించినది. ఆయన సంస్కరణప్రచారమునకై రచించినకరపత్రములను బత్రికలను సుబోధమైన వచనశైలిలో వ్రాసెను. దేవేంద్రనాథాదులు నట్టిశైలినే తమ ధార్మికకృషికి వినియోగించిరి. ఇట్లు వచనవాఙ్మయమారంభమాయెను. కాని దానికి స్థిరత్వపటుత్వములు మంచిపదజాలమును లేకుండెను. ఈస్థితిలో బంకించంద్రుఁ డందుకొని, తనరచనలవలన బంగాళీవాఙ్మయము నున్నతమగు నగ్రస్థానమునకుఁదెచ్చెను. లేఖకునికిఁ బాండిత్యముండుట లాభకరము; కనుక, ఆంగ్ల మందప్పటికి వెలువడిన స్కాటునవలలు వగైరా వాఙ్మ

యము నతఁడు చదివెను; విజ్ఞానబోధకమగు ప్రకృతిశాస్త్రములందలి రహస్యముల నతఁడు బాగుగ గ్రహించెను; సంస్కృతమందలి మనప్రాచీన సాహిత్యమును గూడఁ బూర్తిగ నభ్యసించెను. బారిస్టరు మధుసూదన దత్తు ననుసరించి, బంకిమును మొదటఁగొన్ని యాంగ్లరచనలను బెంగాలీలోఁ బద్యకావ్యములను రచించెను. కాని యెంతయాంగ్లప్రవీణులైనను భారతీయులు స్వభాషమూలముననే వాఙ్మయసేవను జేయఁదగుననియు, వచనవాఙ్మయవృద్ధి ప్రస్తుతపరిస్థితి కనురూపము నావశ్యకమునని బంకిము గ్రహించి,1864 నుండి బంగాళీలో వ్యాసములు, కథలు, నవలలుమున్నగు వచనవాఙ్మయమును రచించుటకుఁదనప్రతిభను వినియోగించెను. ఆయన 14 బంగాళీనవలలను గొన్ని 'గల్ప'ములను †, ఆధునిక విజ్ఞానరహస్యములఁ దెల్పు గ్రంథములను, ప్రాచ్యపాశ్చాత్యమహాకవుల కావ్యవిమర్శలను, జీవితచరిత్రాదులను గూడ రచించి, ఇతరులకు మార్గదర్శకుఁడాయెను. బంకించంద్రుని మొదటినవల (Rajmohan's wife) రాజమోహానునిభార్య యనునది. ఇది యాంగ్లభాషలో మనోహరమగు శైలి లో నీదేశపు సాంఘికపరిస్థితులను యథాస్థితిగ వర్ణించును. ఇది రమ్యతలో వాల్టరు స్కాటుగారినవలలకుఁ దీసిపోదు. అప్పుడు కలకత్తానుండి వెలువడు చుండిన Indian Field అను వారపత్త్రికలలో నీ నవల 1864 లో ధారావాహిగఁ బ్రచురింపఁబడినది. ఇటీవల నిది కలకత్తాలోని 'మోడరన్ రివ్యూ' కార్యాలయమందుఁ బ్రత్యేకపుస్తకముగఁ బ్రకాశితమాయెను.

బంకించంద్రుఁడువ్రాసి ప్రచురించిన మొదటి బంగాళీనవల 'దుర్గేశనందిని'. ఇందలి యితివృత్తమైతిహాసికము, బెంగాలు ఒరిస్సాల 16 వ శతాబ్దిచరిత్రకు సంబంధించినది. అప్పుడు, అక్బరు మొగల్ చక్రవర్తి. మహమ్మదీయసేనానియగు కుతుల్లుఖాను వంగదేశముపైన దాడిసల్పి,

† చమత్కృతిగల చిన్నకథలు Short stories అను పేర నిటీవల నన్నిభాషలలోను వెలువడి, వాఙ్మయమందు ముఖ్యస్థానమునకు వచ్చుచున్నవి. వీనిని హిందీ బంగాళీలలో 'గల్ప' ములందురు.

యాప్రాంతమును జయించి యాక్రమించును. అప్పుడు వీరేంద్రసింహ రాజదుర్గము శత్రులవశమగును. శతఘ్నులయెదుట హిందూవీరుల య తశౌర్యము వ్యర్థమగును; రాజు హతుఁడగును. వీరేంద్రుని గృహిణియ విమల యనలు నిమ్నజాతీయురాలనుసంగతి రహస్యమైనది. కానియా యాదర్శగృహిణియై, రాజ్యరక్షణకు విశేషప్రజ్ఞతోఁ గృషిచేయును; యుక్తివలన వీరావేశముతో నెట్లో కుతుల్లూఖాను నంతమొందించు ఇందు వీరరసమేగాక, కొంతవఱకు శృంగారరసమును బ్రధానమే. తి త్తమయిన జగత్సింహుని యవ్యాజప్రేమ కడుమనోహరముగ వర్ణిం బడినది. ఇందలి కథాసంఘటనములు నద్భుతములై, విచిత్రముగ న డును. ఇందు వీరశృంగారరసముల కుచితసమన్వయము కలదు. దు నందినియేగాక, బంకిము వ్రాసిన తక్కిన నవలలును చదువుట కత్యాక ములుగ నుండును.

'నవల' అనుపేర నిప్పుడు లోకమంతటను వాడుకలోనున్న చి కథాగ్రంథములు మనదేశపు మహాభాషలలో నేర్పడుటకు 'దుర్గేశ దిని'యే ప్రారంభము. దీనిప్రకాశనముతో మనదేశభాషల వాఙ్మ మందుఁగ్రొత్తయుగమేర్పడినది; భాషాశైలిలోను నవ్యత గల్గినది. అ వఱకు మనదేశీయగ్రంథరచనల శైలిలోఁ దఱచు రెండురకములు మా ముండినవి. విద్వాంసులు క్లిష్టముగు దీర్ఘసమాసములతో జటిలశై వ్రాయుచుండిరి. అది వారిపాండిత్యప్రకర్షమునకుసూచకముకావచ్చునేమో గాని, సామాన్యజనుల కా రచనలు బోధపడవు. వాని నవగాహన కొనుటకుఁ జాల శ్రమపడవలసియుండెను. అందలి భావములు విష ములుగూడజనసామాన్యమునకు రుచింపవు, ఉపయోగింపవు. ఇఁకగ్రామ జనుల రచనలు గీతములుగనుండెను; అవి యాయాజిల్లాలవాడుకభాష నుండుచుఁ దగుపదజాలము లేనివై, నిస్సారముగ నుండెను; అందలిభా ములున్నతములుకావు; విషయములును జ్ఞానదాయకములుకావు. బం చంద్రుఁడు మధ్యమార్గము ద్రొక్కి పరస్పరవిరుద్ధమగు నీరెంటికినిసమ

యమగు క్రొత్తశైలి నేర్పఱచెను. ఆయన తనరచనలలో నాధునికభావము లకుఁదగినయుక్తమగు పదజాలమును సంస్కృతమునుండియు నవసరమైన ప్పుడుపారసీనుండియుఁగూడఁదీసికొని, వానినియథోచితముగ వంగభాష లోధారాళముగ నుపయోగించెను; కాని, ఆయన నాగరికజనులందఱికిని దెలియు సులభపదములనే వాడెను; క్లిష్టపదములను దీర్ఘసమాసము లను రాసియుండలేదు. అందువలన దుర్గేశనందిని శైలి పటువై యుజ్జ్వలమై జ్ఞానాభివృద్ధిగల్గించును, కాని మధురము, సుబోధము రంజకముగఁ గూడ నుండును. ఈ నవ్యరచన పాఠకజనుల యామోదమును బడసి వెంటనే ప్రఖ్యాతికి వచ్చెను. బంకించంద్రుఁడు యువకుఁడయ్యుఁ బ్రతిభావంతుఁడు మహాకవియునని తెలిసెను. ఇది 1865 లోఁ బ్రచురింపఁబడినది. ఈనవల స్కాటుగారి 'ఐవన్హో'ను బోలునను వాడుక గలదు. కాని యిది స్కాటుగారి నవల కనువాదము, అనుకరణముగూడ, కాదు. ఇందలికల్పనలు, నిర్మిత ములగు పరిస్థితులు, చాలవిషయములుకూడ స్వతంత్రములే. అవి భార తీయసంఘమున కనురూపమై, ఈవాతావరణమునకుఁ దగియున్నవి.

ఇట్లు తనప్రథమయత్నము జయప్రదమగుట బంకించంద్రునికి బ్రోత్సాహమిచ్చినది. తనయుద్యోగభారము శ్రమావహముగ నున్నను, బంకించంద్రుఁడు కొంతకాలమును దీక్షతో వాఙ్మయకృషికి వినియో గించెను; తా నాయాజిల్లాలలోఁ బ్రజలలోని వివిధశాఖలతోఁ గలిసి తిరుగుచు, జనస్వభావమునుగూర్చి యాయావర్గముల యాచార ప్రవృత్తులఁగూర్చియు విశేషముగఁ దెలిసికొనెను. ఆయనుభవమునం తయు నైపుణితో బంకిము తనగ్రంథములఁ గథాకల్పనకును, స్వభావ చిత్రణమునకును వినియోగించెను. కనుక నాయన చాల నవలల రచిం చినను, ముఖ్యమగు నవలలలో నేదో విశేషమును బ్రత్యేకతయు నుం డెను. పాఠకుల కందువలన క్రొత్తజ్ఞానమును విశిష్టానుభవమును గల్గును.

వంగభాషలో బంకిము రెండవనవల 'కపాలకుండల'. అతఁడప్ప టికి నాలుగైదేండ్లక్రిందట 'నాగ్వాలా'లో డిప్యూటీకలెక్టరుగ నుండి

నప్పుడా ప్రాంతమందు విచిత్రానుభవమునొంది, దాని నీకథలోఁ జేర్చెన
కొందఱి యభిప్రాయము. కాపాలికుల యాచారవ్యవహారములు, వా
జీవహింసాకృత్యములు, తాంత్రికపద్ధతులు నిందుఁ జిత్రితములు. ఇంది
సహజముగ రౌద్రరసమునకుఁ గొంతప్రాముఖ్యమేర్పడినది. ఈకథానాయిక
యగు 'కపాలకుండల' మనః పరిణామమును గవి యద్భుతప్రజ్ఞతో వివ
రించినాఁడు. ఆబాలిక ప్రకృతిమధ్యనే పెరిగినది, సుందరమగు పరిశుద్ధ
హృదయముగల్గినది, కాని ప్రకృతిలోఁ దుఃఖానుకల్గినట్లు, ఆమె హృదయ
మందును హఠాత్తుగ నుద్రేకమేర్పడినట్లును, నాగరికుల సంపర్కమున
మాలిన్యముగల్గినట్లును, ఇందుఁ జిత్రితము. వంగదేశీయులలోఁ జాలమంది
దుర్గాపూజకులు; కొందఱు శాక్తేయులు కాళీదేవిని గాలభైరవుని బూజిం
తురు. వీరిలోని కాపాలికులు దుర్గాదేవిని భీకరరౌద్రరూపిణిగ భావించి,
యాదేవతతృప్తికై యభిచార హోమాదులఁగావించుచు, ధారాళముగ
జంతుబలినిచ్చుచుందురు; కొన్నిచోట్ల నిగూఢముగ నరబలి నిచ్చుటగూడఁ
గలుగుచుండెను. క్షుద్రదేవతల భజింపుచు, దేవతాపూజపేరిట సురాసేవఁ
జేసి జీవహింసగావించి భయానకచర్యలతో బలులనిచ్చుట, ఆదిమజాతు
లలోను గొందఱు నిమ్నజాతీయులలోను మనప్రాంతమందుఁగలదు. ఒక్కొ
కప్పుడు మధ్యవర్గమువారును వైదికయజ్ఞములందు జంతుబలినిచ్చుటయు
నాచరణలో నున్నది. శాక్తేయుల వివిధవామాచారములను ప్రాణిహింస
లను దేవీపూజపేర జరపు దుశ్చర్యలను బంకించంద్రుఁడీకపాలకుండలలో
వెల్లడిగ వివరించి, అందలి దురాచారములచే హిందూధర్మమునకును
సంఘమునకును హానిగలుగుచున్నదని సూచించెను. ఆయన నవలలలో
మఱియొకరీతిది కృష్ణకాంతునిమరణశాసనము. దీనిలోను ప్రత్యేకతగలదు;
ఒక జమీందారుని కుటుంబపుస్థితి, ఆయన సోదరపుత్రుని కష్టసుఖములును
మన హిందూకుటుంబముల యాచారవ్యవహారములవలన దఱుచు
స్త్రీలలో నేర్పడు కలహములు గృహచ్ఛిద్రములును, స్వభావోక్తితో
వర్ణింపఁబడినవి. ఇందు దుఃఖకరదృశ్యములు హెచ్చు. ఈయాఖ్యాయిక

కేవలము శోకాంతము; ఆయనవ్రాసిన 'విషవృక్షము' గూడ చాల
ట్టిదే. ఇందును,ముఖ్యపాత్రల యీర్ష్యాసూయాదులవలన మనోవైకల
మును సంఘపరిస్థితుల దుఃఖమును ముఖ్యపాత్ర కకాలమరణము
గల్గింపఁబడినది.

అప్పుడు బంకించంద్రుఁడు నవలలతోఁదృప్తినొందక నొకప్రత్యేకమా
పత్రికను గొన్నియేండ్లు ప్రచురించెను. ఇదియే 'వంగదర్శన్'. ఇందాయ
వంగసంస్కృతాదుల సాహిత్య విమర్శ, విజ్ఞానవిషయములు, సాంఘి
సమస్యలు, కథలు, అర్థికప్రశంసలు మున్నగు ప్రజోపయోగులగు సం
తులన్నిటిని వ్రాయుచుండెను. ఇట్టి సర్వతోముఖమగు నున్నతకోటి మా
పత్రిక దేశభాషలలో వెలువడుట కిదియే యారంభము. ఈయ
యీపత్రిక నాలేండ్లాదర్శరూపముగ నడిపెను. ఈయన నవలలలో వి
వృక్షము. కృష్ణకాంతునివిల్లు, రజని, చంద్రశేఖరయుఁ గొన్నికథలును
'వంగదర్శన్' లోనే మొదట వెలువడినవి.

'వంగదర్శన్' పత్రికాప్రచార మప్పుడు క్రమముగ హెచ్చిన
అంతవఱకు దేశభాషలందట్టి మాసపత్రికలులేవు. సామాన్యజను
కుబోధకములైన జ్ఞానవిషయములు, భాషావిషయములు, సాంఘి
విషయములు మున్నగు జనోపయోగకరమైన సంగతులఁగూర్చి సా
వంతములైన వ్యాసములతోఁబాటు కథలు, హాస్యగాథలు, నవలలును
బంకించంద్రుఁడా పత్రికలోఁ బ్రచురించుచుండెను; అట్టి వ్యాసములన
ధీమంతులగు యువకవులచేఁగూడ వ్రాయించుచు వారికిఁ బ్రోత్సాహ
మిచ్చుచుండెను. 'వంగదర్శన్'లోనా యా ముఖ్యభాషలలోని గ్రంథ
ముల విమర్శలుగూడఁ దగు నిదానముతోను న్యాయ్యముగను జ్ఞా
పూరితములుగను వ్రాయఁబడుచు, ఉత్తమవాఙ్మయము వృద్ధియగుట కను
కూలముగనుండెను. ఆయన సమాలోచనలు వంగసాహిత్యములోఁ
బ్రసిద్ధికెక్కినవి. ఉద్యోగధర్మమున నానాప్రాంతములందు సంచారము
చేయుచున్నను దూరస్థమగు కలకత్తానుండి తన మాసపత్రిక

నాఱేండ్లు నిర్విఘ్నముగ నున్నతాదర్శముపైన నడుపుటనుబట్టి, బంకిం చంద్రుని సాహిత్యాభిమాన మెంతగాఢమో గ్రహింపవచ్చును.

ఆకాలమందుఁ ప్రయాణముద్రణాల కిప్పటిసౌకర్యము లేదని గ్రహించిన, బంకించంద్రునిశ్రమ తెలియును; ఆంధ్ర మాసపత్రికలలో సుప్రసిద్ధాఖ్యానకుఁడగు శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారు లోగడఁ గొన్ని యేండ్లు నడిపిన 'మనోరమ' పత్రికకు 'వంగదర్శన్'తోఁ గొన్నివిషయములందుఁ బోలిక కన్పట్టును. ఈపత్రికలోను, తన నవలలలో నప్పుడప్పుడు బంకిము పద్యములను గీతములను గూడ, వ్రాయుచుండెను.

ఇంతలో నుద్యోగపుఁ గార్యభారము హెచ్చినందున, తీఱిక చాలక, బంకిము 'వంగదర్శన' సంచాలనము తాను మానుకొని యితరుల కొప్పగించెను. ఆరంభమై సుమారు డెబ్బదియేండ్లయినను, ఈ 'వంగదర్శన్' నేటివఱ కవిచ్ఛిన్నముగ నడుపఁబడుచు, ఈకవిచంద్రుని కీర్తిస్తంభముగ నేటికిని విలసిల్లుచుండుట ముదావహము. ఆయన తరువాత వ్రాసిన 'రాజసింహ, దేవీచౌధురాణి, ఆనందమఠ్, సీతారామ్' కూడఁ బ్రౌఢభావములుగల్గి, మనోహరములగుటయేగాక, సంఘమునుద్ధరించుటకుఁ బాఠకులఁ బ్రోత్సహించునవిగ నున్నవి.

తుది సంవత్సరములం దాయన సనాతన హిందూధర్మపు నిజతత్త్వమును విశదపఱుచుటకు, మతము పేరిట సంఘములోఁ బ్రవేశించిన, మాలిన్యమును దొలగించుటకేగాక, శుద్ధ హిందూమతాచారములను బ్రచారముచేయుటకును శ్రద్ధతోఁ గృషిచేసెను. అందుకుఁ గొన్నిగ్రంథముల వ్రాసెను. సనాతనధర్మపు మూలసూత్రములను పల్లెల జనులలో వ్యాపింపఁజేయుటకుఁ గొంతకాలమాయన 'ప్రచార్' అనుపత్రికనుగూడ నడిపెను; ధార్మికకృషికే తుదిజీవితమును వినియోగించెను.

పైనఁజెప్పిన బంకించంద్రుని నవలలు కథలుగూడ స్వకపోలకల్పితములే. (ఇందైదుకథలు చారిత్రకములు. ఆఱునవలలు సాంఘికములు. తక్కినవి మన కుటుంబపరిస్థితుల వివరించునవి.) 'రజని' యను నవల

మాత్ర మప్పటి మనవైస్రాయి యగు లిట్టను ప్రభువుగారి **Last Days of Pompei** అను నింగ్లీషునవల కనువాదము. ఇది కరుణ రసయుతము. ఇందలి నాయికయగు ‘రజని’ యొకయంధబాలిక; ఆమె పవిత్రప్రేమయుఁ గష్టసహనమును బాఠకులసానుభూతి నాకర్షించును.

ఆయన నవలలలో నెల్ల దేశమంతట నెక్కువప్రసిద్ధి ‘ఆనందమఠ’ కు వచ్చినది. దీనికథయుఁ గొంతవఱకైతిహాసికము. వంగరాష్ట్రమునై దారు శతాబ్దములు పఠానుముస్లిం రాజులు పాలించిరి. వారిలోఁ గొందఱి నిరంకుశపాలనమువలన జనులకు బాధగల్గుచుండినది. అప్పటికక్కడ ముస్లిమ్ మతవ్యాప్తి హెచ్చినది. 18 వ శతాబ్దిలో హిందువులలో గొందఱి కానిరంకుశపాలనమును బ్రతిఘటించి, ప్రజాసామాన్యములో స్వాతంత్ర్యభావ ముజ్జ్వలింపఁజేయుట కుత్సాహము కలిగినది. ముఖ్యముగఁ గొందఱు సన్న్యాసులు జాతీయభావమును జనులలో వ్యాపింపఁ జేసిరి; ఆ సన్న్యాసు లప్పుడొకవిప్లవమును లేవఁదీసి, మొదటఁగొంత జయమొందినట్లు చరిత్రకారులు వ్రాసియున్నారు. ఈకథాఘట్టమే ‘ఆనందమఠ’ లోని ప్రధానేతివృత్తము. సాధారణముగ సన్న్యాసు లాధ్యాత్మిక విషయములకే తమ జీవితమును వినియోగింతురు. కాని చాలమంది ప్రస్తుతకాలపుసన్న్యాసు లాధ్యాత్మికజీవితముపేర నలసులై వ్యర్థముగఁ గాలక్షేపము చేయుటయు, తాము ధార్మికాభివృద్ధి నొందకపోవుటయు, వారు సంఘమున కంతటికిని భారమగుటయు, విచారకరము కాని యనుభవసిద్ధము. పూర్వము వ్యాసవసిష్ఠవిశ్వామిత్రాదిఋషులేగాక, బుద్ధశంకరరామానుజాదిసన్న్యాసులును దమజీవితమంతయును లోకోపయోగమునకై వినియోగించిరి. తరువాత విజ్ఞానేశ్వరుఁడు మాధవుఁడు మున్నగువారును దమతమ రాజులద్వారా సంఘమును బాగుచేసి, ప్రజాక్షేమముఁ గల్గించుటకు నిరంతరకృషిఁ జేయుచుండిరి. భగవద్గీతలోఁగూడ స్వలాభముకొఱకు జేయుపనులగు కామ్యకర్మలువిడుచుటే సన్న్యాసమనియు, ‘త్యాగ’ మన

గాఁ గర్మఫలాపేక్ష లేకుండుటేయనియు విశదీకృతము.† సన్యాసాశ్ర
ము ప్రజాక్షేమమునకై కృషిచేయుట కుద్దేశింపఁబడినదను భావము
బంకించంద్రుఁ డీనవలలో నతిసుందరముగ సూచించినాఁడు; ఇందలి 'స
తాను'లను సన్యాసులబృందము 'సత్రే భోజనం మఠేనిద్రా'తోఁ దృ
నొందక, మాతృభూమి నుద్ధరించుటకును స్వధర్మరక్షణకును ద
శక్తులవినియోగించెను. ఆధ్యాత్మికసాంఘికవృద్ధి గల్గుటకు ముందు రా
కీయస్వాతంత్ర్యము కావలెననియు, కనుక నాధ్యాత్మికనాయకులు కొం
వఱకైనను జాతీయాభివృద్ధినిగూర్చి కృషిచేయవలెననికూడ బంకించంద్ర
ని యభిప్రాయ మీ నవలలోఁ గనపడును. 'ఆనందమఠ'పు సన్యాసుల
నిరంకుశపాలకులపైనఁ దిరుగఁబడి, జాతీయోద్రేకముఁగల్గించి, దేశోద్ధర
ముకై విజృంభించిరి; వీరప్పుడు వీరావేశముతో రణరంగమునకుఁబోవుచ
"సుజలాంసుఫలాం, మలయజశీతలాం సస్యశ్యామలాంవరదాం......
మాతరం వందే" అనునద్భుతగీతమును పాడుచుండిరని యిందు వర్ణింప
బడినది. మహాకవి యీ యాఖ్యాయికలో నిట్లు జొప్పించిన విచిత్రగీ
మే 'వందేమాతర'మనుపేర మన జాతీయగీతముగఁ బ్రసిద్ధికెక్కి భారత
దేశమంతటను వ్యాపించినది. ఈనవల వీరరసప్రధానము.

బంకించంద్రునినవలల కథారచనయాకర్షకము, వివిధరసభరితము
ఆనందకరమునేగాక, విజ్ఞానదము, నీతిబోధకముఁగూడ నుండును. ఈ
విషయములం దాయన రచనలు స్కాటుమున్నగు జగత్ప్రసిద్ధులగు కవుల
గ్రంథములకుఁ దీసిపోవు. ఇట్టి యాఖ్యాయికలనేగాక, ఆయన చిన్నకథ
లనుగూడ వ్రాసెను. అవియుఁ జాల రమ్యములై, శక్తియుతములై, నీతిబోధ
కములుగఁగూడ నుండును. వీనిలో 'ఇందిర' అప్పటికాప్రాంతములో వ్యా
పించిన యశాంతిని, బందిపోటులవలని బాధలను, ఘోషాపద్ధతివలన
స్త్రీలకుఁగల్గు కష్టములవగ్గరాలను జిత్రించును. బంకించంద్రుఁడు సూక్ష్మ

† కామ్యానాం కర్మణాం న్యాసం సన్యాసం కవయోవిదుః । సర్వకర్మఫల
త్యాగం ప్రాహుస్త్యాగం మనీషిణః॥ భగవద్గీత. అ. 18. శ్లో. 2.

ద్ధతితోను జాగ్రత్తతోను సంఘస్థితిని జనుల ప్రవృత్తిని గమనించి, న యనుభవములను భావములను, రంజకముగ వివరించియున్నాఁడు. యాపరిస్థితులం దాయావ్యక్తుల మనోభావములలోను ప్రవర్తనలో గలుగుపరిణామములును, అన్యోన్యముగను గ్రమాగతముగను వివరింపఁ డినవి. అక్కడక్కడఁ జరుపుధార్మికసాంఘికసమస్యల చర్యగూడ నానంద కరముగ నుండును.

కథానకరచనలలోనేగాక మరికొన్ని విషయములలోను బంకిం చంద్రుఁడు క్రొత్తమార్గములఁ ద్రొక్కి భావిలేఖకులకు దారిఁజూపినాఁడు. తన మాసపత్రికలలోను విడిగను ఖగోళశాస్త్రము, ప్రకృతిశాస్త్రము, కృషి జ్ఞానము, జంతుశాస్త్రము మొదలగు నీనాటి యావిష్కరణములవలనఁ తెలిసిన వైజ్ఞానికవిశేషములఁగూర్చి జ్ఞానబోధకమై సామాన్యులకును గ్రాహ్యమగురీతిని జాలనిబంధముల నాయన వ్రాసెను. ఆయన 'విజ్ఞాన రహస్య' మిట్టిగ్రంథమే. కాళిదాసు భవభూతి మొదలగు సంస్కృత కవీ శ్వరులఁగూర్చి పాణిన్యాదులఁగూర్చియు మన ప్రాచీనదర్శనశాస్త్రముల విషయముల (గూర్చియు) నందునుగూర్చి గోల్డుస్టక్కరు మాక్సుముల్లరు మున్నగు పాశ్చాత్యవిద్వాంసుల పరిశోధనలసంగతుల నాధునికవిమర్శ పద్ధతిని సమీకరించి యాయన యమూల్యములగు చాల వ్యాసములు జనసామాన్యమునకుఁ దెలియునట్లు రుచికరముగ వ్రాసినాఁడు.

ఆయన కొన్ని చక్కని ప్రహసనములనుగూడ రచించెను. ఇవియు కేవ లము వినోదకరములే కాక, ఏదో నీతిని సూచించుట కుద్దేశింపఁబడినవే. వీనిలో ముఖ్యముగఁ బేర్కొనఁదగినది వ్యాఘ్రాచార్యబృహల్లాంగూల. ఒక మహాటవిలోఁ బెద్దపులులన్నియు నొకమహాసభఁ జేసినట్లును, అందొక శార్దూలమహాశయుఁడు మానవజాతిస్వభావస్వభావములను యాచార వ్యవహారములనుగూర్చి విమర్శతోఁ స్వీయానుభవమును దెల్పుచు మహో పన్యాసము గావించినట్లును, ఇంక వ్రాయఁబడినది. నరుల భోజనపద్ధతులు వివాహసంస్థ మొదలగు కొన్ని చర్చింపఁబడి మనుష్యులు కేవల మజ్ఞాను

లు పిరికివారు, హీనసంస్కృతిగలవారు 'పశుస్వభావము' గలవా
మానవజాతిని వ్యాఘ్రజాతి కుపకరించుటకే యీశ్వరుడు సృజిం
వ్యాఘ్రములే సృష్టిలోను త్తమజాతి లోనివి కనుక నరజాతికిఁ దమ
సంస్కృతిగల్గించు బాధ్యతనిర్వర్తించుటకు వ్యాఘ్రమహాసభలో దీ
చఁబడి, యాశార్దూల ప్రతినిధులందరును తోకల ఝాడింపుతోహ
దెల్పి యామోదించి, ఇంతలో నొకలేళ్ళమందనుజూచి పరుగె
ఇంతవఱకు నక్కడిచెట్లపై నక్కియుండి గమనించుచుండిన వానరో
లంతటఁ గ్రిందికిదూకి యాయుపన్యాసములోని సిద్ధాంతముల సా
గూర్చి తమ దృక్పథముతోఁ జర్చించును; ఇది మఱియు వినోదక
శ్వేతవర్ణులై హింసాతత్పరులగు పాశ్చాత్యులు ప్రపంచమంతయుఁ
లాభముకొఱకేర్పడి నట్లెంచుచు, భారతీయులుమున్నగు ప్రాచ్య
లను 'నాగరికులు'గఁ జేయవలెననియు, నందుకే వారిదేశముల
పర్చుకొని వారిని దమ కధీనులుగనే యుంచుట యీశ్వరోద్దేశమ
వించుట, యందుఁ గ్రైస్తవమతాచార్యులును బ్రోత్సాహమొసం
ఇందు స్ఫురించునని తోచును. కథయు నిట్టిదే. 'బాబు' అను
జాతి యెట్టిదో తెల్పుమని జనమేజయుఁ డడుగఁగా, నీకాలపుఁ గొం
వంగయువకులలో నేర్పడిన డంబము, ఆడంబరము, విచిత్రవేషము, విజా
తత్వమును వైశంపాయనుఁడు వివరించినట్లువినోదకరముగ వ్రాయఁబ
ఇందు వంగీయుహిందువులలో నుండులోపముల నాతఁడు ధైర్యమ
వెలిబుచ్చి ఖండించినాఁడు.

ఇట్టి వ్యాసముల సంపుటియొకటి 'లోకరహస్య' అనుపేరఁ
రింపఁబడినది. 'కమలాకాంత' అను నవలలోను బంకించంద్రుఁ డా
సంస్థలలో నేర్పడియున్న లోపములను హాస్యరసమిళితముగ వ్య
జేసినాఁడు. ఈకథలో ముఖ్యపాత్ర యొక 'నల్లమందుభాయి'. ఈమ
ష్టుని చేష్టలు సంభాషణలు చాల వినోదకరములు. కాని, కొన్నిసాంఘి
చారములగూర్చియు, కోర్టులువగైరా సంస్థలపద్ధతులఁగూర్చియు, అ

సిద్ధాంతములఁగూర్చియు, నాతఁడను మాటలలోఁ జాల సత్యమున్నదని గూడఁ జదువరులకుఁ దోచుచుండును. 'చతుర్వేదిగారి చిట్టా'యు హాస్యభరితమే.

తన జీవితమును సర్కారునౌకరిలోనే గడపినను, బంకించంద్రుఁడు గొప్పదేశభక్తుఁడు, స్వాతంత్ర్యాభిలాషి; ఆయన భారతీయుల కైక్యమవసరమని తనగ్రంథములలోఁ జాలచోట్ల దృఢముగ సూచించినాఁడు. ఆయన గ్రంథములలోని 'ఆనందమఠ్'లో జాతీయభావమే ముఖ్యవిషయము. ఈపుస్తకమును ప్రభుత్వమువారు చాలకాలము నిషేధించిరి. ఆయన నవలలకథలనే గిరీశచంద్రఘోషు మున్నగువారు నాటకములుగను వ్రాసి ప్రదర్శించిరి. కాని 'ఆనందమఠ' నాటకము నేటికిని నిషిద్ధమేనఁట.

'అంగరేజస్తోత్ర'మనున దొక దండకము. ఆంగ్లేయులభజించుటకనుపేర శ్వేతవర్ణుల లోటుపాటులను భారతీయుల భావదాస్యము పరాధీనబుద్ధియు హాస్యరసపూరితముగ నిందు వర్ణింపఁబడినవి. 'గర్దభ' కూడ నిట్టిదే. రాజకీయసాంఘికాదివిషయములఁగూర్చి బంకించంద్రునికి ప్రత్యేకాభిప్రాయములు గలవు. జాతీయస్వాతంత్ర్యమందు దుత్సాహము నాయన 'ఆనందమఠ'లోనేగాక, ఇంకను జాలరచనలలోను, హాస్యకథలందునుగూడ వెలిపుచ్చెను. తాను ప్రభుత్వమువారి యుద్యోగియై 'శాంతిభద్రత' రక్షణకు బాధ్యుఁడై యుండియు, నట్టి గ్రంథములరచించుటనుబట్టి, ఈవిషయము ప్రజల కెంత ముఖ్యమని యాయన యభిప్రాయమో పాఠకు లూహించుకొనవచ్చును. మతముపేరుపెట్టి చాలమంది యవలంబించు దురాచారములు మన సంఘక్షేమమునకు హానికరములనియు, వానికి మతాధార మారోపించుట సనాతనహిందూమతమున కన్యాయముచేయుటేయనియు, బంకిము తనరచనలలో సూచించినాఁడు. సంఘమందలి పాత్రలద్వారా వెలిపుచ్చినాఁడు. ఇట్లుమాతృభాషావాఙ్మయమందుఁ గ్రొత్తరీతి గ్రంథముల రచించి భావిసాహిత్యవృద్ధికిఁ బునాది

వేయుటలోను, సంఘలోపముల వెలిబుచ్చి సంస్కరింప యత్నించుటలో
ను, ఆయనకును మన శ్రీ వీరేశలింగం పంతులుగారికిని గొంతవఱకు
పోలిక కలదు. కాని, ఆయన రచనలు కేవలము సౌమ్యములు; వానిలో
నెక్కడను సనాతనవాదులు తీవ్రసంస్కర్తలు మున్నగు నాయకత్వ
వారిపైన ద్వేషమును దూషణయుఁ గన్పడవు. ఆయన క్రమసంస్కరణ
శీలుఁడు, సాంఘిక విషయములం దుదారుఁడు; కాని, అప్పటి బ్రహ్మ
సమాజము ననుసరింపలేదు. వంగదేశమం దప్పటికి శ్రీ రాజారామ
మోహనరాయలు మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు తమసంస్కరణసిద్ధాం
తముల బోధించిరి. కేశవచంద్రసేను తన నవ్యసిద్ధాంతములఁ బ్రచారము
చేయుచుండెను. ప్రాచీనహిందూమతములోను, ఆచారములలోను, కాలక్ర
మమునఁ గల్గిన దుష్పరిణామములఁ బోగొట్టి పరిశుద్ధ స్థితికిఁ దేవలసినది
అట్లు హిందూధార్మికసంస్థల సంస్కరించి యుద్ధరింపఁ దగునే గాని
వాని నసలే తొలఁగించుట క్షేమకరము కాదని యాయనభావము. ఆయన
వ్రాసిన సాంఘికాధ్యాత్మిక వ్యాసములందు హిందూమతము పైన
గాఢాభిమానము వ్యక్తమగుచుండును. ఆకాలమందు వంగరాష్ట్రములో
క్రైస్తవమత ప్రభావము విద్యార్థులలో వ్యాపించుచుండెను. పాశ్చా
త్య ప్రచారకులతో సంపర్కమువలనను కేవలహేతువాదులనిరీశ్వరసిద్ధాంత
బోధవలనను శ్రీకృష్ణాదుల యవతారము లబద్ధములనియు, అట్టివారు
జనింపనేలేదనియు, అప్పటి నవ్యయువకులలో నొకభావ మేర్పడినది
నిర్గుణబ్రహ్మమే సేవ్యమను భావమునఁ గొందఱికి సగుణబ్రహ్మసేవపైన ని
సనభావము గల్గినది. తగు యాలంబము లేక కొందఱు యువకులు చెడ
బ్రాందివగైరా దురభ్యాసములకు లోనైరి. పౌరాణికహిందూమతము
నసలే త్రోసివేసి నిర్గుణబ్రహ్మముపైన సామాన్యజనులమనస్సును లగ్నము
చేయఁబూనుట ఫలప్రదము కాదని బంకిము నిశ్చయించెను. ఆయన హిం
దూమతపు శుద్ధసిద్ధాంతముల ప్రచారమునకై పత్రిక నడుపుటే గాక, అ
సమస్యలను సహేతుకముగఁ జర్చించుచుఁ గొన్నిగ్రంథముల వ్రాసెను

వీనిలో 'ధర్మతత్త్వ'లో హిందూమతపు ముఖ్యసూత్రములను ధార్మికభావములను విపులముగఁ జర్చించి విమర్శించెను. దీనిలోను 'శ్రీకృష్ణచరిత్ర' అను సద్గ్రంథములోను బంకిము నిర్గుణబ్రహ్మోపాసకును భాగవతసిద్ధాంతములోని యవతారపూజకును మధ్య సమన్వయముఁజేయుచు, పరిశోధఁ జేసెను. భాగవతాదులందు శ్రీకృష్ణుని కారోపించిన కొన్ని జారచోరత్వాదికృత్యముల వర్ణనలు నిజముగాఁ బ్రక్షిప్తములనియు శ్రీకృష్ణుఁడు నిజముగఁ జారిత్రకపురుషుఁడనియు నతఁడు బోధించెను. బ్రహ్మానంద కేశవచంద్రుఁడు నిట్టి భావములనే దెల్పెను. గౌరగోవిందరాయలు వంగభాషలో 'యోగాచార్య శ్రీకృష్ణ' అను ప్రసిద్ధగ్రంథములో నీసిద్ధాంతమును సమర్థించెరు. భగవదవతారము లనఁబడువారు చారిత్రకులగు నుత్తమపురుషులే యని బంకించంద్రుఁడు చెప్పిన సిద్ధాంతమును బ్రహ్మసమాజపుఁ బ్రసిద్ధప్రచారకులగు శ్రీ ప్రతాపచంద్ర మజుందారుగారు యేసుక్రీస్తున కన్వయించుచు, The Oriental Christ లో విపులము చేసినారు. హిందూమతతత్త్వమునుగూర్చి శ్రీరాజా రామమోహనునివలె బంకించంద్రుఁడును బ్రిటిషు మిషనరీలతో దీర్ఘచర్చజరిపి, వాదములో హిందూమతపు సిద్ధాంతములను సదాచారములను సమర్థించుచు, మిషనరీల యపవాదములను సహేతుకముగ నిర్మూలించెను. ఈసందర్భమున Origin of Hindu Festivals, Buddhism and Samkhya Philosophy, 'Study of Hindu Philosophy' Vedic Literature, అనువానిని ముఖ్యముగఁ బేర్కొనవచ్చును. హిందూమతపు సిద్ధాంతముల ముఖ్యసూత్రములేవో, హిందువుల యాచారములలో మంచివేవో చెడ్డవేవో బాలురకును సులభముగఁ దెలియుటకు, హేతుయుతమగుచర్చతో నాతఁడు బంగాళీలో 'అనుశీలన్' అను గ్రంథమును వ్రాసెను. ఇది ప్రశ్నోత్తరరూపమైనది. ఇట్లు గాఢహిందూమతాభిమానియైనను, బంకించంద్రుఁడు కొందఱు సనాతనులవలె పరమతద్వేషి కాఁడు; క్రైస్తవమతమునుగాని ముస్లిం మతమునుగాని బంకిము నెన్నఁడును దూషింపలేదు.

తన నవల లన్నిటిలోను బంకించంద్రుఁడు మనోహరవనములు, కొండలు, నదులు, సస్యములు మున్నగు ప్రకృతిదృశ్యములను సుందరముగను విస్పష్టముగను రక్తితోఁ జిత్రించెను. ఆయా యితివృత్తసందర్భమున, ఆయా పాత్రల మనోభావములందు, ఆయా భౌతికపరిస్థితి వలన పరిణామము గల్గుటను, అనగా నైసర్గికదృశ్యమానసికవికాసములకును సమన్వయమేర్పడుటను, బంకించంద్రుఁడు తన యాఖ్యాయికలన్నిటిలోను నద్భుతశక్తితో వివరించెను. ఇట్టిచిత్రణమం దాయన ప్రజ్ఞ యమోఘము. నరజాతి శాస్త్రముఁగూర్చియు, పురాతత్వమునుగూర్చియు, ఆయన పరిశోధనయుతమగు కొన్ని వ్యాసముల వ్రాసెను. వంగీయు లార్యభాషికులైనను,శుద్ధార్యులనుట తప్పు. వా రార్య ద్రావిడ మంగోలియనుజాతుల మిశ్రితులు, అని యీ సత్యప్రియుఁడు వంగీయుల కప్రియమగు యథార్థవచనముల నిర్భయముగఁ జెప్పెను.

బంకించంద్రుఁడు కేవల మాదర్శవాది (idealist) యు వట్టి యథాస్థితివాదియుఁగాక, ఈ రెండుసిద్ధాంతములను దన గ్రంథములందు సందర్భోచితముగ నుపయోగించెను. కనుక, ఈయన సమన్వయవాది యని చెప్పనొప్పును. బంకించంద్రుఁడు 'ఉపన్యాససామ్రాట్' బిరుదమును హిందీ వాఙ్మయప్రపంచమున దరిమిలా నీ శతాబ్దిలో బొందిన 'ప్రేమచంద' నీ పద్ధతినే యనుసరించెను. వంగవచనవాఙ్మయములో నీ శతాబ్దిలో నిద్దఱు మహాకవు లవతరించినారు. వీరిద్దఱును బంకించంద్రుని శిష్యులమని చెప్పుకొనినారు. వీరిలో శ్రీ రవీంద్రనాథఠాకూరు కేవల మాదర్శవాది; శరచ్చంద్రచటర్జీ కేవలము యథాస్థితివాది. ఇద్దఱి రచనలును వంగవాఙ్మయమున కింకను విశేష ఖ్యాతిని సంపాదించినవి. ఇట్టి శిష్యులందయారు చేయుటలోను బంకిము ఘనతయధికమగుచున్నది; 'స్థానే స్వశిష్యనివహై ర్వినియుజ్యమానా విద్యా గురుంహి గుణవత్తరమాతనోతి'గదా. †

† మురారిః అనర్ఘరాఘవం.

బంకించంద్రుని శైలిలో విశిష్టతగలదు. 19 వ శతాబ్ది యారంభ ముకు వంగభాష చాల దీనస్థితిలో నుండినది. దాని ప్రాచీనవాఙ్మయము మిక్కిలి స్వల్పము, హీనము. హిందీ, అఱవము, ఆంధ్రములం దప్పటికున్న దానితో వంగసాహిత్యము నెంతమాత్రమును బోల్ప వీలులేదు. 16 వ శతాబ్దివఱకు బెంగాలీకి ప్రత్యేకభాష యను గణనయేలేదు. బంకించం ద్రుఁడు సభ్యజాతి కవసరమగు తత్త్వవిజ్ఞానాది వివిధవిషయములఁగూర్చి సామాన్యజనులకు జ్ఞానోత్సాహములఁ గల్గించుచు వ్యాసములను, నిబం ధనలను, ఆఖ్యానములను వ్రాసి నవ్యవాఙ్మయము నిర్మించెను. అందుకు వలయు భావములను జాలవఱకు నాంగ్లసంస్కృత వాఙ్మయములనుండి తీసికొనెను. ఇట్లీ భాష పేలవముఁగ నుండక యుజ్జ్వలముగ నుండుటకు ను, వర్ణనలకు రమ్యతగల్గుటకును, శైలికి పటుత్వముండుటకును, ఆయన తన నవలలలోను, చిన్నికథలలోనుగూడ సంస్కృతాదులనుండి మంచి పదజాలమును హెచ్చుగ నుపయోగించెను. ఆయనది కదళీపాకము. దర్శన విజ్ఞానాది శాస్త్రీయవిషయములఁగూర్చి మన మాతృభాషలో వ్రాయుటకుఁ దగిన పదజాలము లేదని యెంచి, చాలమంది మన భాష యం దాధునికభావములఁ దెల్పుట కర్హముకాదని, కనుక, ఆంగ్లభాషయే మన దేశమంతటికి సాహితికభాషగను వ్యవహారభాషగను నుండవలెనని నవనాగరికులగు యువకులు తలఁచుచుండిరి. బంకించంద్రుఁడు సంస్కృత మందు షడ్దర్శనములను వైద్యాదిగ్రంథములను, ఆయా శాస్త్రీయ గ్రంథములనుగూడఁ జదివి యుండెను. వీనిలోనున్న సమృద్ధమగు పద జాలపుసహాయముతో బంకించంద్రుఁడు వంగభాషలో ననేక శాస్త్రీయ విషయములఁగూర్చి చక్కని సుబోధములగు వ్యాసములను వైజ్ఞానికగ్రంథ ములనుగూడ వ్రాసెను.

ఆంగ్లభాషాముగ్ధులగు నీ నవనాగరికుల భావము వట్టిభ్రమయని యు, తగుపూనికయు భాషాజ్ఞానము నున్నచో పారిభాషికపదములఁ గూర్చి కష్టముండదనియు, పదములవిషయమున సంస్కృతభాష యొక

మహాఖనియనియు, బంకించంద్రుఁడు నిదర్శనయుతముగ నాచరణద్వార
రుజువుచేసెను. ఆయన చాలవఱకు సులభములగు సంస్కృతపదముల
శాస్త్రీయభావములకు వాడినందున, అట్టి గ్రంథములను హిందీ మున్నగ
తక్కిన మన దేశభాషలలోని కనువదించుటకును, అట్టి శాస్త్రీయ గ్ర
థములను మనము స్వతంత్రముగ రచించుకొనుటకును గొంత సౌకర్య
మేర్పడినది. చాలవఱ కాయన గ్రంథములు మన తక్కిన భాషలలోనికి
దర్జుమాలైనవి. ఇంకఁ బారిభాషికపదములలోఁ గొంతవఱకు (ముఖ్య
ముగ ఉత్తరహిందూదేశపు భాషలలో) సమత్వ మేర్పడినది. ఈయన
వాదగ్రంథములవలన మన దేశభాషలలోఁ గొంతవఱకు భావసమన్వ
యమును గల్గినది. తరువాతఁ జాలమంది యీయన శైలినే యవలంబి
చిరి. సంస్కృతపదముల విరివిగ వాడు సంప్రదాయ మాంధ్రప్రబంధ
ములలో సన్నయనాటినుండియు నున్నది.

బంకించంద్రుని శైలి తెలియుటకై, మచ్చునకు 'వ్యాఘ్రాచార్య
బృహల్లాంగూల'లోని మొదటి వాక్యములీ క్రింద నీయఁబడినవి. "ఏకదా
సుందరవనమధ్యే, వ్యాఘ్రదిగేర్ మహాసభా సమవేతహుఇ యాఛిల్
నిబిడవనమధ్యే ప్రశస్తభూమి ఖండే భీమాకృతి బహుతర వ్యాఘ్రలాం
గూల ఘరిలకరియా, దంష్ట్రాప్రభాయ్ అరణ్యప్రదేశ ఆలోకమయ క
యా, సారిసారి ఉపవేశనకరియాఛిల్. సకలే ఏకమత హుఇయా అమి
తోదరనామే ఏక అతిప్రాచీన వ్యాఘ్రకే సభాపతి కరిలేన్. అమితోదర
మహాశయ్ లాంగూలాసనగ్రహణపూర్వక సభాకార్య ఆరంభకరిలేన్."

బంకించంద్రుని చాల నవలలును, కొన్ని చిన్న కథలును ఇంగ్లీ
షులోని కనువదింపఁబడి, ఆంగ్లవిద్వాంసులచే శ్లాఘింపఁబడినవి. సుప్రసిద్ధ
మగు బ్రిటిషుపత్రికలు బంకించంద్రుని కథానిర్మాణప్రతిభను స్వభావ
చిత్రణప్రజ్ఞను వర్ణననైపుణిని శైలిని గొనియాడినవి. ఈయన నవల
లోఁ గొన్ని జర్మనుభాషలోనికిని తర్జుమా లైనవఁట. దాదాపు బంకిం
చంద్రుని వివిధరచన లన్నియు హిందీలోని కనువదింపఁబడినవి. ఈ రెండు

భాషలకు సన్నిహితసంబంధమున్నది. కనుక, ఈ యనువాదములందు బంకించంద్రుని శైలిమాధుర్యములు పోకుండ నిల్చినవి. ఈ పుస్తకములు హిందీ వచనశైలిలో నద్భుతముగు మార్పునకుఁ గారణమైనవి. ఆయన నవలలలో, ఆనందమఠ, దేవీ చౌధురాణీ, కపాలకుండల, కృష్ణకాంతుని మరణశాసనము మొదలగునవి ముఖ్యముగు మన దేశభాషలన్నిటిలోనికిని తర్జుమాలైనవి. వీనివలన మన దేశభాషలన్నిటిలోను, ఆఖ్యాయికలఁ జదువుటలో జనులకుఁ గుతూహలమును, అట్టి రంజకముగు స్వతంత్ర గ్రంథములరచనయందాసక్తియు నేర్పడి, అన్ని దేశభాషలయందు వచనవాఙ్మయమునకు గొప్ప ప్రోత్సాహముగల్గినది. ఈ రీతిగా, బంకించంద్రుని రచనలు ప్రత్యక్షముగ వంగభాషలోనేగాక, పరోక్షముగ మన దేశభాషలన్నిటిలోను నవ్యయుగమున కారంభకములైనవి. మఱియు స్వయముగఁ జక్కని వాఙ్మయము నిర్మించుటేగాక, ఉద్యోగులు, అనుద్యోగులు నగు యువకులఁ బ్రోత్సహించి, వారిని సాహిత్యసేవాపరులఁ జేయుటయు నాతని ఘనతకు నిదర్శనము.

అప్పు డాంగ్లభాషాపండితులైన మన దేశీయులు మాతృభాషను దృణీకరించి నిరసించుచుండిరి. బంకించంద్రుఁ డట్టి వ్యామోహము తొలగించి వారు మాతృభాషను సేవించి వృద్ధిచేయుటకు బాధ్యులని బోధించి యుత్సాహ పఱిచెను.

బంకించంద్రుఁడు జనించి 1938 సం॥ జూన్ నెలకు నూఱేండ్లయినందున, అప్పుడు, అందుల శతవార్షికోత్సవము వంగరాష్ట్రమందేగాక మఱి కొన్నిచోట్లను జరుపఁబడినది. అప్పుడు రవీంద్రనాథుఁడు మున్నగు సాహిత్యనిర్మాతలు విమర్శకులు బంకిము ఘనతను ప్రత్యేకతను వివరించిరి; బంకిము గంభీరుఁడు, అభిజాతుఁడు; ఏకాకిగ నున్నట్లుండెను; కాని, ఆయన యెప్పుడును దీనుల యెడఁ గరుణామయుఁడై వారి నుద్ధరింప యత్నించుచుండెను. ఆయనకు వంగీయులు 'సాహిత్య సమ్రాట్' అని పేరిడిరి. సంఘము నుద్ధరించుటే యాయన ముఖ్యోద్దేశము. భారతదేశపుఁ బూర్వ

ధిక్యము నగ్గడించుచు, మాతృభూమి కా యౌన్నత్యము మఱల సంపాదించు బాధ్యత మనపై నున్నదని, ఆయన తన రచనలలో సూచించెను.

ప్రతి ప్రాంతపు వాఙ్మయము నప్పటి యాసంఘపుస్థితికిఁ బ్రతిబింబమంచును. ప్రస్తుతము కొందఱి కథలు వగైరా రచనలలో నశ్లీలతయు ఉచ్ఛృంఖలత్వమును, ఉద్రిక్తతయు,విపరీతవర్తనమును గాన్పించును. ఇవి సంఘములోని కొందఱి యథాస్థితినే తెల్పుననియు, తమ లేఖలో యట్టి వృత్తాంతములు లోకములో నున్నవి గనుక యథాస్థితివాదుల (realists) అయిన తాము వ్రాయుచున్నామనియు, ఈలేఖకులుసమర్థించుచు, ఇందుకు బంకిమును, శిష్యుఁడైన శరచ్చంద్రుని, ప్రమాణముగ జెప్పుటకలదు. బంకిముశరచ్చంద్రుఁడు 'విషవృక్ష' 'చరిత్రహీన' మున్నగబడి కొన్నినవలలలో సంఘాచారములకు భిన్నముగ వర్తించి భ్రష్టులని యెంచనవారికథల విచారించిన సంగతి నిజమే కాని, సంఘమందలి కొన్ని యాచారములవలనఁ గలుగు నన్యాయముల వెల్లడిచేసి సంస్కరణాభిలాషఁ గల్గించుటకును, దైవదుర్విపాకమున భ్రష్టులైనవారికిని దయాదాక్షిణ్యాదులును మానవత్వము నుండవచ్చును. కనుక, అట్టి గుణముల బ్రోత్సహించి, పతితులనుగూడ నుద్ధరించుటకే యత్నింపవలెను గాని బహిష్కరించి యణచివేయుట యన్యాయమనియునే వారు తమ రచనలలో సూచించిరి; అంతేగాని దుర్నీతిని బ్రోత్సహించు రచనల వ్రాయలేదు. సంఘోద్ధరణమే యుత్తమలేఖకులకుఁ దగిన యాదర్శమని శరచ్చంద్రుఁడును భావించెను. పద్ధతులు భిన్నమైనను బంకిము శరచ్చంద్రుల యిద్దఱి యుద్దేశమును జనులలో జాతీయతను వృద్ధిచేసి సంఘపుఁ బునర్నిర్మాణము గావించుటే. అద్భుతప్రతిభగల బంకిము శరచ్చంద్రుల దూరదృష్టిని క్షేమంకరత్వపు శక్తిని, అలవర్చుకొనక, అశ్లీలరచనలనుమాత్రమలవరచుకొని, శరచ్చంద్రుని బ్రమాణముగఁ జెప్పుట శరత్తును, బంకిముకుఁగూడ, అప్రతిష్టనుగల్పించుటే.

నీతినుండి చెడిన సంఘము వృద్ధికాదని నమ్మి, దేశాభిమానియగు బంకిము సంఘపునైతికవృద్ధిద్వారానే జాతీయతను బెంపొందించెను. సాహిత్యప్రపంచములో నిర్మాణాత్మకమగు మంచి కథలను నవలలను వ్రాయు స్రష్టలు విమర్శలోఁగూడఁ బ్రజ్ఞావంతులగుట యరుదు. బంకిం చంద్రుఁడీ రెంటిలోను సమానప్రతిభగలిగి యుండెను; కనుక ఆయన 'సవ్యసాచి' అనియు, అతఁడు బీదలకు నుపకారకమగు కర్షకసమస్య, విజ్ఞానవిషయములు వగైరా సార్వజనికవిషయములఁగూర్చియు వ్రాసినందున 'సర్వతోముఖకవి' యనియు రవీంద్రనాథుఁడును శ్లాఘించి యున్నాఁడు.

వాఙ్మయము బాగుపడినప్పుడే సంఘము బాగుపడును; వాఙ్మయము పరిశుద్ధమై స్వాతంత్ర్యభావమును గర్భీకరించుకొన్నప్పుడే, సంఘము పరిశుద్ధమై స్వాతంత్రము కాగల్గునని బంకిమురచనయుఁ బ్రవర్తనమును బోధించుచున్నవి.

నన్నెచోడుని కాలము.

—బండారు తమ్మయ్యగారు—

ఉ. తేజును జాను తెన్గునుడితీరును సంస్కృతసూక్తిబంధమున్
రాజిలు కల్పనాఘలును గ్రాలఁగ శ్రీగురుపాదపద్మమం
దోజఁ గుమారసంభవ సముజ్జ్వలకావ్యముఁ బూన్చు సద్గుణ
భ్రాజిని నన్నెచోడకవిరాజశిఖామణి సంస్మరించెదన్.

ఆంధ్రభాషాదేవి కమూల్యభూషణములయి వెలసిన కృతిరత్నములలో 'టెంకణాదిత్య' బిరుదాంకితుఁడగు నన్నెచోడకవిరాజశిఖామణి కుమారసంభవ మొకటియని చెప్పక తప్పను. ఇది భావమాధుర్యమునకు బరమావధి. అర్థసంపదకుఁ బెన్నిధి. అలంకారముల కాలవాలము. జాను తెన్గునుడిపెక్కువకుఁ జక్కటి. అనల్పకల్పనలకుఁ గల్పకము. వర్ణనాచమత్కారమునకు మహార్ణవము. సరసత్వమునకు నిరుపమాశ్రయము. ఇట్టి గుణగణములతో విరాజిలు నీ కావ్యరత్నము చిరకాల మాంధ్రవాఙ్మయ రత్నాకరగర్భమం దడఁగియుండి నామిత్రులు శ్రీమానపల్లి రామకృష్ణకవి గారి ప్రయత్నమువలన 1910, 1914 సంవత్సరములలో రెండుభాగములుగాఁ బ్రకటింపఁబడినది. ఇంతకాల మీ మహాకావ్యము విస్మృతమగుటకు ముఖ్యకారణ మాంధ్రదేశమున రానురాను శైవమతవాఙ్మయముల కెనఁ బ్రబలిన నిరాదరణమని చెప్పవచ్చును. నన్నెచోడుఁడు శైవుఁడు. శివకవులు పలువురువలె నీతఁడు తన కావ్యమునఁ దనముందు వెలసిన యాంధ్రకవులనుఁ బేర్కొనఁడయ్యెను. ఇతనితరువాత వెలసిన శివకవులు గాని, కొందఱు లక్షణకవులుతప్పఁ దదితరకవులుగాని యీతనిఁగూడఁ దమకావ్యములం దేకారణముననో పేర్కొనరయిరి. ఇతనికావ్యమును జదివి యీతని వర్ణనల ననుకరించినట్లు కానవగు జక్కన, పింగళిసూరన, తెనాలిరామకృష్ణుఁడు మున్నగు నాంధ్రకవులుగూడ నీతనిఁ బేర్కొనకుండుట యాశ్చర్యము. ఇందుచే నీ కవివర్యునికాలము పలుసందియములకు

కెడమిచ్చుచు నిస్సంశయముగ నిర్ణయమగు నవకాశమొసంగక యిప్పటికిఁ గూడ నాంధ్రవాఙ్మయరంగమున వివాదగ్రస్తముగనే యున్నది.

చ. సరళముగాఁగ భావములు జానుతెనుంగున నింపుపెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన సర్గము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమృదుత్వరసంబునఁ గందళింప న
క్షరములు సూక్తు లార్యులకుఁ గర్ణరసాయనలీలఁ గ్రాలఁగాన్.

అని నన్నెచోడుఁడు తన కావ్యమును బ్రశంసించుకొనినను దాని యందెడనెడ నిప్పుడు వాడుకనుండి వెడలిపోయిన ప్రాచీనపదములను రూపములను ద్రావిడకర్ణాటకభాషాపదములను నెక్కువగఁ బ్రయోగించియున్నాఁడు. ఇట్టి పదములనుబట్టియు, అథర్వణప్రోక్తమని వినవచ్చు

క. మగణమ్ము గదియు రగణము
వగవక కృతిమొదట నిలుపు వానికి మరణం
బగు నిక్కమండ్రు, మడియఁడె
యగునని యిడి తొల్లి వేంకణాదిత్యుఁడనిన్.

అను పద్యమునుబట్టియు నన్నెచోడుఁ డాంధ్రవాఙ్మయమున నాదికవి యని సామాన్యముగఁ దలంపఁబడు నన్నయభట్టారకునకంటెఁ బ్రాచీనుఁ డనియుఁ బదియవశతాబ్దియందు వెలసి క్రీ॥ శ॥ 940 సంవత్సరములోఁ బాశ్చాత్యచాళుక్యులతోఁ బోరాడి రణరంగమున నిహతుఁడయ్యెననియు శ్రీరామకృష్ణకవిగారు తమకుఁ దోఁచిన యుపపత్తులతో గ్రంథమునకుఁ దాము రచించిన పీఠికలోఁ దమ యభిప్రాయమును బ్రకటించిరి. అందు పయి నీయూహను ఖండించుచు ననేక వాదోపవాదములు బయలు దేఱినవి. క్రీ॥ శ॥ 940 సంవత్సరమున నన్నెచోడుఁడు యుద్ధమున నిహతుఁ డయ్యెనని వ్రాయుటయేగాని యందుకుఁ దగిన శాసనాద్యాధారములు వేనిని రామకృష్ణకవిగారు ప్రకటింపరయిరి. గ్రంథావతారికలో నన్నెచోడుఁడు తనతండ్రి "పాకనాటియం దిరువదియొక్కవేయిటి కధీ

శుఁడు" అగు చోడబల్లియనియు, తల్లి "హైహయాన్వయాంబరశశిరేఖ
యైన శ్రీసతియనియుఁ జెర్కొని తాను,

క. కలుపొన్న విరులఁ బెరుగం
గలుకోడి రవంబు దిశలఁ గలయఁగఁ జెలఁగన్
బొలుచు నొరయూరికధిపతి
నలఘుపరాక్రముఁడఁ డేంకణాదిత్యుండన్.

అని వ్రాసికొనినాఁడు. తెలుఁగుచోడులు పాకనాటిని బరిపాలించుచుండఁగఁ బ్రక్కనున్న పలనాటిని హైహయాన్వయులు పాలించుచుండిరి ఇరువెగలవారికి సంబంధబాంధవ్యములు గలిగియుండెడివి. పలనాటివీరచరిత్రమున వర్ణితులయిన నలగామరాజు మున్నగువారు హైహయాన్వయులే. తెలుఁగు చోడరాజులపూర్వులు పూర్వము దక్షిణదేశమున జయించి "దక్షిణదేశము సూర్యుఁడు" అను నర్థమిచ్చు టెంకణాదిత్యబిరుదమును వహించుచుఁ గావేరీతీరమునఁగల యొరయూరు రాజధానిగా జాలఁగాలము దక్షిణదేశమును బరిపాలించినట్టు లైతిహ్యములు శాసనాద్యాధారములు గూడఁగలవు. కావున నొరయూరుపురాధిపత్యము టెంకణాదిత్యబిరుదము మన కవిరాజు కులక్రమాగతమర్యాదననుసరించి చెప్పికొనినవేగాని కుమారసంభవరచనాకాలమునాటి కాతఁడు దక్షిణదేశమున నొరయూరు పరిపాలించుచు నచ్చటనే గ్రంథమును రచించెననుటకు సాధకములు కాఁజాలవు. తండ్రి చోడబల్లి తెల్గుదేశమున బాకనాడు పరిపాలింపఁగా నన్నెచోడుఁడు తండ్రిరాజ్యమునుగాక దక్షిణదేశమును బాలించెననుట సంగతముకానేరదు. కావున నన్నెచోడుఁడు నాతనితండ్రి చోడబల్లియుఁ బాకనాడు పరిపాలించిన తెలుఁగుచోడుల సంతతివారనుట కెట్టి సంశయమును లేదు. ఈ తెలుఁగుచోడుల శాసనములు చాల దొరకినవి. వానినిబట్టి చూడఁగా బల్లిచోడుఁడు చోడబల్లి నన్నెచోడుఁడు నను పేరులుగలవారు వేర్వేఱుకాలములలోఁ బలువురున్నట్లు తెలియుచున్నది. ఇందుచే నీ శాసనములుకూడ మన నన్నెచో

డతని కాలమును నిర్ణయించుటకు సాధనములు కాఁజాలకున్నవి. శ్రీసతి భార్యగా, నన్నెచోడుఁడు కుమారుండుగా నున్న చోడబల్లినిగాని, శ్రీసతి చోడబల్లులు తల్లిదండ్రులుగానున్న నన్నెచోడునిగాని పేర్కొను శాసనము లింతదనుక లభింపలేదు. నన్నెచోడుఁడు తన కావ్యమును దన గురుఁడయిన జంగమమల్లికార్జునయోగి కంకితమొనర్చి గ్రంథమందంతట నాతనియెడ ననన్యసామాన్యమగు భక్తిప్రపత్తిని బ్రదర్శించినాఁడు. గ్రంథావతారికయందును, అంకితాంకపద్యములందును నాతనికిఁ గూర్చిన విశేషణములఁబట్టి యీ జంగమమల్లికార్జునుఁడు బ్రహ్మచారియనియు, బ్రహ్మర్షియనియు, శమదమనియమాన్వితుఁడగు పరమతపస్సంపన్నుఁడనియు వ్యక్తమగును. ‘కమలభవకులతిలకేత్యాది’ విశేషణములుగూడ నెడనెడ నాతని కుపయుక్తములయినవి. కాని యాతనికాలమైనను నిస్సంశయముగ నిర్ణయించుట కుపకరించు వర్ణన లందేమియుఁ గానరావు. జంగమశబ్దము కులవాచకముగఁ గాక ప్రాచీనవాఙ్మయమున, చరలింగ (జీవిరూపమునఁ జరించు శివుఁడు=శివభక్తుఁడు) వాచకముగ వాడఁబడినట్లు కానవచ్చును. శబ్దమందలి వ్యుత్పత్త్యర్థముగూడ దానినే సూచించును. “జం భృశం గచ్ఛతీతి జంగమః” అని మల్లినాథుఁడు. మల్లికార్జున గురునకు జంగమోపపదమును జేర్చుటలో నన్నెచోడుని భావమిట్టిదే యని యీ క్రిందివచనములవలనఁ దెలియనగును.

“సర్వజ్ఞ జంగమలింగంబగు మల్లికార్జున సదాకల్యాణుఁగీర్తించెదఁ (ఆ 1 ప 15).

“కావునం బరమ శ్రీనగోత్తుంగ మణి శ్రీ సంగత మల్లికార్జున దేవతాకంబై జనంబులఁ బ్రత్యక్షుంబై ప్రవర్తిల్లుట జంగమమల్లికార్జునదేవుండై” (ఆ 1 ప 55).

“మనుజాకారమహేశునకు” (ఆ 1 ప 66) కుమారసంభవమునందలి పద్యములఁ బట్టి నన్నెచోడుఁడు నాతనిగురుఁడు మల్లికార్జునుఁడు పాశుపత మతప్రవిష్టులని తలంచుట కనేకావకాశము లున్నవి. లకులీశ

ము, కాలాముఖము మున్నగునవి పాశుపతములోని యవాంతరభేదవ
లు. మహావ్రతులనికూడఁ గాలాముఖులకు వ్యవహారముగలదు. సుర
కుంభస్థాపన, మండలార్చనాదులు కాలాముఖాచారాంగములుగఁగా
వచ్చును. ఈ క్రిందియుదాహరణములఁ దిలకించునది.

మ. హా!కంకాలము చేతిముద్ర దివిజేంద్రాస్థుల్ సుభూషావళుల్
గరళం బభ్యవహార మంతకతనుత్సారంబు మైపూఁత పం
కరుహాసీను శిరఃకపాల మురుభిక్షాపాత్రగా విశ్వసం
హరు వర్తించు మహావ్రతోపహతి సేయంబూన నీప్రాప్తియే.

వ. అంత నంద కొండఱు మధుపానగోష్ఠికిం జొచ్చి మండలార్చన దీర్చి
మూలజమ్మృత జగరుడమధువిష్ఠకుసుమవికారంబులగు సుగంధాసవం
బులు కనకమణిమయానేక కనకచషకాదుల న్నించి హర్షించి—ఆ
వ 32౦).

క్రీస్తుశకము పది పదునొకండు శతాబ్దు లందాంధ్రదేశమునఁ బాశుపత
మతాచార్యులు, కాలాముఖాచార్యులు తూర్పుచాళుక్యరాజులకుఁ ద
లుఁగుచోడరాజులకు గురువులుగా నుండి పాశుపతమతవ్యాప్తి నొనర్చు
చుండి రనుటకు శాసనాద్యాధారములు గలవు. తూర్పుచాళుక్యరాజు
రెండవ అమ్మరాజు (క్రీ. శ 945-970) రాజ్యకాలమున వెలసిన తాడి
కొండశాసనము చూచునది (భారతి. సం 15 సం. 8) కాలాముఖాచార్యు
లలో సుప్రసిద్ధుఁడు తపోరాశి శిష్యుఁడునగు మల్లికార్జునయోగి దక్షిణా
దేశమునఁ గాలాముఖమతస్థాపన మొనర్చి, క్రీ. శ. 950 ప్రాంతమున
నుండిన విక్రమకేసరియను చోడరాజుచేఁ బూజింపఁ బడినట్లు కొడుంబా
లూరు శాసనమువలనఁ దెలియుచున్నది. ఈతఁడే కుమారసంభవ కృతి
పతియని శ్రీరామకృష్ణకవిగారు తలంచిరి. నన్నెచోడుఁడుకూడ నీకాలము
వాఁడని బలవత్ప్రమాణములచే నిర్ణయమయినప్పుడే యీయూహ చాల
సంగతముగా నుండునుగాని యట్టి యాధారములు లేనప్పు డది యిదమిత్థ
మని నిర్ణయింపరాదని నాయభిప్రాయము. మల్లికార్జునునికాలాముఖ

మతము మొదట దక్షిణదేశమున స్థాపితమయ్యెను దరువాత నది వనవాసిదేశమందలి బలిగ్రామమునకుఁ దరలింపఁ బడినట్లును, అలంపురి, శ్రీశైలము మున్నగు తావులందుఁ గూడఁ దచ్ఛాఖామఠములు నెలకొనినట్లును శ్రీరామకృష్ణకవిగారే వ్రాయుచున్నారు.

కాకతీయ గణపతి చక్రవర్తికి సామంతుఁడుగానుండిన రెండవమల్లిదేవచోడుఁడు క్రీ. శ. 1260 ప్రాంతమున వెలయించిన పెదచెఱుకూరు శాసనమునుబట్టి యాతని పూర్వులలో నాతనికాఱవతరమువాఁడగు నన్నెచోడుఁ డొకఁ డుండినట్లును, ఆనన్నెచోడుని తండ్రి చోడబల్లియనియుఁ దెలియుచున్నది. ఈశాసనమునుబట్టి యందుఁ బేర్కొనఁబడిన చోడబల్లి నన్నెచోడులు క్రీ. శ. 1120-1140 ప్రాంతమువారగుదురు. మఱియు క్రీ. శ. 1115 సంవత్సరమునఁ గామచోడుని పుత్రులు కన్నరచోడుఁడు చోడబల్లియను సోదరులు వెలయించిన కొప్పవరశాసనమునుబట్టి పాలూరునివాసియు, కాలాముఖవ్రతస్థుఁడునగు నొక మల్లికార్జునయోగి వారిచే సంభావితుఁ డయినట్లు కానవచ్చుచున్నది. ఉపలబ్ధములయిన చోడశాసనములలో నివియే నన్నెచోడుని కాలనిర్ణయమునకుఁ గొంత సంగతములుగానుండుటచే రెండవమల్లిదేవచోడున కాఱవతరమువాఁడగు నన్నెచోడుఁడే కుమారసంభవకర్తయై యుండుననియు, కొప్పవరశాసనమున నుదాహృతుఁడయిన మల్లికార్జునుఁడే తత్కృతిపతియగు జంగమమల్లికార్జునుఁడై యుండుననియుఁ బలువు రిప్పుడు తలంచుచున్నారు. * కుమారసంభవకృతిపతి యీమల్లికార్జునయోగులలో నెవ్వఁడయినను నాతఁడుతప్పక నన్నెచోడుని సమకాలికుఁడేయని తలంప నవసరము లేదని నాయభిప్రాయము. అట్లే నిర్ణయింపవలెననుటకుఁ దగినన్ని యవకాశములు గ్రంథమునఁ గానరావు. నన్నెచోడుఁడు తరువాతి కాలమువాఁడయినను సుప్రఖ్యాతుఁడు మొదటికాలాముఖాచార్యుఁడునగు క్రీ. శ.

* ఇందుఁ గూర్చిన చర్చలకయి ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక సంపుటము 14 సంచికలు 1,2 చూచునది.

950 ప్రాంతపు మల్లికార్జునునకే యాతనియందలి భక్తిగౌరవములచేఁద
గ్రంథ మంకితమిచ్చియుండునని తలంచుటలో నసంగతమేమియు నుండ
రాదు. అద్వైతమతస్థు లెవరైన నేఁడొకగ్రంథమును వ్రాసి యాదిశంక
రునందలి భక్తిచే దాని నాతని కంకిత మీయరాదా! పాల్కురికి సోమ
నాథుఁడు బసవేశ్వరునకు సమకాలీనుఁడు గాకున్నను నాతనియం
దలి భక్తిపారవశ్యముచేఁ దనపండితారాధ్యచరిత్రము నాతని కంకితమి
చ్చి యుండెను గదా! నన్నెచోడుఁడు మల్లికార్జును నెడ నుపయో
గించిన "ఆదిమునీశ్వరుఁడు" (ఆ 2 ప 241) మున్నగువిశేషణములు పై
యభిప్రాయమునకు సాధకములుగాకపోవు. శ్రీవంగూరి సుబ్బారావు
గారు తమశతకకవులచరిత్రలోఁ బసవేశ్వరునకు సమకాలికుఁడగు మల్లి
కార్జునపండితారాధ్యుఁడే యీజంగమమల్లికార్జునుఁడు కాఁగూడదా
యని శంకించిరి. ఇది కేవల మసంగతము. మల్లికార్జునపండితుఁడు గృహ
స్థుఁడు. వీరశైవమతప్రవిష్టుఁడు. నన్నెచోడునిగురువు బ్రహ్మచారి యని
యాతని వర్ణనలవలన విస్పష్టమగును. వానిలో మల్లికార్జునపండితున
కుఁ దగిలి వచ్చున వేమియుఁ గానరావు. నన్నెచోడుఁడు నాతనిగురువు
కాలాముఖశైవులనుటయే సత్యసమ్మతము.

పూర్వోక్తకారణములచే నిర్బాధకముగ నిస్సంశయముగ నన్నె
చోడునికాలము నిర్ణయింపఁ దగిన బలవత్ప్రమాణములు లభింపనప్పుడు
గ్రంథమందలి యాంతరంగిక సాక్ష్యమునుబట్టియే దానిని నిర్ణయింపఁ
జూచుట సరియగు మార్గము గాకపోదు. నన్నెచోడుఁడు తన కావ్య
మున సంస్కృతకవులలో వాల్మీకి, వ్యాసుఁడు, కాళిదాసు, ఉద్భటుఁడు,
భారవి, బాణుఁడు అను నార్వురనుమాత్రమే పేర్కొనెను. వ్యాసవాల్మీ
కులు చాలఁ బూర్వకాలమువారు. కాళిదాసునికాలము క్రీ॥ పూర్వము
56, క్రీ॥ శ॥ 600 మధ్య నూఁగులాడుచున్నది. ఉద్భటుఁడు క్రీ॥ శ॥
780-820 ప్రాంతమునఁ గాశ్మీరదేశము నేలిన జయాపీడుని యాస్థానకవి.
భారవి క్రీ॥ శ॥ 550-620 ప్రాంతమువాఁడని చరిత్రజ్ఞుల యభిప్రాయము.

బాణుఁడు క్రీ॥ శ॥ 650 ప్రాంతమునఁ గన్యాకుబ్జమును పాలించిన హర్షవర్ధనుని యాస్థానకవి. వీనినిబట్టి నన్నెచోడుఁడు క్రీ॥ శ॥ తొమ్మిదవశతాబ్దికిఁ దరువాతివాఁడని చెప్పుట కెట్టియాటంకమును లేదు. ఇఁక దేశికవులలో నన్నెచోడుఁ డుదాహరించినవారుగాని, లక్షణకవులుతప్ప నాతనిని పేర్కొనినవారుగాని కానరారని మొదటనే మనవిచేసితిని. కాని గ్రంథావతారికలో,

క. మునుమార్గకవిత లోకం
 బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
 గు నిలిపి రంధ్రవిషయమున
 జనసత్యాశ్రయుని దొట్టి చాళుక్యనృపుల్.

(తెనుంగు నిలిపి రంధ్రవిషయంబునఁ జనఁ జాళుక్యరాజు మొదలుఁగఁ బలువుర్ అను పాఠాంతరముగూడఁ గలదు) అను పద్యమును వ్రాసి యటుతరువాత నీ క్రిందిపద్యమును నన్నెచోడుఁడు లిఖించెను.

చ. సురవరులం గ్రమంబున వచోమణి సంహతిఁబూజచేసి మ
 ద్గురు చరణారవిందములకున్ దగ సమ్మతిఁజేసి కొల్చి వి
 స్తరమతులం బురాణకవి సంఘము నుత్తమమార్గ సత్కవీ
 శ్వరులను దేశిసత్కవుల సంస్తుతిచేసి మనోముదంబునన్.

ఈ రెండుపద్యములకు నడుమ మఱికొన్ని పద్యము లుండియుండుననియు వానిలో నన్నెచోడుఁడు దేశికవులఁ గొందఱ నుదాహరించియుండునని యుఁ గొందఱు తలంచుచున్నారు. కాని దొరకిన వ్రాతప్రతిలో నట్టి పద్యము లేవియుఁ గానవచ్చుట లేదు. పయిపద్యమునఁ బేర్కొనఁబడిన చాళుక్యరా జాంధ్రమహాభారతమును నన్నయభట్టుచే రచియింపించి కృతినందిన రాజరాజనరేంద్రుఁడనియే పలువురు పండితు లభిప్రాయపడుచున్నారు. ప్రత్యక్షప్రమాణముగఁ గానవచ్చు నన్నయ భారతమును బట్టియు దేశమునఁ జిరకాలమునుండియు వచ్చుచున్న ప్రతీతినిబట్టియు నీ యభిప్రాయ మసంగతమనుటకు వీలులేదు. కాని నన్నెచోడుని

నన్నయ్యకంటెఁ బ్రాచీనుఁడో లేక తత్సమకాలీనుఁడో యని తల
నెంచు కొందఱికిందుకు విపరీతార్థమును దీయఁ బ్రయత్నించుచున్నా
దీనితరువాతిపద్యములోనున్న వరుసను దేశికవిస్తుతి కడపటనున్నది కా
న "మునుమార్గకవిత" యనుపద్యము దేశికవిస్తుతిపరముగానే గ్రహిం
వలెననియు, అందలి సత్యాశ్రయాదులగు చాళుక్యరాజులు దేశికవి
పోషకులుగఁ గాక దేశికవులుగనే గ్రహింపఁ దగుననియు శ్రీ దేవరప
వేంకటకృష్ణారెడ్డిగారు "నన్నెచోడ నన్నియభట్టులు సమకాలమువారు
(విభూతిపత్రిక సం 1 సం 2) అను వ్యాసమున వ్రాసియున్నారు.

సత్యాశ్రయుని దొట్టి చాళుక్యనృపులందఱును దేశికవులేనా
నన్నెచోడుఁడు దేశికవులనే పేర్కొన్నచో నంతఱను రాజకవుల
యుదాహరించెనా? "పుట్టించి" అనుప్రేరణక్రియకు రచించి యని
యర్థము చెప్పవలయునా? రాజరాజు మనుమలలో నొకఁడు వెలయిం
న శాసనము లోకదానిలో నాతఁ డొనరింపఁజేసిన మహాభారతకృతి
బ్రశంసించుటలో "ఆంధ్రీచకార" అను ప్రయోగమునుబట్టి మహాభా
తకర్త రాజరాజనరేంద్రుఁడేగాని నన్నయభట్టు కాదను వింతవాదముని
గొంతకాలముఱొకరు ప్రకటించిరి. కాని సహృదయులెవరు దానినంగీ
రింపలేదు. పయిసంగతులనెల్లఁ బర్యాలోచింప దేశికవితా ప్రాదుర్భా
మునకయి చాళుక్యరాజులొనర్చిన కృషిని బ్రశంసించుటకే పయిపద్యము
ద్దేశింపఁబడెననియు నటుతరువాత దేశికవులను వారినామములతోఁ బేర్కొ
నకున్నను నన్నెచోడుఁడు సాముదాయకదృష్టితో "దేశిసత్కవుల సంస్తు
చేసి" అని వ్రాసియుండుననియుఁ దలంచుటయే సంగతముగా నుండును
ఇంతకు నీకెంపుపద్యములనడుమ దేశికవులను గుఱించిన కొన్నిపద్యము
లుండియుండుననియు, అవిమనకుదొరకిన ప్రతిలో లోపించియుండుననియు
నాయనుమానము. ఒకటిరెండుపత్రికలు వెలసినను నిక్కముగాలోచిం
మనకీగ్రంథమునకు దొరకినది తంజాపూరు సరస్వతీమహాలునందలి వ్రా
ప్రతియే గదా?

గ్రంథావతారికలో "అన్యతారకవితతు లనాదరించి । వెలయ సత్కవి బుధగురుబలమువడసి । రయొనరదైవజ్ఞనల్లశుభోదయమున । దివ్య సుకృతిఁ బ్రతిష్ఠింతుఁ జిరముగాఁగ (ఆ 1 ప 34) అను పద్యమునుబట్టియు,కథామధ్యమునఁదారకాసురయుద్ధసందర్భముననున్న "తారకవిరచితకృతియుం దారకవిరచితవికృతియుఁ దానడఁగునదా । చారకవిబుధాళికి సువి । చారకవిబుధాధినాథు షణ్ముఖుఁ గనినఁ (ఆ 10 ప 518) అను పద్యమునుబట్టియు నన్నెచోడునకుఁబ్రత్యర్థి తారకుఁడను నొకఁడుండెనని యు నాతఁడే యిందుదాహృతుఁ డనియుఁ గొందఱుతలంచిరి. మఱి కొందఱు ప్రత్యర్థి జాను తెనుఁగురచనకుఁ బ్రతికూలుఁడగు నన్నయభట్టే యనియు, ప్రతారము=వంచనము దానినొనర్చువాఁడు తారకవియను నర్థముతో నన్నెచోడుఁ డాతనినే యుద్దేశించెననియు వ్రాయు సాహసమునకుఁ గూడఁగడంగిరి. పదియవయాశ్వాసమునందలి దారిద్ర్యవిద్రావణస్తవములోని శ్రీరామేశగవీశ్వరాను లెద నీ శ్రీపాదముల్ భక్తితో । నారాధించి సమస్త..."అనుపద్యమున "గవీశ్వర" శబ్దము ప్రమాదమున "కవీశ్వర" అని లిఖింపఁబడి ముద్రింపఁబడుటచే శ్రీరామేశకవియను నాతఁడుకూడ నన్నెచోడుని కాలమున నుండెనని కొందఱు తలంచిరి. ఇవి యన్నియు నసత్యూహలు. ఈయభిప్రాయములన్నిటికి శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు నన్నెచోడుఁడు తిక్కనకేతనాదులకుఁగూడఁ దరువాతివాఁడను నభిప్రాయముతోఁ బ్రకటించిన " A Critique on Nannechoda Deva's Kumarasambhavam " అను గ్రంథములోఁజక్కనిసమాధానములు వ్రాసియున్నారు. నన్నెచోడుని గ్రంథములో ననవసరశ్లేషలకు, గూఢభావములకుఁ దావులేదు. "సరళముగాఁగ భావములు..." అని గ్రంథావతారికలో ఘంటాపథముగ నాతఁడు చెప్పికొనిన పద్యమిందుకు నిదర్శనము. మనయూహలను బలపఱుచుటకు, సిద్ధాంతముల నిల్వరించుటకు గూఢత్వము నారోపించి యాతనిపదప్రయోగములకు విపరీతార్థములు చెప్పఁబూనుట యాతని కపచార మొనర్చుటయే యని నాయు

భిప్రాయము. పయిపద్యములలో అన్యతారకవితతులనఁగా శుభేతరస
గణములనియే సహజార్థము. ఇతరులను వంచించు కుకవిసమూహ
ను వ్యంగ్యార్థముగూడ గ్రహింపవచ్చును. రామకృష్ణకవిగారు సూచి
నట్లు వితతు లనుపాఠమును వికృతులుగా మార్పనక్కఱలేదు. మన
హాలకొలఁదికిఁ బాఠములనుగూడ మార్చివేయుటయా ? తారకవి
కృతియనుచో నక్షత్రములచేఁ గూర్పఁబడినకార్యము అనఁగా రాత్రి
నుటయే సహజార్థము. రెండవపాదములో "వికృతియు" అనుటకుఁ బొ
టున "సుకృతియు" అని లిఖింపఁబడి ముద్రింపఁబడినట్లు తోఁచుచున
సదాచారులయిన విబుధులకు (పండితులకు, దేవతలకు) సువిచారక
థాధినాథు (సూర్యుని) షణ్ముఖుఁ గనినంతనే చీకటితోఁగూడినరాత్రి
తారకాసురునిచేఁ గలిగినబాధయు నడఁగునని కదార్థము. శ్రీరామే
శ్వరాదులనుచో (శ్రీరామేశ=లక్ష్మీకాంతాప్రాణేశుఁడు=విష్ణువు; గవీశ
వాగీశ్వర=బ్రహ్మ) విష్ణువు బ్రహ్మ మొదలయినవారనియే యర్థము. ప
శ్వరునారాధించి సమస్తలోకపాలకత్వాది సంపద లందినది వారే
కవులెవరునుగారు. పయిపద్యములలో నన్నెచోడుఁడు మిత్రులను
శత్రులనుగాని తనసమకాలికకవుల నెవరిని సూచింపలేదనియే నానిశ్చి
భిప్రాయము.

శ్రీ దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారు నన్నెచోడుని గ్రంథమ
గూఢవస్తుమయకావ్యమనియెంచి గ్రంథరచనాకాలమును దనరాజ
నామమునుగూడ నాతఁడు కావ్యములో గూఢముగఁ జెప్పెనని
పూర్వోక్తవ్యాసములోఁ గొంత చిత్రప్రదర్శన మొనరించిరి. న
చోడుఁడు తనగ్రంథము గూఢవస్తుమయ కావ్యమని మెచ్చుటను
కొనలేదు. అది యట్టిదే యయినచో నింకను దనగూఢగాథనిద్రా
నుండి తెల్వినొందక లోకమున కందక పూర్తిగ నశించియేయుండునేమ
సంస్కృత కవులలో నుద్భటునిఁ బ్రశంసించు సందర్భమునఁ జె
"క్రమమున నుద్భటుఁడు కవి। త్వము వెలయఁ గుమారసంభవ

సాలంకారము గూఢవస్తుమయకా। వ్యముగా హరులీల చెప్పి హరుమె ప్పించెఁ" అను పద్యమును సరిగా నర్థము చేసికొనక, ఉద్భటుని కుమారసంభవమునకో హరలీలాస్తవకృతికో నన్నెచోడుఁ డుపయోగించిన గూఢవస్తుమయకావ్యవిశేషణమును శ్రీకృష్ణారెడ్డిగారు నన్నెచోడుని స్వంతగ్రంథమునకే యారోపించుట మిక్కిలి శోచనీయము. ఉద్భటుఁడు సంస్కృతమునఁ గావ్యాలంకారసంగ్రహమను నలంకారగ్రంథము రచించెను. అది ముద్రితమయినది. దానిలోని లక్షణములకు లక్ష్యములుగా నుండుటకయి కుమారసంభవకథలోని యేకదేశమగు పార్వతీపరిణయ సందర్భమందలి హరుని వటువేషధారణ లీలను గథావస్తువుగఁ గైకొని రమారమి నూఱు శ్లోకములను రచించినాఁడు. లక్ష్యలక్షణ శ్లోక సమన్వితముగనే యలంకారగ్రంథము కూర్పఁబడినది. లక్ష్యశ్లోకములలోఁ గథావస్తువుకూడ గూఢముగానున్నది. వీనిలోఁ జాలశ్లోకములను శ్రీ లక్ష్మీపతిశాస్త్రిగా రుదాహరించినారు. కాళిదాస కుమారసంభవ శ్లోకములవలెనే నన్నెచోడుఁ డుద్భటకావ్య శ్లోకములఁగూడ గొన్ని తనగ్రంథమున ననువదించినాఁడు. నన్నెచోడుఁడు పూర్వోక్త పద్యమునఁ బయివిషయములనే ప్రశంసించి యుద్భటుని కుమారసంభవైకదేశమునకు గూఢవస్తుమయకావ్యవిశేషణము నుద్దేశించెనని శ్రీలక్ష్మీపతి శాస్త్రిగారు తమయభిప్రాయమును బ్రకటించిరి. అది సరియనియే యంగీకరింపవచ్చును. కాని మల్లికార్జునపండితుని శివతత్త్వసారమందలి "క. హరలీలాస్తవరచనా। స్థిరనిరుపమభక్తిఁ దనదు దేహముతోడన్। సురుచిరవిమానమునఁ బ్రీ। పురమున కుద్భటుఁడు ప్రీతిఁబోవఁడె రుద్రా" అను పద్యమునుబట్టి యుద్భటుఁడు హరలీలాస్తవమను ప్రత్యేకకృతి గూడ నొకటి రచించినట్లు గోచరించును.

నన్నెచోడుని పద్యమందలి క్రమమునుబట్టి గూఢవస్తుమయకావ్యవిశేషణము హరలీలతో నన్వయించుట సమంజసముగాఁ గానవచ్చును. పయి కారణములచే నీవిశేషణము ఉద్భటుని కావ్యములలోఁ గుమార

సంభవమునకో, హారలీలకో చెల్లునుగాని నన్నెచోడుని గ్రంథమునకు గాదు. ఇఁక రెడ్డిగారి చిత్రప్రదర్శన మించుక పరామర్శింతము.

(1) తారకాసుర సంహారానంతరమున శివుఁడు కుమారస్వామి నానందముతోఁ గ్రుచ్చి యెత్తికొని లాలించుసందర్భమున,

గీ. "ద్వాదశార్ధార్ధనయను నాద్వాదశార్ధ
వదనుఁ డొగిఁబట్టి నిజభుజద్వాదశముచె
నుదయ దశశతకిరణుఁ డయ్యుదయనగముఁ
గిట్టి దశశతకరములఁ జుట్టినట్లు." (అ. 12 ప. 993)

మూఁడు కన్నులవానిని (శివుని), ఆఱు మోములవాఁడు (కుమారస్వామి) తన పదిరెండు చేతులతోడను, వేయికిరణములుగల యుదయభానుఁ డుదయాద్రిని దన వేయికరముల (కిరణముల)తోఁ బొదివినట్లు కౌఁగిలించెనని దీనియర్థము. అనుప్రాసమను శబ్దాలంకారము, ఉపమ యను నర్థాలంకారముతప్ప దీనిలో మఱే యలంకారములుగాని శ్లేషాదులుగాని లేవు. మొదటి రెండుపాదములలోని సంఖ్యలను గలిపి (3 + 6 + 12 = 21) దానిని మూఁడునాలుగు పాదములలోఁ గానవచ్చు వేయి (దశశత) యను సంఖ్యతో గుణించిన ఇరువదియొక్క వేయి యగును గాన నట్టిసంఖ్యగల గ్రామములను గలిగిన పాకనాటికిఁ దా నధిపతి యనియు నందలి యుదయనగము = ఉదయగిరి తన రాజధానియనియు నన్నెచోడుఁడు గూఢముగాఁ జెప్పెనని రెడ్డిగారి ప్రదర్శనము. గ్రంథాదిలోనే తన తండ్రి పాకనాటియం దిరువదియొక్క వేయిటి కధీశుఁడని తేటతెల్లముగఁ జెప్పిన నన్నెచోడునకు మరల నావిషయము చెప్పుటకీ డొంకతిరుగుడుమార్గమేల? రాజధాని గూడఁ జెప్పవలెనని తలంపే యాతనికిఁ గల్గినచోఁ బయిదానితోపాటు దానిని మొదటనే చెప్పియుండఁడా?

(2) (విష్ణుకాలనేముల యుద్ధవర్ణనాసందర్భము)

వ. కాలనేమి యిట్లు శతముఖదశశతకరపరిఘశోభితుండై యనేక విధ

యుద్ధ వర్షంబులు గురియుచుం దెరల నెత్తివచ్చుట గని శార్ఙ్గపాణియు
వానికిం బ్రతిఘటించి నిలిచిన (ఆ. 13 వ. 872)

(3) (షణ్ముఖతారకుల యుద్ధవర్ణనము)

చ. కరిశిరమాడ షణ్ముఖుఁడు గై పునఁ బ్రేయుచుఁ గుంభమౌక్తికో
త్కరమసిధారఁ బొల్పెసఁగఁ దారకు భంగముసూచి సవ్వ సం
గరజయకాంతకాంతరదకాంతియొ కాదని నాటుదీటి వి
స్ఫురదవదాతఖడ్గలతఁ బూఁచెనో నా జయచైత్రసంపదన్.

(ఆ. 12 ప. 961)

(4) (తారకాసురుఁడు యుద్ధమున నిహతుఁడైనపుడు)

వ. ఇట్లప్రతిహతశౌర్యుండును, ననివార్యవీర్యుండును నఖిలభువనభవ
నాధీశ్వరుండును, సకలజగద్భయదానియు నామరణాంతాపరిత్యక్తా
భిమానియు నగు తారకాసురు నామాక్షరంబులు సకలదిక్తట
శిలాపట్టంబుల శక్తిధరముఖవిజయప్రశస్తశాసనలిఖితాక్షరంబులయ్యె
నంత. (ఆ. 12 వ. 970

వీనిలోఁ గుమారసంభవరచనాపరిసమాప్తికాలమును నన్నెచోడుఁడ
గర్భితముగాఁ జెప్పినాఁడని శ్రీ రెడ్డిగారి యభిప్రాయము.

అవదాత, జయ, చైత్రశబ్దములలో సంవత్సర, మాస, పక్ష
తిథివారము లిమిడియున్నవఁట. జయసంవత్సర చైత్రమాసములో అవ
దాత (శుక్ల) పక్షములో జయతిథి (శుద్ధ తృతీయ) తోఁగూడిన జయ
(మంగళ)వారమునాఁడు గ్రంథసమాప్తి యయ్యెనఁట. పంచాంగము
గాలించినచో విక్రమశకము ప్రకారము పదునొకండువందల పదునొక
డవ సంవత్సరము (1111) జయసంవత్సర మగునఁట. దీనికిఁ దోడు
కయి 872 వచనములోని శతముఖదశ శతపదములను "గాఢవస్తుమ
కావ్యలక్షణాంగీకారముగ" శతముఖదశ + దశశత, అని విలిచికొ
యన్వయము చేసికొనవలెనఁట. అప్పుడు 110 + 1000 = 1110 సం
యేర్పడునఁట. ఇప్పటికిని సరిపోవని వ్యత్యాసము 1111 minus 11

స్వల్పమనగా నొక్క వత్సరమే కావున దానిని బరిహరించుకొనవలెనఁట. ఇట్లు తంటాలుపడి విక్రమశకగతవర్షము 1110 అగు జయసంవత్సర చైత్ర శుద్ధ తృతీయామంగళవారమునకు సరియగు క్రీ॥ శ॥ 15-3-1054 తేదిని కుమారసంభవరచనము పూర్తియయ్యెనని నన్నెచోడుఁడు వాచ్యముగాఁ జెప్పినట్లు తలంపవలెనఁట. పాఠకులు పయి వచనముల మధ్యనున్న వ్యవధిని నెడమును గమనింపవలెను. 872—961 మధ్య రమారమి నూఱుపద్యముల యెడమున్నను మన యూహల నిలువఁ బెట్టుటకయి ముడిపెట్టి యిచ్చవచ్చినట్లు విఱువవలసినదేనా? తెలుఁగు నాట శాలివాహనశకము పరంపరాగతముగ వ్యవహరింపఁబడుచుండ విక్రమశకము నేల యెరువు తెచ్చికొనవలెను? తారకాసురు నామాక్షరంబులు శక్తిధరముఖ విజయప్రశస్తిశాసనలిఖితాక్షరంబులైనది యనఁగా నేయుగమునందో యెప్పుడో జరగిన తారకాసురసంహారముకూడఁ బూర్వోక్తజయ చైత్రమునందే సమాప్తమయ్యెనని తలంపవలసినదేనా? తాముద్దేశించిన గూఢభావమే లేకున్నచో 872 వచనములో శతముఖ దశశత అనుచో "దశశత"కు మాఱుగా "సహస్ర" అనుట సరిపోవునప్పుడు "దశశత" యని నన్నెచోడుఁ డేల వ్రాసెనని శ్రీ రెడ్డిగారు పెద్ద యుపపత్తినిగూడఁ జూపిరి. నన్నెచోడుని రచనములలోని యనుప్రాసలుబ్ధత్వము వీరు గుర్తింపలేదు కాఁబోలు. అనుప్రాసకొఱకే యూతఁడు శతముఖ, దశశతశబ్దములఁ బ్రయోగించెనుగాని వేఱొక భావమునఁ గాదు. 961 పద్యమునకు షణ్ముఖుఁడు తారకాసురుని గజమును గుంభస్థలము వ్రక్కలగునట్లు బలంబుతోఁ దన ఖడ్గమున వ్రేయఁగా నందుండి యా ఖడ్గధారవెంబడి వెడలెడు ముత్తెముల మొత్తమా రాక్షసునిభంగపాటును జూచి నవ్వెడి సంగ్రామజయలక్ష్మీ మనోహరదంతకాంతియో లేక షణ్ముఖుని విజయమనెడి వసంతసంపద కలిమిచే నాతని ధవళఖడ్గలత పూఁచిన పూఁతయో యన మిగుల నొప్పారెనని సహజార్థము. ఇందెట్టి గూఢతకును నవకాశము లేదు. ఇందలి జయచైత్రశబ్దముల నూత

గాఁగోని గ్రంథమున మతాచ్చటనో యున్న శతముఃఖదశశతశబ్దములతో వానికి సంబంధము ముడిపెట్టి శ్రీ రెడ్డిగా రాకాశహర్మ్యము నిర్మింపఁ బూనుట యాశ్చర్యము. ఇట్లే పూనుకొన్నచో నిచ్చవచ్చినట్లు లేగ్రంథమును గూర్చియైనను నెట్టి సిద్ధాంతములనైనఁ జేయవచ్చును. ఇట్టి వినోదపద్ధతులు చరిత్రకారుల సూటిదారు లెన్నఁటికిని గానేరవు. ఆముష్మికదృష్ట్యైకపరులగు పూర్వకవులకుఁ జారిత్రక దృష్టిచాలఁ దక్కువ. నన్నెచోడునకు గ్రంథరచనాకాలమును దనరాజధానిని బేర్కొనవలెననెడి తలంపే కల్గినచో వానినాతఁడు సహజ సరళ సక్రమమార్గములనే చెప్పియుండును. గూఢత్వము నెడనే యాతఁడు దృష్టిఁబఱపినచోఁదలిదండ్రుల నామములను స్వనామమునుగూడ నిగూఢములే చేసియుండును. గురునిఁగూర్చి యన్ని విశేషవర్ణనము లొనర్పకయే యుండును. చక్రబంధాది పద్యములలోనే యెట్టి గోపనము చేయనివాఁడు కథాసందర్భప్రయుక్తములగు గ్రంథమధ్యస్థసాధారణపద్యగద్యములలో నసంగతములగు నిట్టి గూఢభావముల నిమిడ్చియుంచెనని తలంచుట కెట్టి యవకాశమును లేదు.

ఇఁక నన్నెచోడుని గ్రంథమునఁ గానవచ్చు ప్రాచీనశబ్దములను బట్టియే కేవలమతఁడు నన్నయకంటెఁ బూర్వుఁడని చెప్పరాదని నా యభిప్రాయము. లోకోభిన్నరుచిః. పలువుర దృష్టి పలువిధములుగా నుండును. కొందఱకు వాడుకనుండి సన్నగిల్లిన ప్రాఁతమాటలపయి రోఁత జనింపక వానిపయినే యెక్కువ మక్కువ యుండవచ్చును. అట్టిఁడు తొట్టి, నెట్టన, పొంబి మున్నగు ప్రాచీనరూపములను నిప్పుడుగూడఁ దమ గ్రంథములలో నుపయోగించువారు లేకపోలేదు. కావున నన్నెచోడుఁడు ప్రాఁతపడ్డమాటల నెక్కువగ నుపయోగించినచో నది యాతని కందుపయి గల మక్కువనే సూచించును. నన్నెచోడునిఁగూర్చి కాకపోయినను నిట్టివారిని గొందఱఁగూర్చియే కాఁబోలుఁ దిక్కన నిర్వచనోత్తరరామాయణములో "పలుకులపొందులేక రసభంగముసేయుచుఁ

ప్రాఁతవడ్డ మాటలఁ దమ నేర్పుసూపుచు..." అని వ్రాసియున్నాఁడు. పాల్కురికిసోమనాథుని గ్రంథములందును, నన్నయ తిక్కనల భారతమునందునుగూడ వెదకిచూచిన నిట్టి శబ్దములు పరశ్శతములుగ లభింపఁగలవు.

నన్నయ భారతమును, నన్నెచోడుని కుమారసంభవమును సవిమర్శముగఁ దిలకించిన రెంటికిని గల వైలక్షణ్యము గోచరింపక పోదు. శైలిలోనే రెంటికిని భేదము గలదు. మొదటిది పురాణశైలిలోను, రెండవది కావ్యప్రబంధశైలిలోను నున్నవి. గర్భబంధకవిత్వములుగూడ నన్నెచోడుని గ్రంథమునఁ బ్రదర్శితములయినవి. నన్నయకాలమునాఁటికిఁ దెలుఁగురచనలలోఁ బ్రబంధశైలీవాసనలు నెలకొనినట్లు కానరాదు. నన్నయ భారతమును మన కుపలబ్ధములయిన తత్పూర్వశాసనములను దిలకించినచో సీసపద్యరచనమున నప్పటికొకవిధమయిన యతినియమములున్నట్లు కానవచ్చును. తనకాలమునాఁటి కాచరణములలోనున్న యా నియమములను నన్నయ తన సీసపద్యచరణములలో లెస్సగాఁ బాటించుటయేగాక మఱికొన్ని విశేషనియమములనుగూడఁ బ్రదర్శించినాఁడు. నన్నెచోడుని సీసములలోఁగాని నన్నయతరువాత బయలుదేఱిన మఱియే యితరకవుల సీసములలోఁగాని యిట్టి నియమములు కానరావు. మఱియు నన్నయకాలమునాఁటికి సీసపద్యపాదము లెచ్చటికచ్చటికిఁ దెగిపోవునట్లురచించు నాచారమంతగాఁ బ్రచారమందున్నట్లు కానరాదు. ఈ సంస్కారము తరువాతఁదరువాతఁ గ్రమక్రమముగ నేర్పడి వెలుఁగు నొందినది. తిక్కనకాలమునాఁటికిఁగూడ నది సంపూర్ణసౌష్ఠవము నందలేదు. పాల్కురికిసోమనాథుని యనుభవసారచతుర్వేదసారములలో నిట్టి సంస్కారము ప్రారంభమై తరువాతివారి కది మార్గదర్శకమైనది. ఇట్టి సంస్కారము నన్నెచోడుని సీసములలోఁగూడఁ జాలవఱకుఁ గాననగును. నన్నయకాలమునాఁటికి గ్రంథారంభము సంస్కృతశ్లోకముతోఁ బ్రారంభించు నాచారమున్నట్లు కాననగును. నిర్వచనోత్తరరామాయణములోఁ దిక్కనగూడఁ దానిని బాటించెను. కాని తరువాత గ్రంథాదినుండిగా

చతుర్థపర్వముతోఁ బ్రారంభించి రచించిన భారతములో దానిని మాని వేసెను. కాని తిక్కనకుఁ బూర్వుఁడయిన పాల్కురికి సోమనాథుఁడే యీ మార్గమును బరిహరించెను. అతని యనుభవసారగ్రంథారంభము తెలుఁగుపద్యముతోనే యున్నది. నన్నెచోడుని కావ్యముకూడ నిట్లే యున్నది. కావున స్థూలదృష్టిని జూచువారికిఁగూడఁ బయికారణములఁ బట్టి నన్నయ ప్రాచీనత, నన్నెచోడుని యర్వాచీనత గోచరింపకపోవని నా యభిప్రాయము. షష్ఠ్యంతరచనమును మొదటఁ దిక్కనయే ప్రారంభించెననియు నన్నెచోడుని గ్రంథములోఁగూడ నిట్టి రచనముండుట కూడ నాతఁడు తిక్కనకుఁ దరువాతివాఁడనుటకు నిదర్శనమని శ్రీలక్ష్మీపతి శాస్త్రిగారు వ్రాసినారు. కాని యిదియొక గొప్పసంగతికాదు. తిక్కనకుఁ బూర్వము వెలసిన కొన్ని శాసనములలోని పద్యములలో షష్ఠ్యంతములుండుట శాస్త్రిగారే యంగీకరించిరి.

ఇఁక ననుకరణములుగూడఁ గవుల కాలనిర్ణయమునకుఁ జాలవఱకు సాయముకాకపోవు. కాళిదాసోద్భటుల కుమారసంభవములను నన్నెచోడుఁడు పలుతావుల ననుసరించినాఁడని మొదటనే వ్రాసితిని. వారి నాతఁడు పేర్కొనుటవలనఁగూడఁ దద్గ్రంథముల నాతఁడు చదివి యనుకరించినాఁడనుట విస్పష్టము. కాళిదాసుని కుమారసంభవములో మొదటి యెనిమిదిసర్గలుమాత్రమే కాళిదాసరచితములను వాదము చాలఁ గాలమునుండి మన దేశమునఁ గలదు. ఎనిమిదవ సర్గముతోనే కుమారోదయము పూర్తియైనది. తరువాతఁ దారకాసురవధాంతము వఱకుఁ గల కథకూడఁ గాళిదాసరచితమేయనినచోఁ గుమారసంభవమను నామము కావ్యమున కుచితముగా నుండదని కొందఱి యాక్షేపము. అదియొక గొప్ప విషయముకాదు. అట్లే యయినచో నది మన నన్నెచోడుని గ్రంథమునకుఁగూడ వర్తించును. కాని సంస్కృతకుమారసంభవము మొత్తము గ్రంథము కాళిదాసుపేరనే యున్నను దొమ్మిదవ సర్గ మొదలు చివరఁ బదునేడవసర్గవఱకుఁ గల కావ్యశైలికిని మొదటి

యెనిమిది సర్గలలోని శైలికిని భేదమున్నదనియు నీ తరువాతిభాగముల
మహారాష్ట్రదేశమందు వాడుకలోనుండు కొన్నిరూపములు కానవచ
టచే బదిరెండవ శతాబ్ది ప్రాంతమున మహారాష్ట్రదేశస్థుఁ డెవఁడో క
దాసుపేరట నీ కథాభాగమును వ్రాసియుండుననియుఁ గొందఱు త
చుచున్నారు. నన్నెచోడుని గ్రంథమున సంస్కృతకుమారసంభవమంద
యీ తరువాతిభాగములోని కొన్ని శ్లోకములకుఁగూడ ననుకరణ
లున్నవనియు నిందువలనఁగూడ నాతఁడు పదిరెండవశతాబ్దికిఁ దరువ
వాఁడని యేర్పడుననియు శ్రీ శాస్త్రిగారు వ్రాసినారు. క్రీ॥ శ॥ 13,
శతాబ్దులందుండిన సుప్రసిద్ధ సంస్కృతకావ్యవ్యాఖ్యాతలు అరుణగిరి
థుఁడు, మల్లినాథుఁడు పూర్వోక్తములయిన 9-17 సర్గలకు వ్యాఖ
మొనర్పలేదనియు, అరుణగిరినాథుఁడు కుమారసంభవనామసామ
స్యమును గూర్చి కూడఁ గొంతచర్చయొనర్చెననియు నిందుచే నీగ్ర
భాగము పదుమూఁడవశతాబ్దికిఁ బూర్వము రచింపఁబడలేదనియు, లే
దక్షిణహిందూస్థానమునఁ బ్రచారమునొందలేదనియుఁ దలంపవచ్చు
కూడ శ్రీశాస్త్రిగారభిప్రాయపడిరి. తరువాతికథతోనున్న గ్రంథభాగ
ప్పటికిలేకున్నచోనరుణగిరినాథునకు గ్రంథనామకరణమునుగూర్చినచ
ర్చొనర్చుటకుఁ దగినకారణమే కానరాదు. ఆగ్రంథభాగము రచితమయ
నప్పటికి మనదేశమునఁ బ్రచారమొందకపోవుటచేతనే యీవ్యాఖ్యాత
దానికి వ్యాఖ్యానమొనర్పలేదని తలఁచినచో నది శాస్త్రిగారి సిద్ధాంత
నకు బాధకమే యగును. అట్టిసందర్భమునఁ బదునాల్గవ శతాబ్దివాఁ
శాస్త్రిగారుతలఁచు నన్నెచోడుఁడు మాత్రమాగ్రంథభాగమును జూ
యందలిశ్లోకముల నెట్లనుకరింపఁ గలఁడు? కావుననీగ్రంథభాగమప్పు
కేయుండి కాళిదాసీయముకాదను తలంపుతోనే వ్యాఖ్యయొనర్పకవి
వఁబడెనని తలఁచుటయే సమంజసముగా నుండును. ఇంతకు నీగ్రంథ
గస్థ శ్లోకానుకరణము చాలస్వల్పముగా నున్నదని శాస్త్రిగారే య
గీకరించిరి. ఆగ్రంథభాగరచనాకాలమే నిర్వివాదముగ నిర్ణీతముకాన

డు దీనినిబట్టి నన్నెచోడుని కాలనిర్ణయమొనర్పఁబూనుట సరియగుమార్గముకాదు. ఇఁకనాంధ్రకావ్యములందలి యనుకరణములఁ గూర్చి విచారింతము. కీ. శే. శ్రీదేవరాజ సుధీమణిగారు "భారతకవులు—నన్నెచోడుఁడు" అను *వ్యాసమున నన్నయతిక్కనల భారతముతో నన్నెచోడుని కావ్యమునుబోల్చిచూచి దొరకినశాసనసామగ్రినిబట్టి నన్నెచోడుఁడు నన్నయతిక్కనలమధ్యకాలమున నుండియుండునని యంగీకరించుచుఁగవితాపరిపాకమునఁ దిక్కనకంటె మెఱుంగులుచూపియుంటఁ దిక్కనకుఁ దరువాతివాఁడుకూడ నగునేమో యను ననుమానమును సూచించిరి.

దీనినూఁతగాఁగొని శ్రీలక్ష్మీపతిశాస్త్రిగారు తిక్కనభారతముయొ ద్రోణకర్ణపర్వములందలి కొన్నియుద్ధవర్ణనపద్యములను జూచియేనన్నెచోడుఁడు తనయుద్ధవర్ణనముల రచించెనని యుక్తిసహాముగ నిరూపించిరి. మఱియుఁ దిక్కనకంకితమీయఁబడిన కేతనదశకుమారచరిత్ర మందలి కొన్నిపద్యములఁబట్టి కేతననుగూడ నన్నెచోడుఁ డనుకరించెనని వారు లిఖించిరి. నన్నయపద్యముల నన్నెచోడుఁ డనుకరించెననుటకుఁ గూడవీరు కొన్నియుదాహరణములనొసంగిరి. ఈయనుకరణములఁబట్టి యెవరినెవరనుకరించిరో యిదమిత్థమని నిరూపించుట కొంతవఱకుఁ గష్టసాధ్యమే. ఉదాహృతపద్యములకయి వారిగ్రంథమునుజూచునది. తిక్కనపద్యములు కొంతవఱకు మూలానుకరణములయిన సంస్కృతశ్లోకాంధ్రీకరణములవుటచేతను, నన్నెచోడుని పద్యములంతకన్న స్వతంత్రరచనములవుటవలనను దిక్కనపద్యములే నన్నెచోడుని పద్యములకు మాతృకలను నభిప్రాయము సమంజసమేయగును. కాని యీసందర్భమునఁ దమసిద్ధాంతమునకు బాధకమయిన యొక ముఖ్యవిషయమును శాస్త్రిగారు విమర్శింపక విస్మరించుట శోచనీయము. నన్నెచోడుని కుమారసంభవకళావిలాసములనుండి పద్యముల నుదాహరించిన లక్షణగ్రంథములలో అథర్వణచ్ఛందము ప్రాచీనతమమని శ్రీరామకృష్ణకవిగారు తమపీఠికలో వ్రాసియున్నారు.

* (ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక సం 7 సంచిక 1)

నన్నెచోడుని మరణమునుదెలుపు "మగణమ్ము గదియ రగణము" అని పద్యముకూడ సందులోనిదనియే వారువ్రాసిరి.

నన్నెచోడుని కాలమువలెనే యథర్వణుని కాలముగూడ నిర్వివాదముగ నిర్ధరింపఁబడకుండుట శోచనీయము. అథర్వణచ్ఛందము నేఁటివఱకముద్రితమే. ఇదిగాక యథర్వణునిపేర భారతము, త్రిలింగశబ్దానుశాసనము, వికృతివివేకమను నామాంతరముగల యథర్వణకారికావళియను గ్రంథములు వినవచ్చుచున్నవి. వీనిలోఁగడపటిదిమాత్రమే ముద్రితమయినది. అదిచాలనూతనమని, అప్పకవికి సమకాలీనుఁడయి క్రీ. శ. 1700 ప్రాంతమున వెలసిన ప్రభంజనము అహోబలపతి (గాలినరసయ్య) యే వానినివ్రాసి యథర్వణునిపేరు వాని కారోపించెనని పలువురుపండితుల యభిప్రాయము. అథర్వణనామమే కల్పితమని కొందఱతలంపు. ఏదియెట్లున్నను మొదటికే మోసము తెచ్చుట తగినపనికాదు. అథర్వణచ్ఛందము తరువాతి లక్షణగ్రంథములు గొన్నిటిలో నుదాహృతమయినది. పెదపాటి జగన్నాథకవి ప్రబంధరత్నాకరములో నన్నెచోడునిపద్యములు, అథర్వణభారతపద్యములుగూడ నుదాహృతములయినవి. అథర్వణభారతము తిక్కనభారతముకంటెఁ బూర్వపుదని కొందఱయభిప్రాయము. కావున అథర్వణచ్ఛందములో నన్నెచోడునిపద్యము లుదాహృతములయినమాట వాస్తవమే యయినచో, అథర్వణునికాలమును నిశ్చయించి యాతఁడు తిక్కనకుఁ దరువాతివాఁడని నిరూపించిననేగాని శ్రీలక్ష్మీపతిశాస్త్రిగారి సిద్ధాంతము నిలువనేరదు. ప్రాచ్యలిఖితపుస్తకాలయములో నథర్వణచ్ఛంద ప్రతులున్నచో వానినిబరిశోధించి శాస్త్రిగారిందుఁగూర్చి చర్చింతురుగాక. చిత్రకవి పెద్దనకూడఁ దన లక్షణసారసంగ్రహము లో నన్నెచోడుని పద్యముల నుదాహరించెనని శ్రీరామకృష్ణకవిగారు వ్రాసినారు. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలో లక్షణసారసంగ్రహము ముద్రితమగుచున్నది. పరిషత్తువారికొకప్రతియే యీగ్రంథమునకులభించిన ది. పెద్దన తాను జెప్పిన లక్షణములకు లక్ష్యములుగా స్వంతపద

ములనే హనుమదంకితములుగా రచించి యుదాహరించినాడు. నన్నెచోడుని గ్రంథమునుండిగాని మఱి యేయితరకావ్యములనుండి గాని పద్యములేమియు నాతఁడు గయికొనలేదు. కావున శ్రీరామకృష్ణ కవిగారు మఱియొకలక్షణగ్రంథము దేనినయినఁ బేర్కొనుటకు మాఱు పెద్దనలక్షణసారసంగ్రహమని పొరపాటునవ్రాసిరా యనుట విచారణీయము. అథర్వణచ్ఛందమునుగూడ వీరు సరిగాఁ బరిశోధించిరో లేదో? పాల్కురికి సోమనాథుఁడు నన్నయతిక్కనలకు మధ్యకాలమున క్రీ॥ శ॥ 1160-1240 మధ్య జీవించియుండెనని యస్మదాదులమొనర్చిన కాల నిర్ణయమును పలువురిప్పుడు నిర్వివాదముగ నంగీకరించుచున్నారు. అనుకరణములనే చూచినచో సోమనాథునిపండితారాధ్యచరిత్రమునం దును,నన్నెచోడుని కుమారసంభవమునందును సన్నిహితసాదృశ్యములు గల సంవిధానములు చాలవఱకుఁ గాననగును. శ్రీ లక్ష్మీపతిశాస్త్రిగారు తిక్కన కేతనాదులగ్రంథములనుండిచూపిన యనుకరణము లింత సాదృశ్య ముగలవికావు. సోమనాథ నన్నెచోడుల కావ్యములలోఁ గృత్యవతరణిక యందు గద్యయందుఁగూడ ననుకరణములే. ఇరువురును శివకవులు. ఒకరి గ్రంథమును రెండవవారుచూచి యనుకరించిరనుట నిర్వివాదము. ఈ క్రిందిసంవిధానములఁ జూడుఁడు. సోమనాథునికావ్యములు భక్త్యావేశ ముతో రచించిన స్వతంత్రగ్రంథములు-అవి వేనికి నాంధ్రీకరణములు గాని యనువాదములుగాని కావు. మహావేగముతో హిమవద్భూధరాగ్రముల నుండి దుముకివచ్చు గంగాప్రవాహముంబోలు నీమహామహుని సహజమహితవాక్ప్రపూరమున కితరకావ్యానుకరణములకుఁజోటు ప్రసక్తియేకలుగనేరదని కొందఱు విజ్ఞులయభిప్రాయము. ఇత్యాదికారణ ములచేతను, సోముని ద్విపదపంక్తులనే సులువుగాఁ బద్యములోఁ బెట్టి నన్నెచోడుఁడు "నేలయునింగియు"నను పద్యమును వ్రాసియుండునని తోఁ చుటచేతను "సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణ మంతఃకర ణప్రవృత్తయః" అను కాళిదాసోక్తినిబట్టి, ఆంధ్రపత్రిక దుందుభి (1922)

సంస్కృతవాఙ్మయమున రెండపూర్వవృత్తములు

ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులు, యం. ఏ.,
పిఠాపురరాజకళాశాల, కాకినాడ.

సంస్కృతవాఙ్మయమున 'చంపకమాల' యనువృత్తము కలదా, లేదా యను విషయమునుగూర్చి పదునైదుసంవత్సరములక్రిందట నాంధ్రదేశమునందలి వాఙ్మయపరిశీలకులు పత్త్రికలలో వివదించుకొను చుండిరి. సంస్కృతసారస్వతమున చంపకమాల విరళప్రచారము కలదైనను, నాపరిశీలనకు ఫలముగా లభించిన మొత్తము ఎనిమిది చంపకమాలాశ్లోకములను గూర్చియు, నిట్టులే సంస్కృతవాఙ్మయమున నిదివఱకుఁ గని వినియెఱుఁగని రెండు మత్తేభశ్లోకములను గుఱించియు నిట వివరింపఁబడును.

—చంపకమాల—

తెలుఁగునాట వాఙ్మయపరిశీలకాగ్రగణ్యులలో నొకరగు స్వర్గత కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు (యం. ఏ.,) గారు 'తృతీయగుణగ విజయాదిత్యుని సాతలూరు తామ్రశాసనము'ను బరిష్కరించి, దైవ దుర్విపాకమునఁ దిరిగి దానిని సరిచూచి ప్రకటింపకపూర్వమే కాలధర్మము నొందిరి. దీనిని దిరిగి సంస్కరించి, ప్రచురించు భారము వాఙ్మయపరిశీలనమున వారి కనుచరులగు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారిపైఁ బడినది. వీ రీశాసనమును బీఠికాన్వితముగ శ్రీ లక్ష్మణరావుగారిపేరనే 'భారతి'† లోఁ బ్రకటించియున్నారు. ఈశాసనము తి.గి శ్రీ భావరాజు వేంకటకృష్ణారావు (బి.యే., బి. యల్.,) గారిచే నాంగ్లోపోద్ఘాతముతో 'ఆంధ్రదేశీయేతిహాసకపరిశోధకమండలి' వారి త్రైమాసికపత్రికలోఁ బ్రకటింపఁబడెను. ††

† జనవరి, 1924.

†† Journal of the Andhra Historical Research Society, Vol. V, part 2, pp. 101—116. October, 1930.

ఈశాసనమంతయు సంస్కృతమయము, గద్యపద్యాత్మకము. ఇందొకవిశేష మేమన దీనిలోఁ బ్రాసతోఁగూడిన చంపకమాలావృత్తము గలదు. సంస్కృతమునఁ జంపకమాలావృత్తము కలదా లేదా యను విషయమునుగూర్చి శ్రీ చిలుకూరి నారాయణరావుగారు (యం. ఏ., యల్. టి., ఇప్పుడు పిహెచ్. డి.,), 'విమర్శకాగ్రేసర' కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారును* పత్త్రికలలో వాదప్రతివాదముల జరపిరి. నారాయణరావుగారు † సంస్కృతమునఁ బ్రసిద్ధకవులెవరును జంపకమును వాడియుండలే దని లక్ష్మణరావుగారి యభిప్రాయమును బలపఱచిరి. శ్రీ బ్రహ్మయశాస్త్రిగారు మాఘునివంటి ప్రౌఢసంస్కృతకవి రచించిన చంపకము నుదాహరించి, వారివాదమును ఖండించి యీవృత్తమునకు సంస్కృతవాఙ్మయమునఁ బ్రచురప్రచారము కలదని నుడివిరి.

వీరి వాదోపవాదములతో నా కంతగాఁ బ్రసక్తిలేదు. కాని యీ వ్యాసమునఁ జూపఁబడిన యుదాహరణములఁబట్టి నారాయణరావుగారు చెప్పినట్టులు గాక, ప్రసిద్ధసంస్కృతగ్రంథములలోనే కొన్ని చంపకములు లభించుచున్నవనియు, నయినను బ్రహ్మయ్యశాస్త్రిగారు వ్రాసినట్టులు గాక, యీవృత్తమునకు సంస్కృతవాఙ్మయమునఁ బ్రచురప్రచారము లేదనియు నా యభిప్రాయము; ఏలన ననేకవర్షములనుండియు గవేషణము చేయఁగాఁ జేయఁగాఁ గొలఁదిగాలము క్రిందటనే శాస్త్రివర్యు లుదాహరించిన చంపకములు గాక నైదుమాత్రమే నాకు లభించినవి. ఇట్టియెడ నీవృత్తమునకు సంస్కృతసారస్వతమున విశేషప్రచారము గలదని యెట్లు నుడువఁదగును? శాస్త్రిగారు గ్రంథములనుండి చూపిన రెండు చంపకమాలలలో మాఘుని దొకటి. దీనిని వామనశివరామ ఆప్టేపండితుఁడు, యల్. ఆర్. వైద్యపండితుఁడును దమతమ సంస్కృ

† శారద, II సంపుటము.

* శారద, II సం. ఆంధ్రపత్త్రిక—'సారస్వతానుబంధము'-క్రోధన, ఆషాఢ బహుళ ౧౩, శుక్రవారము 3-౮ పు. (1925).

—పూనాప్రతి. IV. 3. ౧౦ సూత్ర. 68 పు. 'కవీంద్రవచనసముచ్చయము,' 525 శ్లో. (కవినామము పేర్కొనఁ బడలేదు.) శ్రీధరదాసుని 'సదుక్తికర్ణామృతము'న (112 పు.) బాణకృతముగా నుదాహృతము. మమ్మటుని 'కావ్యప్రకాశము', X. 557 శ్లో. 739 పు.(భట్టవామనాచార్య ఝలకీకర రచిత బాలబోధినీ టీకతో. భాండార్కర్ ప్రాచ్యవిద్యాసంశోధనమందిరప్రచురణము, 1933.) రుయ్యకుని 'అలంకారసర్వస్వము,' 139 పు. గోవిందఠక్కురుని 'కావ్యప్రదీపము.' X. 48. 'అలంకారకౌస్తుభము,' 396 పు. (కావ్యమాలాప్రచురణము.)

పై పద్యమున మూఁడవచరణమున గణదోషము గలదు. వామనుని గ్రంథమునకు పూనాప్రతి, వాణీవిలాసప్రచురణము, నిర్ణయసాగరముద్రణమును, కావ్యప్రకాశమునకు మైసూరుప్రతి, వామనాచార్య ఝలకీకరప్రతి, హరదత్తశర్మసంపాదితమగు పూనాప్రతిని బరిశీలించితిని. కాని యీప్రతులం దెందును బైశ్లోక మేవృత్తమో, యందు గణభంగము కలదేమో యను విమర్శయే లేదు. మఱియుఁ బైని బేర్కొనిన 'కవీంద్రవచనసముచ్చయము,' 'సదుక్తికర్ణామృతము,' 'అలంకారసర్వస్వము', 'కావ్యప్రదీపము,' 'అలంకారకౌస్తుభము'లలోఁ గూడ నీచర్చ యేమియుఁ గానరాదు. మొదటిచరణమున 'పజ్జలిప్త' యనుపాఠము గలదు. ఈపాఠ మంగీకరించిన నిందు గణదోషము తొలఁగును. 3,4 వ చరణములలో గణదోషము గలదు. పండితులు పరిష్కరింతురు గాక !

శ్లో. 'రజనిపురంధ్రిరో(లో?)ధ్రతిలకః.'

—కా. సూ. వృ. IV. 3. ౩౧ సూ. 76 పు.

పై శ్లోకముయొక్క ప్రతీకమాత్రము వామనునిచే నుల్లేఖింపఁ బడెను. శ్లోకమంతయు రాజశేఖరుని 'కావ్యమీమాంస' లో నున్నది.

ఈ. కావ్యమీమాంస—రాజశేఖరుఁడు. [క్రీ. 880-920.]

౪. శ్లో. 'రజనిపురంధ్రిరోధ్రతిలకస్తిమిరద్విపయూథకేసరీ

రజతమయో౽భిషేకకలశః కకుభాంయుధమేదినీపతేః

అయముదయాచలైకచూడామణి (?) రభినవదర్పణోదిశా
ముదయతి గగనసరసి హంసస్య (?) హాసన్నివ విభ్రమం శశీ.'

—కా. మీ. XIII. 74 పు.

పై శ్లోకమున గణభ్రంశము 3, 4 వ పాదములలోఁ గానవగును.

౫. శ్లో. 'విశతి విసర్పతీవ కుముదేషు బహూద్ధవలీవ రోహితాం
ప్రతిఫలతీవ జరఠశరకాణ్డపాణ్డుషు గణ్డభిత్తిషు
అమ్భసి వికసతీవ లసతీవ సుధాధవలేషు ధామసు
ధ్వజపటపల్లవేషు లలతీవ సమీరచలేషు చన్ద్రికా'.

—కా. మీ. XIII 74 పు. హేమచంద్రుని 'కావ్యానుశాసనము.' VI. 297 పు. (కావ్యమాలాప్రచురణము 1934.)

ఇందు 2, 3 వ చరణములలో గణభ్రంశము గలదు. 'కావ్యానుశాసనము'న గూడఁ బై శ్లోకము గణదోషదూషితముగానే కానఁబడు చున్నది. మూఁడవపాదమున 'అమ్భసి వికసతీవ' అనుటకు 'పయసి విరాజతీవ' అనుచో గణములు సరిపడును.

ఉ. సుభాషితరత్నసందోహము —అమితగతి [క్రీ. 994.]

౬. శ్లో. 'గిరిపతి రాజసౌధ మణిశోభాసు యాతు సురేన్ద్రమన్దిరమ్
విశతు సముద్రవారి ధరణీతల మేతుధియా ప్రసర్పతు
గగనతలం ప్రయాతు వివధాతు సుకృతమనేకధా యదుక్తై
స్తదపి న పూర్వకర్మ సతతం బత ముఞ్చతి దేహధారిణమ్.'

—౧౪ దైవనిరూపణము, 374 శ్లో. 48 పు.

౭. శ్లో. 'కుష్ఠసం (పరి?) తోషవాతిపరిషేకబలేన యాతి సుమహస్సహాం
శమయతి యః కృతాన్తసమచేష్టిత ముత్తిసమాదరాజ్వలమ్
వ్రజతి స శోకశోకమసమస్సరదుఃఖవిరోచ వర్జితం
విగలితమృత్యుజనన (జన్మ?) మపవిఘ్న మనర్ఘ మనస్తమూస్పదమ్'.

—౧౫. జరరనిరూపణము, 400 శ్లో. 50 పు.

పై శ్లోకములో 1,4 వ పాదములలోఁ బైఁ జూపిన చిన్నమార్పులు చేసిన గణదోషము పరిహరింపఁబడును.

౮. ప్రౌఢసంస్కృతవ్యాకరణము† ['Higher Sanskrit Grammar']

ఇందు మొదటియనుబంధమునందు మోరేశ్వరరామచంద్రకాళే (బి. యే.,) పండితుఁడు 'పంచకావళి' 'ధృతశ్రీవృత్తము'- అను నామాంతరములు గల 'సరసీవృత్తము'ను విశదీకరించుచున్న—

'న-జ-భ-జ-జా జరౌ యది తదా గదితా సరసీ కవీశ్వరైః.'

అని లక్షణమును గ్రోడీకరించి, కవిపేరును గాని కృతిపేరును గాని పేర్కొనకయే యీక్రిందిపద్యము నుదాహరించెను-

ఉ. శ్లో. 'చికురకలాపశైవలకృతభ్రమదాసు లసద్రసోర్మిషు .
స్ఫుటపదవారిజాసు విలసద్భుజబాలమృణాలవల్లిషు
కుచయుగచక్రవాకమిథునానుగతాసు కలాధరాననశ్రీ
స్వరసభర దచ్యుతో వ్రజమృగీయదృశాం సరసీషు విభ్రమః.'

పై పద్యమున గణదోషము లేదు.

—మత్తేభవిక్రీడితము.—

చంపకమాల, ఉత్పలమాల, మత్తేభవిక్రీడితము, శార్దూలవిక్రీడితము సంస్కృతవృత్తములు, వీనిని దెనుఁగుకవులు తమ కృతులయందనుకరించి, యాంధ్రచ్ఛందోవిలక్షణములగు ప్రాసను యతినిగూడం బాటింపఁజొచ్చిరి. పై వృత్తములలో నొక్క శార్దూలము మాత్రము సంస్కృతకృతులలోఁ బ్రచురప్రచారము గలది. గీర్వాణకావ్యములలో నింతవఱకు నుత్పలమాల యశ్రుతదృష్టచరము. చంపకమాలను సంస్కృతకవులలో నే యేడెనమండుగురుమాత్రమో వాడియుండిరి. మత్తేభమును మొదట నడపించిన నిరంకుశుఁడు రవికీర్తికవి. మన మశ్వధాటీవృత్తమని వ్యవహరించుదానికి వృత్తరత్నాకరమునఁ గావలయు మత్తేభమని నామాంతరము గలదు. సమయమునకు వృత్తరత్నాకరము దుర్లభమైనది; కుతూహలముగలపాఠకు లాగ్రంథమును బరిశీలించుకొనఁదగును. (వావిళ్ల వారిప్రతి. ౮౯ పు. 1898 సం.)

---

†ప్రస్తుతసంస్కరణము—౨౦-౨౧ పు. (1931).

౧. రెండవ పులికేశి ఐహోల్ శిలాశాసనము—రవికీర్తి. [క్రీ. 634]

మ. 'వరదాతుఙ్గతరఙ్గరఙ్గవిలసద్ధ్వంసావలీమేఖలాం
వనవాసీమవమృద్నతః సురపురప్రస్పర్ధినీం సమ్పదా
మహతా యస్య బలార్ణవేన పరితః సఞ్ఛాదితోర్వీతలం
స్థలదుర్గం జలదుర్గతామివ గతం తత్తత్క్షణే పశ్యతామ్.'— ౧౭ ప.

౨. లక్ష్మీసహస్రము-వేంకటాధ్వరి [క్రీ. శ. 1634.]

మ. 'క్షిపతు క్షిప్రమనల్పమప్రతిహతస్తాపత్రయం మామకమ్
భవదావాగ్నిభయాకుల స్తవకృపావీక్షాసుధానిర్ఝరః
వ్యథయన్ సాధుకదమ్బ మమ్బ ! విహరత్ప్రాధాగమవ్యాహతిః
శశిసోదరి ! హా నిదాఘవిభవ శ్శాన్తిం యతో విన్దతి'.

XV. నక్షత్రమాలా స్తబకము, 13 శ్లో. (263 పు.)

మ. 'మయి సర్వాపకృతిక్షమే౽పి కలయస్వాశీకశీతాం దయామ్
హరికాన్తే ! భువనోపకారనిరతేష్వన్యేషు ధన్యేష్వివ
పనసామ్రాదిమహీరుహేషు దదతీ భూరీణి వారీణి సా
విషవృక్షే౽పి ముహుః ప్రవర్షతి న కిం విశ్వామ్బ ! కాదమ్బినీ.'

ల. స. XV. 15 (264 పు. కార్వేటినగరప్రచురణము. 1890)

3. వృత్తమణికోశము † శ్రీనివాసకవి (కాలము ?)

శ్రీనివాసకవి స్వగ్రంథమున (౧౮ పు.) మత్తేభవిక్రీడితము, మదకలభ-యను రెండువృత్తములకు లక్ష్యలక్షణముల నొసఁగియున్నాఁడు. అందు మత్తేభవిక్రీడితము.

"బహులమేనే త్రిదశేశ్వరో౽పి మఘవా మత్తేభవిక్రీడితం।
సుభగాజాస్తు గరిష్ఠ ఏవ నృపతి ర్యత్ పృష్ఠమాతిష్ఠతి."

---

† శ్రీ వాణీవిలాస ముద్రణాలయము, శ్రీరంగము.

—అనుబంధము—

ఇట సంస్కృతమునఁ బ్రాస పాటింపఁబడిన పద్యములు
కొన్ని యుదాహరింపఁబడును.

I శ్రీభాగవతము-వేదవ్యాసులు.(వావిళ్ల వారి ప్రతి II సంపు 1927)

౧. 'జయతి తేఽధికం జన్మనా వ్రజః, శ్రయత ఇందిరా శశ్వదత్ర హి
దయిత దృశ్యతాం దిక్షు తావకా, స్త్వయి ధృతాసవస్త్వాం విచిన్వతే.'
—10 స్కం. ౩౧ అ. ౧ క. (౩౧౭ పు)

౨. 'శరదుదాశయే సాధుజాతస, త్సరసిజోదర శ్రీముషా దృశా
సురతనాథ తేఽశుల్కదాసికా, వరద నిఘ్నతో నేహ కిం వధః'. ౨ ప.

౩. 'విషజలాప్యయాత్'-౩ ప. ఇట ౩ పాదములలోనే ప్రాస కన్పట్టును.

౪. 'నఖలు గోపికానందనో'-౪ ప. ఇక్కడను 1 చరణమునఁ బ్రాస తప్పినది.

౫. 'విరచితాభయం వృష్ణిధుర్య తే, శరణమీయుషాం సంసృతేర్భయాత్
కరసరోరుహం కాంత కామదం, శిరసి ధేహి నః శ్రీకరగ్రహమ్'-౫ ప.

౬. 'వ్రజజనార్తిహన్'-౬ ప. ఇందొకపాదమునఁ బ్రాస పోయినది.

౭. 'ప్రణతదేహినాం పాపకర్శనం, తృణచరానుగం శ్రీనికేతనం
ఫణిఫణార్పితం తే పదాంబుజం, కృణు కుచేషు నః కృంధి హృచ్ఛయమ్.'-౭ ప.

౮. 'మధురయాగిరా.'-౮ ప. ఇట నొక చరణమునఁ బ్రాసలేదు.

౯. 'తవకథామృతం తప్తజీవనం, కవిభిరీడితం కల్మషాపహం
శ్రవణమంగళం శ్రీమదాతతం, భువి గృణంతి యే భూరిదా జనాః.'-౯ ప.

౧౦. 'ప్రహసితం ప్రియప్రేమవీక్షణం, విహరణం చ తే ధ్యానమంగళం
రహసి సంవిదో యా హృదిస్పృశః, కుహక నో మనః క్షోభయంతి హి.'-౧౦ ప.

౧౧. 'చలసి యద్వ్రజాచ్చారయన్ పశూన్, నళినసుందరం నాథ తే పదం
శిలతృణాంకురైః సీదతీతి నః, కలిలతాం మనః కాంత గచ్ఛతి.'-౧౧ ప.

౧౨. 'దినపరిక్షయే నీలకుంతలై, ర్వనరుహాననం బిభ్రదావృతం
ఘనరజస్వలం దర్శయన్ ముహు, ర్మనసి నః స్మరం వీర యచ్ఛసి.'-౧౨ ప.

౧౩. 'సురతవర్ధనం'-౧౪ ప.
ఇందుఁబూర్వార్ధమున నొకప్రాస, యుత్తరార్ధమున వేఱొకప్రాస

౧౪. 'అటతి యద్భవాన్'-౧౫ ప. ఇట నొకపాదమునఁ బ్రాస తప్పినది.

౧౫. 'పతిసుతాన్వయభ్రాతృబాంధవా, నతివిలంఘ్య తే హ్యచ్యుతాగతాః
గతివిద స్తవోద్గీతమోహితాః, కితవయోషితః కస్త్యజేన్నిశి'-౧౬ ప.

౧౬. 'రహసి సంవిదం హృచ్ఛయోదయం, ప్రహసితాననం ప్రేమవీక్షణం
బృహదురశ్శ్రియో ధామ వీక్ష్య తే, ముహురతిస్పృహా ముహ్యతే మనః'.
-౧౭ ప.

౧౭. 'వ్రజవనౌకసాం వ్యక్తిరంగ తే, వృజినహన్త్ర్యలం విశ్వమంగళం
త్యజ మనాక్చ న స్త్వత్ స్పృహాత్మనాం, స్వజనహృద్రుజాం యన్నిషూదనమ్.'
-౧౮ ప.

II శ్రీకృష్ణకర్ణామృతము†-లీలాశుకకవి (క్రీ. శ. 11 వ శతాబ్ది).

౧ 'అస్తి స్వస్తరుణీకరాగ్రవిగలత్కల్పప్రసూనాప్లుతం
వస్తు ప్రస్తుతవేణునాదలహరీనిర్వాణనిర్వ్యాకులమ్
స్రస్తస్రస్తనిరుద్ధనీవివిలసద్గోపీసహస్రావృతం
హస్తన్యస్తనతాపవర్గ మఖిలోదారం కిశోరాకృతి.'-1 ఆ. ౨ ప.

౨. 'పల్లవారుణపాణిపఙ్కజసఙ్గివేణురవాకులం
ఫుల్లపాటలపాటలీపరివాదిపాదసరోరుహమ్
ఉల్లసన్మధురాధరద్యుతి మఞ్జరీసరసాననం
వల్లవీకుచకుమ్భకుఙ్కుమపఙ్కిలం ప్రభు మాశ్రయే.'-1 ఆ. ౯ ప.

౩. 'లీలాయతాభ్యాం రసశీతలాభ్యాం, నీలారుణాభ్యాం నయనామ్బుజాభ్యామ్
ఆలోకయే దద్భుతవిభ్రమాభ్యామ్, కాలః కదా కారుణికః కిశోరః.'-1 ఆ. ౪౫ ప.

౪. 'కృష్ణేన వేణుత్స్వనముక్తశోధ, ముక్తైరతాంశో ఘుదయం ముకుందోః
తృష్ణామ్బురాశిం ద్విగుణీకరోతి, కృష్ణాహ్వయం కిఞ్చన జీవితం మే.'-1 ఆ. ౭౩ ప.

(ఇంకను ప్రథమాశ్వాసమున 91, 94 పద్యములలోఁ బ్రాస పాటింపఁబడెను.)

౫. అ ఏ వాఖిం గోపగోపవార్థం, యమునాకోధపి వద్దవద్ద వేన
దయునా వ సమ్భకః పపే వః, కిము సాసౌ శరణార్థినాం శరణ్యః.'
2 ఆ. ౧౬ ప.

౬. 'అరణ్యానీ మార్దంగి స్మితమసురబిమ్బాధరసుధా
సరణ్యా సంక్రాన్తై స్సపది మదయ స్వేణువినదైః
ధరణ్యాం సాన్ద్రోత్పులక ముపగూఢాఙ్ఘ్రికమలః
శరణ్యానామాద్యః స జయతు శరీరీ మధురిమా.' 2 ఆ. ౪౯ ప.

---

† ఆంధ్రపద్యటీకాతాత్పర్యములతో-వావిళ్ల వారి ప్రతి. (1318.)

(రెండవ యాశ్వాసమున నింకను 76, 77 శ్లోకములఁ బ్రాస గన్పట్టును.)

౭. అస్తిస్వస్త్యయనం సమస్తజగతా మభ్యస్తలక్ష్మీస్తనం
వస్తుధ్వస్తరజస్తమోభిరనిశం న్యస్తం పురస్తాదివ
హస్తోదస్త గిరీన్ద్రమస్తకతటప్రస్తారవిస్తారిత
ప్రస్తవ్యస్తతమాకసం స్తవలసత్ప్రస్తావిరాధాస్తనమ్.' ౩ ఆ. ౧ ప.

౮. 'కన్దర్పప్రతిమల్లకాన్తివిభవం కాదమ్బినీబాన్ధవం
బృన్దారణ్యవిలాసినీవ్యసనినం వేషేణ భూషామయమ్
మన్దస్మేరముఖామ్బుజం మధురిమవ్యాకృష్టబిమ్బాధరం
వన్దే కన్దళితార్ద్రయౌవనవనం కైశోరకం శార్ఙ్గిణః.' ౩ ఆ. ౫ ప.

౯. 'తృష్ణాకురే చేతసి జృమ్భమాణాం, ముష్ణన్ముహుర్మోహమహాన్ధకారమ్
పుష్ణాతు నః పుణ్యదరిద్రసిన్ధోః, కృష్ణస్య కారుణ్యకటాక్షకేళిః.' ౩ ఆ. ౯ ప.

౧౦. 'ఉదారమృదులస్మితవ్యతికరాభిరామాననం
ముదా ముహురుదీర్ణయా మునిమనోమ్బుజామ్రేడితమ్
మదాలసవిలోచనవ్రజవధూముఖాస్వాదితం
కదా ను కమలేక్షణం కమపి బాల మాలోకయే.' ౩ ఆ. ౧౧ ప.

౧౧. 'లీలయా లలితయావలమ్బితం, మూలగేహమివ మూర్తిసమ్పదామ్
నీలనీరదవికాసవిభ్రమం, బాలమేవ వయ మాద్రియామహే.' ౩ ఆ. ౧౪ ప.

౧౨. 'అరుణాధరామృతవిశేషితస్మితం, వరుణాలయానుగతవర్ణవైభవమ్
తరుణారవిన్దదళదీర్ఘలోచనం, కరుణామయం కమపిబాల మాశ్రయే.' ౩. ౧౭.

౧౩. 'కన్దర్పకణ్డూలకటాక్షబన్ధి. ఇన్దీవరాక్షీ రభిలాషమాణాన్
మన్దస్మితాధారముఖారవిన్దాన్, వన్దామహే వల్లవధూర్తపాదాన్.' ౩. ౨౧.

౧౪. 'మునిశ్రేణీవన్ద్యం మదభరలసద్వల్లవవధూ
స్తనశ్రోణీబిమ్బస్తిమితనయనామ్భోజసుభగమ్
పునః శ్లాఘాభూమిం పులకితగిరాం నైగమగిరాం
ఘనశ్యామం వన్దే కమపి కమనీయాకృతి మహః.'—౩ ఆ. ౪౦ ప.

౧౫. 'కిశోరవేషేణ కృశోదరీదృశాం, విశేషదృశ్యేన విశాలలోచనమ్
యశోదయా లబ్ధయశో నవామ్బుధే, ర్నిశామయే నీలనిశాకరం కదా.'

౩ ఆ. ౪౨ ప

(ఇఁక నిందుఁ బ్రాసగలశ్లోకములు: 43,50,52,60,66,68,81,89.)

III యతిరాజవింశతి - వరవరముని.

౧. 'శ్రీమాధవాంఘ్రిజలజద్వయనిత్యసేవా
ప్రేమావిలాశయపరాఙ్కుశపాదభక్తమ్
కామాదిదోషహర మాత్మపదాశ్రితానామ్
రామానుజం యతిపతిం ప్రణమామి మూర్ధ్నా.'—1 ప.

IV రామానుజాష్టకము

౨. 'రామానుజాయ మునయే నమ ఉక్తిమాత్రం
కామాతురోఽపి కుమతిః కలయన్నభీక్ష్ణం
యామామనన్తి యమినాం భగవజ్జనానాం
తామేవ విన్దతి గతిం తమసః పరస్తాత్.'—1 ప.

విస్తరభీతిచే నీయష్టకమునఁ బ్రాస పాటింపఁబడిన తక్కిన పద్యము లిట సూచింపఁబడుచున్నవి.

3. రామానుజాయ-(3 ప.) ౪ వామాలకా-(4 ప.) ౫. రామానుజేతి-(5 ప.) ౬. నామానుకీర్త్య-(6 ప.) ౭. సీమానుహీన్ద్ర-(7 ప.) ౮. మామానునోతి-(8 ప).

V శ్రీయదుగిరీశసుప్రభాతము. (స్తోత్రార్ణవము- ద్వితీయతరంగము ౨౦౫-౨౦౮ పు. ఆనందముద్రణాలయము, చెన్నపురి, 1925)

౯. 'అతీవ శిశిరాఽధునా వారిది స్థకారో గత
సుప్తోత్థకృతమజ్జనాః సుకృతినః స్వదారాన్వితాః
యతీన్ద్ర! వరద! ప్రభో! యదుగిరీశ! నారాయణ!
ప్రతీహార చక్రధృ ద్ధ్వనతు సుప్రభాతం తవ.'-(3 ప.)

ఈ స్తోత్రమునఁ బ్రాసయుక్తములగు నితరపద్యము లిఁక సూచితములగును.

౧౦. ఉదేతి సవితా శనైః (4 ప.) ౧౧. కుశోదవం (5 ప.) ౧౨. నభోవిమలం (6 ప.) ౧౩. ఇమే సురగణా (7 ప) ౧౪. ప్రదీపకలి (8 ప.) ౧౫. స్తుతిశ్ర

రవతీహా (9.) ౧౬. భృదు భన్వర్కీతోఽనిలో (10 ప). ౧౭. ప్రతాపపాత్రైః (11 ప.) ౧౮. సుధానిధివిహాయ్యద్రిం (12 ప.) ౧౯. త్వదీయనద (14 ప.) ౨౦ ఇయఃఇయ (15 ప.) ౨౧. యతిపతి కుటుంబాభ్యుం (17 ప.)

VI వరదాభ్యుదయము-† వేంకటాధ్వరి (క్రీ. 17 వ శతాబ్ది)

అశ్వధాటీవృత్తము: 'కస్త్వం హే శరదః స్త్రాసఃప్రభవదసంభాయి వస్త్రాస నీతే
కస్త్వాభద స్తవణిమందారకల్లకవికస్త్రాకరం శరపదం
కృష్ణాహి వైరిమఖబృన్దారకప్రజనుతం బాలికా స్తరకతా
కస్త్వారుదర్వ్యశసబృన్దాని ధాత్రుసఖి కీస్త్వన మిస్త్రుకదనే!'

1 విలాస. ౬౭ ప (౧౬ పు.)

VII విశ్వగుణాదర్శము‡- వేంకటాధ్వరి.

౧. అశ్వధాటి. 'కామాదివైరిగణభీమానవద్యనిజధామాఖిలావనకరీ
హైమానిశాస్త్రపదభూమా పతే వచనసీమాతిలంఘిమహిమా
శ్రీమాననూనకలసోమాననో విమలధామానమానితరవిః
క్షేమాణి జృంభయతు భూమా పదం త్ర చ స రామానుజో యతిపతిః'

224 ప. (౧౨౭ పు.)

౨. అశ్వ. 'శ్రీదాక్షిణాత్యవసుధాదాసదస్త్రురుపహాదార్ఢసాధకపదో
త్సాదాదపాదభృతవ భాదాపగాస్యవనినో దాక్షిణాత్యజనితః
పాదారవిన్దకకృతాపహారకతుర్గోదారమాధవగుణా
పాద్యాదాక్షిణత్య ఇహ మోదాయ వోఽధకతు వేదాన్తదేశికమణిః'.

290 ప. (౧౬౪ పు).

VIII శతవృత్తలక్ష్మీస్తుతి§ అల్లమరాజు సోమకవి (అధునికులు)

అశ్వ. 'రాజానజానితరాజాదినిర్జరసమాజావక్రశేయుతా
రాజాధిరాజ కృతారాజాంతరాదికిత్రాజాప్రమోదభరితా
వాగ్రాజరాద్రితిత్తసూజాహి తాడరక్షజాన్వితా సుచరితా
మాజాయమానకరుణాజాగ్రదక్షిపరసీజా జగత్తం వితను తామ్.' 12 ప.

---

† విద్యాతరంగిణీముద్రాశాల—మైసూరు (తెనుఁగులిపి, ద్వితీయముద్రణము, 1908)

‡ నిర్ణయసాగరముద్రణము, 1923.

§ కోహినూర్ ముద్రాక్షరశాల, పెద్దాపురము, 1939.

VI శ్రీవేఙ్కటేశసుప్రభాతము† (కవి ?)

'కౌమారకేణ కరదధ్ని విమథ్యమానే
ఘోషాలయేషు దధిమన్థనతీవ్రఘోషాః
రోషాత్కలిం విదధతే కకుభశ్చ కుమ్భా
శేషాద్రిశేఖరవిభో ! తవ సుప్రభాతమ్'. ౬ ప.

విస్తరమగునని యింతటితో విరమించుచుంటిని గాని ప్రాచీనులు నాధునికులు రచించిన ప్రాసాన్వితములగు సర్వధాటీవృత్తములును, మూఁడుచరణములలోఁ బ్రాస పాటింపఁబడినశ్లోకములు పరశ్శతము గలవు.

చంపకమాలనుగూర్చి యొకమాట.

వృత్తరత్నాకరమున (వావిళ్లవారిప్రతి, 1898) చంపకమాల (3 అ. ౧౭ పు.) చంపకమాలిక (4 అ. ౯౯ పు.) యను రెండువృత్తములు వివరింపఁబడినవి. కాని వీనిరెండిటి లక్షణము నీవ్యాసమునఁ జర్చింపఁబడిన చంపకమాలాలక్షణముకంటె భిన్నముగానున్నది.

---

† [illegible] (1925.)

అనువాదామోదము.

సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

మానవలోకమునకుఁ గవిగాయకచిత్రకారులు సహజరచనావై భవములచే ననమానానందసంపదను సమకూర్పఁ జాలి యున్నారు. సత్యము. కాని కవి రసవిశారదుఁడైన నాఁడే కృతికి మోహనతను గొని రాఁగలఁడు. గాయకుఁడు సునాదసంపన్నుఁడైన యపుడే గేయమునకు హాయిని గూర్పఁగలఁడు. చిత్రకారుఁడు మేధాశాలియైనతఱినే యాకృతికి మనోహరతను దీసికొనిరాఁగలఁడు. వా రంతటి ధీమంతులు కాకున్నచోఁ గవిత సికతగను, పాట మోటుగను, బొమ్మ దిమ్మగను బరిణమించుట తథ్యము.

ఈ లలితకలాకోవిదులు మూవురిలోఁ గవివరుఁ డగ్రగణ్యుఁడు. ఈ మహనీయుని రచనల కున్న శాశ్వతానందసంధానశక్తి యితరనిర్మితులకుఁ గానరాదు. నిజ మారయ సాహితీసుమసౌరభరమ్యతను సమకూర్చునది శబ్దకోశాదిపుస్తకవస్తుబాహుళ్యము కాదు. అందుకుఁ బ్రాక్తన సుకృతపరిపాకపరిణతమగు నిర్మాణచాతురియే కారణము.

నిసర్గనిపుణుఁడగు కృతిరచయిత కోశరాశి తనకడ లేకున్నను, ఏ కతిపయపదములనో యూతగాఁగొని, యమృతాతిరుచ్యములగు కవితల నల్లి యుల్లముల రంజిల్లఁజేయఁగలఁడు. అట్టి మెదడు లేని మట్టితలవాఁడమేయకోశసముదయమును సమీకరించుకొని యున్నను, కవితను గటుతాపూరితముగాఁ జేయునేకాని, తీయని తేనెకైతగా నిర్మింపనేరఁడు.

మొదటఁ గవితాతనయకుఁ దండ్రియైన యాతఁడు తన కవితాకన్నియననుపమానరసభావాలంకారశోభితనుగాఁ జేయుటకుఁ గారణము కోశాద్యుపకరణసమితియా? కాదే. అట్టి సాయ మున్నట్టు వినరాదే! ఏ తెలుఁగునాటి కాఁపుఁబోటినోటిపాటలో వినఁబడుచుండెను గాని, కోకిలకా

కలీరవమాధురి సరిఃకరించు తెలుఁగు నుడికారముతో నొయారముగాఁ జూపట్టు పద్య మొక్కటియుఁ గానరాకుండెనే!

అట్టిసమయమున మోటుగంటముతోఁ జీకుతాటాకులపైఁ గాళి దాసాది గీర్వాణకవిసార్వభౌముల కవితలనుగూడఁ ద్రోసిరాజనఁ దగు మోహనకవనమును సృజించి "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" అను దిగంతవిశ్రుతమగు సాంద్రయశమును మన యాంధ్రభారతమాతకు సమ కూర్చియుండలేదా!

ఇది యొక వింత. కవిత్వానుకూలమగు వస్తుసామగ్రి ముందఱ లేకున్నను, ఆకటిబాధచే నాగటి మేడికోలను జేత నిడికొని జోడు కలి యని బక్కచిక్కినకోడెలఁ బప్పుపదములతోఁ దోలుచు మడి దున్నుచున్న పోతన్నకు శ్రీనాథుని హేలనపునుడి చెవినిఁ బడినతోడనే యాసాఁగుబడి దారుని నోటినుండి వెలువడిన తేటతెనుఁగు తేనెయూట యెట్లు త్రిలింగ ధాత్రిని జరామరణవర్జితమగు జీవకళకలదానినిగాఁ జేసెనో యా పద్య పదమార్దవమును దిలకింపుఁడు.

ఉ. బాలరసాలసాలనవపల్లవకోమలకావ్యకన్యకన్
గూళల కిచ్చి యప్పడుపుఁ గూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికు లైన నేమి? గహనాంతరసీమలఁ గందమూలకౌ
ద్దాలికు లైననేమి? నిజదారసుతోదరపోషణార్థమై.

మఱియొక చమత్కారము. భటులు లేలికనుడి వినువునఁ దన్ను బట్టు కొని యుఱిత్రాఁడు మెడకుఁ జుట్టి ప్రాణము లూడదీయనున్నపుడు కూడ బిల్హణకవికోకిలము హృద్యపద్యగానమును జేసియుండెను. వినుఁ డా ప్రణయగేయము.

శ్లో॥ అద్యాపి తాం రహసి దర్పణ మీక్షమాణాం
సంక్రాంతమత్ప్రతినిధిం మయి పృష్ఠలగ్నే
పశ్యామి వేపథుమతీం చ ససంభ్రమాం చ
లజ్జాకులాం చ సముదంచితమన్మథాం చ. (బిల్హణచరితము)

శా. ఏకాంతంబున నొక్కనాఁడు గృహమం దెవ్వారు రాకుండఁగా
నా కంజేక్షణ దర్పణంబుఁ గొని పీఠాసక్తి నుండంగ నే
జోక న్వెన్క వసింప మత్ప్రతినిధిం జూ చెంతయు న్సిగ్గుతోఁ
దాఁ గంపించి భ్రమించి మించె మదనోద్యన్మానసాంభోజయై.

(పండిపెద్ది కృష్ణస్వామి

ఇట నీకవికి నూఁటట కాని కవిత్వోపకరణముల మూటకాని కూరియుండెనా? కావున లలితసుందరములగు కవితాకలావిలాసమ పరమేశ్వరకృపావలోకనలీలాలభ్యములు కాని పరాశ్రయప్రాప్య లుకావు.

కోకిలము నిజకంఠనాదమునకు మోహనత నెవరినుండి గడి నది? రసాలభూరుహ మేమధురరసములఁ గ్రోలి నిజఫలములకు మా ర్యమును సమకూర్చినది? అటులనే సహజసుందరములగు కవిత్వసు కవివరహృదయారవిందములనుండి యప్రయత్నముగా నావిర్భవించు డునే కాని, పరులయుండనుండి గడింపఁ దగినవి కావు.

కలాసౌందర్యనిర్మితికి మేధాశక్తియే ప్రధానసాధనము. లేఖనా వస్తుసంపత్తి కాదు. మేధ యున్నవాని కిది సహకార మగును. అది వాని కిది వ్యర్థమగును. నిజముగా నాదపదార్థభావముల మేలవి కవితావిం పంచీగానమును మనోమోహనముగా నాలాపించు డజుఁ డనఁదగును. సందియము లేదు.

కాని వేఱొక సంగతి. లోకము నంత నొక్కరీతిని సంతసింపఁ జే జాలిన కలాప్రవీణుఁ డంటయు నరుదే. మానవమనోలీనమైయున్న ద్వేషాదులు కళలకు విపరీతపరిణామములఁ గలిగించుచుండును. ప్ర ష్ణుని మనోమోహనమగు వేణుగానము గోపకాంతలను సంతోషస తలనుగాఁ జేయఁగలిగెను. కాని కంసాదికుహృదయుల నెప్పింపఁ దాయెను. ఇందుకుఁ గారణ మాగోపకుమారుని వేణునినద మాపె

ప్రదము కాకుండుటయా? కాదు. గోపవనిత లనురాగపూరితలగుటయుఁ గంసాదులు ద్వేషదూషితులగుటయు హేతువులు.

పాఠకమహాశయులారా! దేనినో ప్రశంసింపఁ బూని మఱెద్దానినో వివరింప మొదలిడితిని. మన్నింపుఁడు. అసలీ వ్యాసలేఖనమునకుఁ గారణ మేది యన ముగ్గురాంధ్రకవిరాజులు వేలు వేలు బట్టిలఁ బెట్టి, పండితరాయనిర్మితమగు భామినీవిలాసోద్యానవాటికలోని యమూల్య భావామోదభరితములగు పద్యసుమముల నుండి ప్రశస్తములగు క్రొత్త యత్తరవులఁ దీసి తెలుఁగు బాసాసీసాలలో నింపి వానినాదరముతో నా కొసంగియున్నారు.

వారిలో మొదటివారు సుందరతరకవితానిర్మాణమునఁ బ్రసిద్ధినందిన సత్యవోలు సోమసుందరకవిగారు. రెండవవారు కవితాప్రసక్తి రావెంటనే పద్యవార్త్తికసరుల గుప్పించు దంటు సుబ్బావధానిగారు. మూఁడవవారు కవితాసుధామయచంద్రికల ననాయాసముగాఁ బ్రసరింపఁ జేయఁ జాలిన కాకరపర్తి కృష్ణమూర్తిశాస్త్రిగారు. ఈ మువ్వురును సాహిత్యకలయందే గాక వైద్యవిద్యయందుఁ గూడ నెన్నికఁ గన్న ప్రోడలు.

స్వతంత్రకావ్యనిర్మాతల కుండు స్వేచ్ఛ, యనువాదకావ్యకర్త్తల కుండఁ బోదు. అనువాద్యమునందలి కవితాధార యున్నతజలపాతము వలె ననర్గళ వేగముతోఁ బ్రవహించుచుండును. ఇఁక ననువాదమునందన్నో పంటకాలువ నీటివడివలె గట్టులకులోనై పైవారి రాకలఁ గనిపెట్టుచు నెమ్మదిగ నడవవలయును.

మఱియు స్త్రీవేషధారియగు నటుఁ డెంతటినిపుణుఁడైనను తన వేషములోనికి నిసర్గసుందరములగు కొన్ని హావభావవిలాసములఁ గొనిరాఁజాలఁడు. అట్టి ప్రత్యేకకళలు కాంతలయందే నిలిచియుండును; కాని కామినీవేషధారియగు పురుషునియందుఁ బ్రసరింపవు. అటులనే యనువాదకారియగు కవి యెంతటి నేర్పరియైనను నిజకోషములోనికి సహజ

సుందరములగు కొన్ని భాషావైభవముల నవతరింపఁ జేయ సాధ్యమ
కాదు. ఆరీతి భారతీగతులు మూలభాషయందే చూడనగును.

కాని వేషధార్యనువాదకు లుభయులును ధీశాలురగుచో నసల
వనితా కవితలు ప్రకటింపని క్రొత్తసందుల నిజాకృతికృతుల నింపుగా
ప్రదర్శింపఁ గలరు. మూలామోదముల నాస్వాదించినవారికిఁ గాని య
నువాద సౌరభముల నాణెము తెలియ రాదు. మొదట వకుళసుమగ
ధముల నాఘ్రాణించిన వారికిఁ గాని పొగడ యత్తరువు దానితో స
యగు నత్తావి కలదిగా నున్నదియో లేదో తెలియదు. ఆరీతినే యసల
మూలపద్యమాధుర్యము నాస్వాదించినవారికిఁ గాని యనువాదపద
పురుచి సరిగనున్నదియో లేదో విదితముకాదు. కావున మూలశ్లోకము
ను వానియనువాదములను బ్రకటింతును.

పండితరాయకవివరులనుగూర్చి శ్రీ దంటు సుబ్బావధానిగార
తమ యాంధ్రభామినీ విలాసాదిని విపులముగాఁజర్చించియున్నారు. దా
నిటఁ దిరుగ వ్రాయుటచే వ్యాసము దీర్ఘతరమగు నను కారణము
విడిచితిని.

పండితరాయుని యాప్తమిత్రుఁ డొకఁడు నీవు రసికవరుఁడవగ
నాయకుఁడవు. ఆ లవంగి నీయెడ గాఢానురాగముగల లతాంగి. ఇట్లు
డియు మీరుభయులు కలిసి సుఖింపకుండుటకుఁ గారణమేమి? అ
ప్రశ్నింప నందుకు షాజహానుచక్రవర్తియొక్క వక్రశాసనమే కారణము
తెలుపుటకా కవిరాట్టు క్రిందిశ్లోకము నన్యాపదేశముగఁ జెప్పెను.

శ్లో. చర న్వనాంతే నవమంజరీషు న షట్పదో గంధఫలీ మజిఘ్రత్
సా కిం న రమ్యా స చ కిం న రంతా బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా.

గీ. మహితవనమధ్యమున మంజుమంజరులను
గమఁ జనిందుచు మధుపంబు గంధఫలిని
గొన దదియు రమ్య గాదో! తాను రమింప
నదికొ! కేవల మది యీశ్వరాజ్ఞ గాదె. (సత్యవోలువార

గీ. క్రొత్త పూగుత్తులఁ జరించు మత్తభృంగ
 శపార! సంపంగి మూర్ఖాన, దది మనోహ
 రంబు గాదొకో? తావిహారం బెఱుఁగదొ?
 యింత బలవంత మానొకో! యీశ్వరాజ్ఞ. (దంటువారు)

తే. పుష్పవని మంజుమంజరీపుంజమంను
 మసలు నళి గంధఫలి నంట మాను టేల?
 రంత దాఁ గాఁడొ? యయ్యది రమ్య గాదొ?
 ఎంత బలవంతమైనదో యీశ్వరాజ్ఞ! (కాకరపర్తివారు)

ఈ యనువాదకర్తలు కాకరపర్తివారైనను పద్దెము మాత్రము ద్రాక్షగుత్తివలె రుచు లొలికించుచున్నది.

మహమ్మదు షాలీవ్యను కొండెగాఁడు షాజహానుతోఁ బండితరాయలు లవంగిపై మక్కువఁజూపు పద్దెములు వ్రాయుచున్నాఁడని యు హిందువులు మొగలు యువతులఁ గామించుట యవమానహేతుకమనియుఁ దెలిపి యాతఁడు విరచించిన

శ్లో. యవనీ నవనీతకోమలాంగీ శయనీయం యది నీయతే కదాచిత్
 అవనీతలమేవ సాధు మన్యే న వనీ మాఘవనీ వినోద హేతుః. మొదలగు శ్లోకముల వినుపింప నా సార్వభౌముఁడమితాగ్రహావేశపరవశుఁడై యాకవీంద్రుని తన నగరునకు రాఁ బిలిపించి నీకుఁ గారాగారశిక్ష విధించితి నని తెలిపెను. అపుడట మేడవసారాలోఁ బంజరబద్ధమై ముద్దుగా మాటలాడుచున్న చిలుక నుద్దేశించి యీ క్రింది పద్యమును బఠించెను.

శ్లో. నిఖిలేషు విహంగేషు, హన్త! స్వచ్ఛందచారిషు
 శుక! పంజరబంధస్తే, మధురాణాం గిరాం ఫలం

క. వరసర్వవిహంగములున్, మురియుచు స్వేచ్ఛానుసారముగ నేఁగఁగఁ బంజరబంధము నీ కిది తగ, వరమధురమృదూక్తులకు ఫలమో శుకమా!
(సత్యశ్రీ)

గీ. నింగి విహరింప నిఖలవిహంగకులము
లిచ్చవచ్చిన తావుల నెల్లకడలఁ
జిలుక! పంజరబంధంబు గలిగె నీకు
మంచి మాటల ఫల మిదే! యెంచి చూడ. (దంటు)

ఇట దంటువారి భావవివరణము నిపుణముగాఁ జూపట్టుచున్నది.

ఆ. సకలవిహగరాజి స్వచ్ఛందవృత్తిమై
దశదిశాంతములకుఁ దఱలుచుండ
రాజకీర! పంజరమునఁ బంధమే నీకుఁ
గ్రమసూక్తివలనఁ గలుగు ఫలము. (కాక)

ఇటఁ గాకరపర్తి వారి సూక్తులు మౌక్తికసరములవలె వెలయుచున్నవి. తనపై పాడీలుచెప్పి తన్ను శిక్షింపఁజేసి యటు నిలిచి సంతసించుచున్న మహామదు నుద్దేశించి యన్యాపదేశముగా నీక్రింది పద్యములను బఠించెను.

శ్లో. కస్తూరికాం తృణభుజా మటవీచరాణాం
విన్యస్య నాభిషు వధాయ వృథా చకార
మూఢో విధిః స కిల దుర్జనలోలజిహ్వా
మూలేషు నిక్షిపతి చేత్సకలోపకారః.

ఉ. కానలలోన వర్తిలుచు గడ్డిని మేయు మృగాళిబొడ్డులం
దాను విధించె మూఢవిధి తద్వధకై వృథగాఁగఁ గస్తురి
న్నానుగ నల్ల దుర్జనుల నాలుకమూలములందు నుంచినన్
లూనత నెల్ల రీతులను లోకములో సకలోపకారమా. (సత్య)

ఉ. కానలసంచరించుచును గడ్డిని మేసెడు లేళ్ళబొడ్డులన్
దా నిడు నంట కస్తురి విధాత వృథా వధకై విమూఢతన్
దానిని దుష్టులౌ జనుల నాల్కల మూలములందు నుంచినన్
దాను మహోపకారి యగు ధారుణిలోపల నెల్లవారికిన్. (దంటు)

ఇట దంటువారి యనువాదముతీరు సూదంటుఱాయి యినుము నాకర్షించునట్లు మనముల నాకర్షించుచున్నది.

చ. వనులఁ జరించుచుణ్ గరముఁ బచ్చికమేయు మృగాళి నాభి యం
దునిచెను గమ్మ కస్తురి నహో ! వృథగా విధి తద్వ్యథార్థమై
యనువుగ దుర్జనోగ్రరసనావళిమూలములందు దాని నుం
చినయెడలోకసంచయ మశేషము గాంచుమహోపకారమున్. (కాక)

ఈపద్యము మూలభావంపుసొంపును బసందుగాఁ బ్రకటించుచున్నది. యవనకవి యొకఁడు పండితరాయుని కవిత నాకవిత్వమునుం దెందుకును బనికి రాదని, ప్రగల్భములు పలుక షాజహానుఁడట్లైన నొక శ్లోకమును రచింపుమని యాకవిని నియమింప, వాఁడొక పద్యమును వ్రాసి తీసికొనివచ్చి చక్రవర్తికీయ నాప్రభువరుఁడాపద్దెములను బండితరాయుని కిచ్చి యెట్లున్నదో తెలుపుమనెను. అపు డాపద్యమును జూచి పండితుఁ డిట్లు పలికెను.

శ్లో. కుసుమాని లిఖంతు నామ చిత్రే కతిచి త్కాలవిశేషసాధశిక్షాః
సురభిత్వమమూని కింలభంతే కథ మేతేషు రసం పిబంతి భృంగాః।

క. శ్రమఁగొని నేర్చిన లేఖరు,
లమితమతిం జిత్రపటముల నమరఁగ సుమముల్
గ్రమమున వ్రాతురు గాకటఁ,
గోమ రొంమునె తావి మధువుఁగొనునె మధుపముల్. (సత్య)

ఆ. వె. చిరవిశేషసాధశిక్షచేఁ జిత్రానఁ,
గుసుమములను వ్రాసికొంద్రు గాక
వానికెటుల వచ్చు ? వాసన వానిలో
భ్రమరకుల మదెట్లు ద్రావు రసము ?. (దంటు)

తే. క్రమసుశిక్షితులౌ చిత్రకారు లెల్లఁ,
జిత్రమునఁ బుష్పములను విచిత్రలీల
వ్రాయుదురు గాక కలుగునే? పరిమళంబు
వీనిలో భంభరము లెటు తేనె లాను ?. (కాక)

సరసకవితాచాతుర్యములేని యొక సామాన్యకవిని బెద్దగాఁ జేసి షాజహానాదరించుచుండుటచే వాఁడు మహాకవుల సరకు సేయక ప్రగల్భములఁ గొట్టుచుండుటనుగాంచి కాకాపదేశముగాఁ బండితుఁడు చెప్పిన పద్యము.

శ్లో. విధి రేవ విశేషగర్హణీయః కరట త్వం రట క స్తవాపరాధః
సహకారతరౌ చకార య స్తే సహవాసం సరళేన కోకిలేన॥

క. కేకలు వేయుము దోషము,
కాకీ! నీ కేమి విధియె కడు నింద్యుఁడగుఁ
గోకిలతో సహవాసము,
నీకెపుడు రసాలమందు నెఱపుట చేసెన్. (సత్య)

గీ. సరళపికముతోడ సహకారములఁ గూడి
యుండఁ జేసి మంచి యోగమీని
ధాత చేత కోఁత దానిదా? యీతప్పు
కాకి కూయుఁగాతఁ గాఱుకూఁత. (దంటు)

తే. సరళమగు కోకిలముతో రసాలమందు
నీకు సహవాస మొసరించి నింద్యుఁ డయ్యె
నావిధియె నీమనేర మావంత లేదు
వాయసమ! ప్రేలుకొను మిచ్చవచ్చినట్లు. (కాకర)

ఈ యాంధ్రీకరణము చాల ముచ్చటగా నున్నయది.

షాజహానునకు నర్మసచివుఁడగు నొకకవి యామహారాజమందిరములయందు విందారగించుచు నల్లపు డంతఃపురాంతరముల సంచరించు నాకు రాజనగరునఁ జేకూరుచున్న గౌరవములు మీకు సమకూడ నేరవని విఱ్ఱవీగుచుండుటను గాంచి పండితుఁ డిట్లు పిల్లిని సంబోధించి చెప్పెను.

శ్లో. మా గర్వ ముద్వహ బిడాల మహీపతీనా
మంతఃపురం మణిమయం నిలయం మ మేతి

పట్టాభిషేకసమయే పృథివీపతీనాం
బాహ్యస్థితస్య కలభస్య హి మండనశ్రీః.

చ. మణిగణభర్మనిర్మిత రమాయుత భూపతి కేళిసద్మమే
ఘనమగు నా నివాసమని గర్వము నందకుమా బిడాలమా!
పనిగొని యామహీశులకుఁ బట్టముఁగట్టెడు వేళఁ బైపయిన్
మను కలభంబె గాంచుఁగద మండనసంపద లింపుమీఱఁగన్. (సత్య)

ఈ పద్యగతి చాలసొంపుగా నమరియున్నది.

శా. పిల్లీ! గర్వముఁ జెందఁ బోకు మెద భూభృద్రత్న గేహాంతరం
బెల్ల న్నీదని స్వేచ్ఛగాఁ దిరుగు చుర్వీశాలి పట్టాభిషే
కోల్లాసంబుల నూరికిం బయటగా నున్నట్టి గున్నేనుఁగే
చెల్లున్ మఁగళమండనంబునకుఁ జీ చీ నిన్నెవం డెంచునే. (దంటు)

ఇట మేధానిధులగు నవధానిగారు మార్జాలమును శార్దూల
గతిచే సధఃకరించి యున్నారు.

చ. నిరుపమసన్మణీగణఘృణీరమణీయనృపావరోధనాం
తరమున నేవసింతునను దర్పముఁబూనకుమా! బిడాలమా!
స్థిరగతి రాజవర్యు లభిషేకమునందులతిన్ బహిర్వస
త్కరివర పోతమే మిపులఁగాంచు నలంకృతి భాగధేయముల్. (కాక

ఈ చంపక సుమామోదము విబుధామోద ప్రదముగానున్న
యది.

అల్ప విద్వాంసు డొకఁడు రాజాశ్రయ ధైర్యముచే మహాపండి
తులతో డీకొనుటనుగాంచి గజాపదేశముగాఁ బండితరాయలు నుడివిన
శ్లోకము.

శ్లో. కేళిం కురుష్వ పరిభుంక్ష్వ సరోరుహాణి
గాహస్వ శైలతట నిర్ఝరకాననాని
గాఢానురక్త కరిణీకరలాలితాంగ!
మాతంగ ముంచ మృగరాజరణాభిలాషం.

తాంగ్లేయనిఘంటువులయందలి ఛందోఽనుబంధములయందుఁ
యున్నారు. రెండవది కాళేపండితుఁడు తన 'సంస్కృతవ్యాకరణ
సనుబంధమున నుదాహరించుకొనెను.

అ. సాతలూరు తామ్రశాసనము. [క్రీ. 9 వ శతాబ్ది]

౧. శ్లో. 'అరినృపవాజివారణపదాతిమహోగ్రబలరామమారుతః
పరకరిముష్టికాసికరుచిప్రవినాశనభీమసన్నిభః
గురుతరదీనభాగవతమానవమానితకల్పపాదపః
శరకరిగల్లభూమిపభుజాసిరిహాలిభుని ప్రహాపతే.'

శాసనపరిశీలకులచేఁ బరిష్కృతమగుపాఠమే యిట స్వీకరింపఁబ
భారతిలో శ్రీ లక్ష్మణరావుగారిపేరఁ బ్రకటితమైన సాతలు
తామ్రశాసన-విమర్శమునుండి ప్రకృతములగు కొన్నివాక్యము
నుదాహరింపఁబడును.

'గుణగవిజయాదిత్యుఁడు క్రీ. శ. తొమ్మిదవశతాబ్ద-ద్వితీయా
మున [క్రీ. 850-900] నున్నవాఁడని పూర్వచాళుక్యశాసనముల
సరించి స్థిరపఱుపఁబడినది. ఇందువలఁబట్టి చూడ తొమ్మిదవశతాబ్దమున
కే తెలుఁగుకవిత్వ ముండెననియు, శాసనములలోఁగూడఁ దెలుఁగు
ములు చెప్పుచుండిరనియుఁ దెలియుచున్నది. గుణగవిజయాదిత
నాఁడు తెలుఁగుకవిత్వము బాగుగ వృద్ధిలోనుండుటచేతనే సంస్
కవులకుఁ దెలుఁగునందువలెఁ బ్రాసయుక్తముగఁ బద్యములు చెప్పు
బ్రోత్సాహము కలిగెనని మనము నిశ్చయింపవచ్చును. [భారతి, I
1 సంచిక, ౯౭ పు. జనవరి 1924.]

'ఇందలిపద్యములలో నొకదానిలో విశేషము కలదు. కలివి
డఁబడు విష్ణువర్ధనుని వర్ణించుచు సంస్కృతమున నొక చంపకమా
వృత్తము చెప్పఁబడినది. దాని నాలుఁగుచరణములందును బ్రాసక
యతిమాత్రము సంస్కృతసంప్రదాయము ననుసరించియే యు
ఆంధ్రసంప్రదాయము ననుసరించి లేదు.

చంపకమాలావృత్తము సాంస్కృతికమైనను దానికి సంస్కృత వాఙ్మయమునందు విశేషప్రచారము లేదనుట యందఱకుఁ దెలిసినవిషయమే. సుప్రసిద్ధకవు లెవ్వరు దానిని వాడియుండలేదు. కర్ణాటాంధ్ర భాషలయందు నీవృత్తము విశేషముగఁ గాన్పించుచున్నది. అట్లే ద్వితీయాక్షరప్రాసవిషయమును. ఈరెండును దేశభాషలందుఁ గలవు. సంస్కృతమునందు లేవు. కావున పైపద్యము సంస్కృతమునందున్నను, అది దేశభాషాసంప్రదాయము ననుసరించి వ్రాయఁబడెననుటకు సందియము లేదు. అనఁగా తొమ్మిదవశతాబ్దమునందుఁ గుద్రవారవిషయములో, అనఁగా గుడివాడప్రాంతమునందుఁ దెనుఁగుకవులు ప్రాసయుక్తమైన చంపకమాలావృత్తమును రచించుచుండిరని మన యీసంస్కృతశ్లోకము వలన నూహింపవచ్చును. అప్పటికి వృత్తములలో యతి పాటింపఁబడుచుండెనో లేదో ఈపద్యమును బట్టి మనము నిశ్చయముగఁ జెప్పలేము. కన్నడమునందువలెనే యతినియమము తెనుఁగునందు మొదట లేకయుండెనేమో? భావిపరిశోధనలవలనఁగాని యీసంగతి తేలనేరదు'.

—భారతి ౯౧-౯౨ పు. (జనవరి 1924.)

ప్రాస, యతులనుగూర్చి యొకమాట. † సంస్కృతపద్యములలోఁ బ్రాసను బాటించుట నొక్కడనో లేకపోలేదు గాని ప్రాసనియమమును గీర్వాణకవులు పాటింపలేదనియే చెప్పవచ్చును. ఆంధ్రకవులకన్ననో యతిప్రాసలు నికపోవలములు. కష్టమో నష్టమో, తెనుఁగుపద్యముల నల్లుటకు నాంధ్రకవులు, వారినిబట్టి లక్షణకర్తలు నియమబాహుళ్యము నేర్పఱచిరి. సంస్కృతపద్యరచనమున కిట్టిచిక్కులు లేవు. సంస్కృతశ్లోకములలో యతిస్థానమునుండి నూతనపదము ప్రారంభము కావలెను. పదమధ్యయతి తెనుఁగుపద్యముల కలంకారప్రాయముగా నెంచఁబడును.

† ఈవిషయము కె. వి. యస్. దీక్షితులుగారు రచించిన 'యతిప్రాసములు' అను వ్యాసరాజమునఁ జక్కఁగ వివరింపఁబడెను. (భారతి, 8 సంపు. 2 సంఖ్య. 3-వ పు జూలై-1931)

సంస్కృతమునన్, పదమధ్యయతి యతిభ్రంశము, అపస్థయతి య
దోషముగాఁ బరిగణింపఁబడును.

సంస్కృత శ్లోకములలోఁ బ్రాసనియమము లేకపోలేదనుట
క్రింది యుదాహరణములం గనునది. కాని ప్రాసనియమము సంస్కృ
మున లేదనియో లేక బహువిరళమనియో చెప్పనగును.

భోజరాజకృత 'చంపూరామాయణము'—

1. 'ఖణ్డనాయ వసుధాధరధూమ్నః
పుణ్డరీకతుహినత్విషాం ద్విషామ్
దణ్డకావన మవాప రాఘవ
శ్చణ్డభానురివ మేఘమణ్డలమ్.'

—అయోధ్యా. 86 ప. (౧౭౭ పు. నిర్ణయసాగరప్రతి. 191

2. 'రక్షః సంఘట్టమార్జీకృతకనకమహాభిత్తిచైత్యోత్థధూల్యా
పక్షక్రాణా మకాలే పరణిమరుణయన్ వీరలక్ష్మ్యాసమేతః
రక్షః శూరాఖ్యశారాన్ క్షితితలఫలకే క్షేపణీయాం హనూమాన్
పక్షక్రీడాం విధాతుం దశముఖనగరీచత్వరే తత్వరేఽసౌ.'

—సున్దర. 38 ప. (౨౮౧ పు

మఱియు యుద్ధకాండమున (30 శ్లో, 3౨౩ పు.)

3. 'రక్షోఽవరోధవసతిమ్'

అను పద్యమున మొదటి రెండుపాదములలో నొకప్రాసయు,తు
రెండుపాదములలో వేఱొకప్రాసయుఁ బాటింపఁబడెను.

ఇఁకఁ దెనుఁగునందుఁ బాటింపఁబడు యతికంటె విలక్షణము
సంస్కృతమునఁ జూపట్టు యతికి, యతిభ్రంశమున కుదాహరణము
భర్తృహరి సుభాషితత్రిశతియందలి

'లభేత సికతాసు తైలమపి యత్నతః పీడయన్' —నీతిశతక-4 ప.

అనుపద్యమును జూడనగును. ఇట, ౧, ౨, ౪ వ పాదములలో
యతిభ్రంశము కానవచ్చును. 3 వ పాదమున యతిదోషము లేదు.

అ. శిశుపాలవధ—మాఘుఁడు. [క్రీ. శ. 750 ప్రాంతము]

౨. శ్లో. 'తురగశతాకులస్య పరితః పరమేకతురంగజన్మనః
ప్రమథితభూభృతః ప్రతిపథం మథితస్య భృశం మహీభృతా
పరిచలతో బలానుజబలస్య పురః సతతం ధృతశ్రియ
శ్చిరవిగతశ్రమో జలనిధేశ్చ తదాభవదన్తరం మహత్.'

—III స. 82 శ్లో.

మొదటి మూఁడుసర్గములకుఁ దెనుఁగుటీక తాత్పర్యములతో వావిళ్లవారు (1914 లో) ప్రకటించిన ప్రతిలోఁ బై శ్లోకమునకు మల్లినాథవ్యాఖ్యలో నిట్లున్నది—(3౯3 పు.)

"చమ్పకావళీవృత్తమ్. 'నజభజజా జరౌ హరయతిః కథితా భువి చమ్పకావళీ'—ఇతి లక్షణాత్. రచితేతి కేచిత్. 'నజభపురస్కృతా జజజరా రచితా భువి రుద్రదిగ్యతిః' ఇతి లక్షణాత్."

నిర్ణయసాగరముద్రణమున (క్రీ. 1917) నీభాగమిట్లు గలదు :—

"పఞ్చకావళీవృత్తమ్. 'నభజ (జభ ?) జజా జరౌ నరపతే కథితా భువి పఞ్చకావలీ' ఇతి లక్షణాత్. ధృతశ్రీవృత్తమితి కశ్చిత్. 'నభజ (నజభ ?) పురస్కృతా జజజరా రచితా భువి రుద్రదిక్పతిః' (గ్యతిః ?) ఇతి లక్షణాత్.' దీనిని బట్టి యీవృత్తమునకు-పంచకావళి ధృతశ్రీ, రచిత-అను నామాంతరములు గలవని తెలిసెడిని. కాని పంచకావళి యను పదమున కర్థము దుర్బోధముగానున్నది. ఈవృత్తమునకు సరసీవృత్త మనియు సంజ్ఞరని మోరేశ్వరకాళేపండితుఁడు వ్రాసియున్నాఁడు.

ఇ. కావ్యాలంకారసూత్రవృత్తి—వామనుఁడు. [క్రీ. శ. 750—800]

3. శ్లో. 'మలయజరసవిలుప్త (విలిప్త?) తనవో నవహారలతావిభూషితాః
సితతరదన్తపత్రకృతవక్త్రరుచో రుచిరామలాంశుకాః
శశభృతి వితతధామ్ని ధవలయతి ధరామవిభావ్యతాం గతాః
ప్రియవసతిం ప్రయాన్తి సుఖమేవ నిరస్తభియోఽభిసారికాః.'

సంవత్సరాదిసంచికలో పాలకురికి సోమనాథునిఁగూర్చి వ్రాసిన వ్యాసములో నన్నెచోడుఁడు పాలకురికి సోమనాథునకంటె నర్వాచీనుఁడను నభిప్రాయమునుబ్రకటించితిని. దీనిపయినామిత్రులుకీర్తిశేషులు శ్రీ నడకుదిటి వీరరాజుగారు"కవిరాజశిఖామణికాలనిర్ణయము"అనువ్యాసములో గుమారసంభవమునందలి ప్రాంతపదములఁబట్టి నన్నెచోడుఁడు నన్నయకంటెం బూర్వుఁడనుతమనిశ్చయమును దెలియఁబఱుచుటచే నావ్రాఁతలకు సమాధానముగా సోమనాథుఁడే నన్నెచోడుననుకరించెనని వ్రాసిరి. నన్నెచోడుఁడు నన్నయకంటెఁ బ్రాచీనుఁడో లేక సమకాలీనుఁడో యని బలవత్ప్రమాణములచే నిర్ణీతమయినప్పుడు శ్రీ వీరరాజుగారి యభిప్రాయము నామోదించుట కెట్టియభ్యంతరమునులేదు. అది పొసఁగనప్పుడు నన్నెచోడ సోమనాథులిరువురిలో నెవరు ప్రాచీనులనునది సందిగ్ధ విషయమే యగును. పూర్వోదాహృతమయిన రెండవమల్లిచోడుని పెదచెఱుకూరు శాసనమునఁ బ్రసక్తుఁడైన మొదటి నన్నెచోడుఁడే మనగ్రంథకర్తయైనచో నాతనికాలము క్రీ. శ. 1170 ప్రాంతమగును. అప్పుడు నన్నెచోడ సోమనాథు లించుమించుగ సమకాలీనులగుదురు. ఉభయులు వేర్వేఱు ప్రాంతములందుండినవారు. ఇరువురిమధ్యఁ దగినంత కాలవ్యవధిలేనిచో వారిగ్రంథములు వ్యాప్తమగుటకు నొకరికావ్యము మఱొకరుచూచుటకు నవకాశము కలిగెనా యనికూడ విచారింపఁదగును. కావున నిదమిత్థమని నన్నెచోడునికాలము నిర్ణయమగువఱకు సోమనాథుఁడే తిక్కనకువలె నీతనికిఁ గూడ నలువదియేఁబది సంవత్సరములు ముందుండెనేమో యని నేను దలంచెదను.

సాదృశ్యములు.

కృత్యవతరణిక.

బసవలింగముకృతి పతియఁటె కృతియు
రసికతఁబండితారాధ్యచరిత్ర

మఱిపాల్కురికి సోమనార్యుఁడు సుకవి
యఁట కథాశ్రోతసూరామాత్యుఁడట్టి
కృతిపతి కృతికవి కృతికథాశ్రోత
క్షితిఁ జెప్పనొప్పదే శివభక్తసభల

(సోమనాథుఁడు)

చ. రవికులశేఖరుం సుకవి రాజశిఖామణి కావ్యకర్త స
త్కవి భువి నన్నెచోడుఁడఁట కావ్యము దివ్యకథం గుమారసం
భవమఁట సత్కథాధిపతి భవ్యుఁడు జంగమమల్లికార్జునుం
డవిచలితార్థయోగధరుఁ డట్టి వినంగొనియాడఁ జెల్లదే.

(నన్నెచోడుఁడు)

గద్య.

ఇది యసంఖ్యాతమాహేశ్వర దివ్య
పదపద్మసౌరభ భ్రమరాయమాణ

(సోమనాథుఁడు)

ఇది శ్రీమజ్జంగమ మల్లికార్జునదేవదివ్య
శ్రీపాదపంకజభ్రమరాయమాణ.

(నన్నెచోడుఁడు)

వేశ్యమాతవర్ణన (మహాలునికథ)

నెట్టన నేలకు నింగికి సూత్ర
పట్టె మోఁకాళ్ళను బట్టతలను
ముడివెట్టఁ దనసీఁడఁ గడసంగఁ బొలి
వడి నెంసమాపుల కడకాళ్లు గట్టఁ
బాయక రెంటుగాఁ బొటడు నీరు,
వ్రేయఁ బుల్లుస్నగో రోయనియమ్మ
ఆనార యొలువఁజ బ్రాలిపైఁ గ్రుం

నేనుంగు పురుడోయ నిసుకత్రాడ్వేన
లలి గోస దిశలు తాలములు వాయింపఁ
జెలఁగుచు రోఁకటఁ జిగురులు గోయఁ
గలివెన్న పుచ్చఁ గొండలు దొంతిఁ జేర్ప
నిల మంచు కుంచాలఁ గొలువ రేవగలు
సేయు నాకసమునఁ జిత్రరూపములు
వ్రాయ వాయువుఁ బట్ట వడగండ్లగుళ్లు
గట్ట వెన్నెలగుంపు గాఁ జేయఁ బుట్టి
పుట్ట నప్పుడ నేర్చు బుద్ధుల ప్రోఁక
కోలాసకత్తియు గోనములప్రోడ
యూ లంజె తల్లి దా నల్లునిఁ జూచి

(సోమనాథుఁడు)

సీ. నేలయునింగియుఁ దాలముల్ వాయింప
నెండమావులఁబట్ట బండతలయు
మోఁకాలుముడివెట్ట రోఁకటఁజిగుళులు
గోయఁ జట్రాతిపైఁ గ్రుంకనిసుపు
లేకచిత్రమువ్రాయు నాకాశమునఁదాఁప
రములిడ మంచుఁగుంచములఁగొలువ
నేనుంగు పురుడోయ తానారఁగోనగాలి
గంటిడనిసుమునఁ గట్టుదాల్ప
నీరినడుము ద్రెంప ᵎ నేలఁదెన్నుండిచే
వెల్పఁగలియుఁద్రచ్చి ᵎ వెన్నగొనఁగఁ
గడవనేర్పుగలిగి ᵎ కందుపుమానఁడై
కత్తిగొంటులయిన ᵎ యత్తగంతు.

(నన్నెచోడుఁడు ఆ. 8 వ 135.)

భంగిపోలె, కరణిపోలె మున్నగు సోమనాథుని ప్రయోగములు నన్నెచోడుని గ్రంథమున విరివిగఁ గానవగును. క్రియావిశేషణములలోఁ గర్త్ర్యర్థమునఁగర్మణ్యర్థముల నుపయోగించుట సోమనాథునకుఁ జాలఁ బరిపాటి. మచ్చున కొకయుదాహరణము చూపుదును "నమస్కృత భావపరంపరావసానమహితదేశ" (అక్షరాంకపద్యములు). ఇచ్చట నమస్కరించు,అనుసర్థమున నమస్కరింపఁబడు అనుసర్థమిచ్చు"నమస్కృత" అను కర్మణ్యర్థరూప ముపయోగింపఁబడినది. ఇట్టి ప్రయోగములుచేయుటలోఁగూడ నన్నెచోడుఁడు సోముని ననుసరించినాఁడు. చూడుఁడు.

అఖిలసుధీలోకానందిత కల్పానోకహుఁడు.

(ఆ. 3 ప. 244)

నిఖిలకులాచల ప్రభావ విజిత రజత శిఖరిశిఖరమణి రమ్యహర్మ్య తలాలంకృతోత్తుంగసింహాసనాసీనుఁడు (ఆ. 3 ప. 245)

సీసపద్యరచనమునందువలెనే కందపద్యరచనమునఁ బ్రతిపాదమునకుఁ బదము లెచ్చటి కచ్చట విడిపోవునట్లు కూర్పుచేయు సంస్కారముగూడ సోమనాథుని యనుభవసారమునఁ బ్రారంభమయ్యెనని "పాలకురికి సోమనాథకవి, అనుభవసారము" *అను వ్యాసమున వ్రాసియుంటిని. నన్నెచోడునికందములలోఁగూడ నీసంస్కారానుకరణము వ్యక్తమగును.

ఇఁక నన్నెచోడుని కర్ణాటక కావ్యానుకరణములఁగూర్చి విచారింతము-"హరహాసాకాశగంగాత్యమలజల" అను నన్నెచోడుని యంకితాంకపద్యము (ఆ. 4 ప. 475) క్రీ. శ. 1124 లోఁ త్రైలోక్యమల్లుఁ డొకశైవమఠమున వెలయించిన కన్నడశాసనములోనిపద్యమున కించుమించుగఁ బ్రతిబింబముగానున్నది. క్రీ. శ. 1100—1150 ప్రాంతమందుండిన నాగచంద్రుని మల్లినాథపురాణము, రుద్రభట్టుని జగన్నాథ విజయము ననుకర్ణాటకకావ్యములఁ దిలకించినచో నన్నెచోడుని పద్యములు కొన్నిటికి మాతృక లనఁదగిన పద్యములందుఁ గానవచ్చుచున్నవి. నవ

* ఆంధ్రసాహిత్యపరిషత్తు రజతోత్సవసంచిక.

మాశ్వాసమందలి "కరలతలందంద కామపాశంబుల నదిమిబాధించ చున్నట్లుబిగియు (ప. 348) అను పద్య మిందుకు దృష్టాంతము. జైనుల శబ్దార్థచౌర్యమునకు వెఱవరనియు నన్నెచోడుని పద్యములఁబట్టిన యాకర్ణాటకకవులు తమపద్యములరచించిరనియు శ్రీ రామకృష్ణకవిగార వ్రాసిరి. పూర్వకవీంద్రారాధనరూపకమగు నిట్టి స్వల్పపద్యభావానుకరణ ములఁబట్టి కవులకు గ్రంథచౌర్యదోష మారోపించుట సరిగాదని నావ నవి. తెలుఁగు వచ్చునా రాదా యని సందేహింపఁదగిన రుద్రభట్టా కర్ణాటకవులు నన్నెచోడుని గ్రంథమును జదివియే తమపద్యములవ్రా రనుటకంటె, ద్రావిడకర్ణాటకావ్యపరిజ్ఞానముగల నన్నెచోడకవిరా శిఖామణియే కర్ణాటకగ్రంథములనుండి యాభావములఁ గైకొనెన తలంచుట సమంజసమని పలువురు సహృదయుల యభిప్రాయము.

పూర్వోక్తమయిన నాయభిప్రాయమునకు సాధకముగా నిదివఱక విమర్శకులు తడవియుండని కొన్ని నూతనాంశములనిప్పుడు ప్రకటించు చున్నాను. నన్నెచోడుఁడు తనగురువు జంగమమల్లికార్జునునకు శివ నకు నాశ్వాసాద్యంతపద్యములలోనభేదాధ్యవసాయమొనర్చుటయేగాక కథామధ్యమునఁగూడ నాతనిని జిత్రముగఁ బ్రవేశపెట్టుట పాఠకు లెఱుంగనిదికాదు. పార్వతీకల్యాణమహోత్సవసందర్భమందలి యీ క్రిందిపద్యములఁ జూడుఁడు.

చ. ......వి భ్రమగతివచ్చిచూచెనొక భామినిజంగమమల్లికార్జునున్.

(ఆ 8 ప 61)

గీ. మగువ జంగమ మల్లయఁ దగిలిచూచి

(ఆ 8 ప 62)

ఇట్లే యీవివాహవైభవ వర్ణనాదికములలో నాకాలమునకుఁ జెందని నవనాథసిద్ధులను గూడ నన్నెచోడుఁడీక్రిందిపద్యమునఁ బ్రవేశ పెట్టినాఁడు.

మ. శివు గౌరీసహితంబు సన్నుతములన్ జింతించి మైతెంచి భై
రవయోగీంద్రులఁ గొల్చి యోగినుల వీరవ్రాతమున్ దన్పి యా
నవనాథాదులనాదిసిద్ధులకు నానందించి వందిచ్చి యా
సవపాత్రల్ సతులర్థి నెత్తికొని యాస్వాదించి మోదించుచున్.

(ఆ 9 ప 327)

ఈనవనాథులెవరు ? ఎప్పటివారు ? అనువిషయముల విచారించి నచో నన్నెచోడునికాలనిర్ణయమునకుఁ గొంతయవకాశము దొరకునే మో యని నాయాశయము. గౌరనామాత్యవిరచితమగు నవనాథచరిత్ర మను ద్విపదకావ్యమును నూతనముగా మదరాసు విశ్వవిద్యాలయము వారీనడుమఁ బ్రకటించియున్నారు. ఇది శ్రీశైలమందలి వీరశైవభిక్షావృత్తిమఠమున కధీశ్వరుఁడగు ముక్తిశాంతభిక్షావృత్తి యతీశ్వరుని యాజ్ఞానుసారముగఁ క్రీ॥ శ॥ 1430 ప్రాంతమున రచింపఁబడినది. శ్రీగిరికవి రచితమగు పద్యకావ్యమునుబట్టి తానీద్విపదకావ్య మొనర్చితినని గౌరన చెప్పికొనినాఁడు. ఈశ్రీగిరికవి యెప్పటివాఁడో సరిగా నిర్ణయింపరాకున్నది. శ్రీగిరిరచితములని మఱిరెండుగ్రంథములు శ్రీగిరిశశతకము, శ్రీరంగమాహాత్మ్యము లక్షణగ్రంథాదులలో నుదాహృతములయినవి. పాలకురికి సోమనాథునకుఁ బ్రత్యర్థిగానుండి తరువాత నాతనికి శిష్యుఁడయి వీరశైవమును స్వీకరించిన చక్రపాణిరంగనాథుఁడే మొదట శివద్రోహమువలనఁ గనులుపోయినప్పుడు "నయనరగడ" "శ్రీగిరిశశతకము" మున్నగుకృతులలో శ్రీగిరిని వర్ణించి నేత్రములు వడసినతరువాత శ్రీగిరినామమును వహించెనేమోయని నాయనుమానము. ఇది పరిశోధింపఁ దగినవిషయము. నేనెఱిఁగినంతవఱ కాంధ్రకవులలోఁ బాలకురికి సోమనాథుని మొదటస్తుతించినవాఁడు పదునాల్గవశతాబ్దియుత్తరార్థప్రాంతమం దుండి శివయోగసారమును రచించిన కొలనిగణపతిదేవుఁడు.

క. అసమ శివభక్తిరసమా
నసుఁడగు పాల్కురికిసోమ నాథునిఁ గవిరా

జనమున్నతయశస్సద్యః
ప్రసాదియగు చక్రపాణి శ్రీరంగనం గొలుతున్.

అని యొక్క పద్యమునందే సోమనాథరంగనాథుల నాతఁడు
తించినాఁడు. కాని నన్నెచోడుని నాతఁడుగూడఁ బేర్కొనలేదు. గౌరన
గ్రంథమును గేవలము శ్రీగిరికావ్యమును బట్టియే రచించినట్లు కాన
చును. శ్రీగిరిగ్రంథమునకు వేఱొకమూలమున్నట్టులాతఁడు చెప్పలే
నవనాథులకాలమును జారిత్రకదృష్టితో నిర్ణయించుటకుఁ గొన్ని
ధారములు గౌరన గ్రంథమునఁ గలవు. వారుసాధించిన సిద్ధవిద్యను
చిరజీవులై యీనవనాథు లెల్లకాలములందుండిన నుండవచ్చునన
వాదముతో మనకుఁ బ్రసక్తి లేదు. వారు కేవలకల్పితపురుషులే క
చారిత్రకపురుషులు కారను మిథ్యావాదులతో నంతకంటెఁ బ్రసక్తి లే
గ్రంథస్థాధారములఁ బట్టియు నితరప్రమాణములఁ బట్టియు మన
వారి కాలమును నిర్ణయింతము. ఈనవనాథసిద్ధులలోఁ బ్రథముఁడు
సిద్ధుఁడు నయినవాఁడుమీననాథుఁడు. ఇతనికే మత్స్యేంద్రనాథుఁడని మ
యొకపేరు. నవనాథులలో నితనికిఁ బ్రియశిష్యులయిన సిద్ధులు (1) చ
రంగి (రాజరాజనరేంద్రుని పుత్రుఁడు సారంగధరుఁడు) (2) గోరక్షుఁడు
వీరిరువురు మాళవదేశమువారనియే గ్రంథమునఁగలదు. సారంగధరక
యీ దేశమునకుఁ జెందినట్లే యందువర్ణితమయినది. మీననాథుని శిష
గ్రగణ్యుఁడగు గోరక్షుని ప్రశంస, క్రీ। శ॥ 1165 ప్రాంతమువాఁడని కొ
దఱు, క్రీ॥ శ 1430 ప్రాంతమువాఁడని మఱికొందఱు తలంచు చామరస
రచించిన కన్నడప్రభులింగలీలయందును దానియనువాదమగు పిడుప
సోమనాథుని తెలుఁగు ప్రభులింగలీలయందును గూడఁ గలదు. సిద్ధ
ద్యయందెంత యుత్తీర్ణుఁడయినను మాయనుగెల్చు మోక్షవిద్యనాతఁడు
అల్లమప్రభునివలన గ్రహించి తరించినట్టులా గ్రంథములలోనున్న
ఈయల్లమ గోరక్షుల సంవాదము పూర్వాంతగాలేకయే నవనాథచరిత్ర
మునఁ గూడఁ గూర్పఁబడినది. అల్లమప్రభువు క్రీ॥ శ॥ 1168 ప్రాంతము

వెలసిన వీరశైవమతోద్ధారకుఁడగు కల్యాణబసవేశ్వరునకు సమకాలీనుఁడయినట్లు బసవపురాణ ప్రభులింగలీలలవలన వ్యక్తమగుచున్నది. మఱియు నవనాథచరిత్రమున వర్ణితుఁడయిన వ్యాళిసిద్ధుఁడను మఱియొక సిద్ధనికథలో నాతఁడు తనసిద్ధవిద్యాప్రకటనసందర్భమునఁ గల్యాణపట్టణమేలు*బల్లహుఁడను రాజొనర్చిన ద్రోహముకతనఁ బ్రాణములు గోల్పోయి ప్రాణావసానసమయమున నాబల్లహుఁడు నాతని సంతతియు నిర్వంశముగ నశింతురుగాకయని శపించినట్లు చెప్పఁబడినది. కల్యాణపట్టణము నేలిన యీబల్లహుఁడు బసవేశ్వరుని యేలికయగు బిజ్జలుఁడే (1145-1168) యని వేఱచెప్పనక్కఱలేదు. సోమనాథుని బసవపురాణపండితారాధ్యచరిత్రములందలి యీక్రిందిపంక్తులవలన నదివ్యక్తమగును.

“పిరువారన కల్లవారునుగూడి కే ధారుణీశ్వరుసభాస్థలికేఁగి మ్రొక్కి-
బల్లహా! వినుము నీపట్టణంబునను బ్రల్లదుండొకచాకి బత్తుండనుచు

(బసవపురాణము-మడివాలు మాచయ్యకథ)

కల్యాణమున కభిగమనంబు సేయఁ కే గల్యాణమునభక్తి గజిబిజిపర్చె
బల్లహుబిజ్జలు భంజించిరంత కే బల్లిదుల్ జగదేవ మల్లబ్రహ్మాయులు.

(పండితారాధ్యచరిత్ర-మహిమ ప్రకరణము)

సోమనాథుఁడు బసవపురాణమున బిజ్జలుఁడు శివద్రోహకారణమున బసవేశ్వరునిచేఁ ద్యజింపఁబడి యూతని శాపానలమునకు గుఱియై తత్ఫలముగ నసతికాలములో సపుత్రముగ నశించెనని చెప్పియున్నాఁడు. సోమనాథునకుసమకాలీనుఁడో యించుకతరువాతివాఁడో యగు శ్రీగిరికవి కూడఁ దన నవనాథచరిత్రమున బిజ్జలుని వంశనాశనమునకు మఱొక సిద్ధశాపమును గూడ సిద్ధపఱిచెనని తెల్లమగుచున్నది. కావున నవనాథచరిత్రమునుబట్టి యూసిద్ధులలోఁ గొందఱయిన క్రీ. శ. పదిరెండవశతాబ్దియుత్తరార్ధమున బసవేశ్వరునికాలమున వెలసినట్లు కానవచ్చుచున్నది.

* గ్రంథప్రకాశకులు దీనిని “బల్లక” యని ముద్రించినను దప్పొప్పులపట్టికలో “బల్లహ” అను పాఠము నొసంగిరి.

క్రీ. శ. 1275-1296 ప్రాంతముననుండి "దీపిక"యను సంస్కృతగ్రంథ
ను రచించిన జ్ఞాననాథుఁడు గురుపరంపరయందు వర్ణించుచు మత్స్యేం
నాథునకుఁ దనకుమధ్య గోరక్షనాథ, గగననాథ, నివృత్తినాథుల
ముప్వురను బేర్కొనినాఁడు. మత్స్యేంద్రుఁడను మీననాథున కీతఁ డ
దవతరమువాఁడని యిందువలన వ్యక్తమగును. దీనిని బట్టి కూడ మీ
నాథగోరక్షనాథులు క్రీ. శ. 1150-1170 ప్రాంతమువారగుదురు. నవ
థచరిత్రమున వర్ణితులయినవారుగాక శైవసిద్ధులగు నవనాథులు మ
రును గానవచ్చుటలేదు. మహారాష్ట్రభాషలో నొక నవనాథచరిత్రమ
న్నదనియు నందలి సిద్ధులు వైష్ణవసంప్రదాయమువారనియు వారు త
వాత వెలసినవారనియుఁ దెలియుచున్నది. శైవసిద్ధులే మొదటివార
ప్రమాణబుద్ధిగలవారు నిర్ణయించుచున్నారు. ఈవిషయములనెల్ల నాల
చింప శ్రీగిరినవనాథచరిత్రమును జూచియే నన్నెచోడుఁడు పయిపద
మున నవనాథసిద్ధులను బేర్కొనియుండుననియు దీనినిబట్టికూడ నాతఁ
పాలకురికి సోమనాథునకు శ్రీగిరికవికిఁ దరువాతనే వెలసియుండుననియ
దోఁచకమానదు. విజ్ఞులీవిషయమును లెస్సగాఁ బరిశోధించి సత్యనిర్ణ
మొనర్తురుగాక.

అథర్వణుఁడుకూడఁ దన త్రిలింగశబ్దానుశాసనమునఁ గ్రీ॥ శ
1170 ప్రాంతమందు శబ్దశాసనమును రచియించిన హేమచంద్రునిఁ బఀ
మాఱులు స్మరించుటచేఁ బాలకురికి సోమనాథునకుఁ దరువాతివాఁడ
ట విస్పష్టము. అతఁడు భారతమును విరాటపర్వమునుండి రచించుట
తిక్కనకు సమకాలీనుఁడో లేక యించుక పూర్వుఁడో యగునని
నానుడియేగాని యందుకుఁ దగిన ప్రమాణములు కానరావు. అతఁ
తిక్కనకంటె నర్వాచీనుఁడే యని యేర్పడుచో నాతఁడు రచించిన ఛం
మున నన్నెచోడుని పద్యములును "మగణమ్ము గదియురగణము...
అను పద్యమును గానవచ్చినను శ్రీ లక్ష్మీపతిశాస్త్రిగారు తలంచిన
తిక్కనయుద్ధవర్ణనములందలి యనుకరణములఁ బట్టి నన్నెచోడుఁడు తిక్క

కుఁ దరువాత సమీపకాలమున నుండెనని తలంచుటకూడ సమంజసమే యగును. పాలకురికి సోమనాథునకుఁ దిక్కనకు మధ్య విశేష కాలవ్యత్యాసము లేదు. కాకతీయ గణపతిదేవుని సభకుఁ దిక్కన యేఁగినపుడు సోమనాథుఁడప్పటికి వృద్ధుఁడయ్యుఁ దానుగూడ నచ్చటి కేతెంచినట్లు కొన్ని ప్రమాణములున్నవి. ఇది నిజమయినను గాకున్నను నిరువురు సమీపకాలస్థులనుటకు సందియము లేదు.

మహాశయులారా! నన్నెచోడుఁడు నన్నయాదులకుఁ దరువాతివాఁడై నంతమాత్రమున నాతని గౌరవమునకు భంగము లేదు. మన మాతనిని బూజించునది యాతని కవితాతత్త్వమునుబట్టియే గాని కాలతత్త్వమునుబట్టి గాదు. "పురాణమిత్యేవ నసాధుసర్వం నచాపికావ్యం నవమిత్యవద్యం" అని కవికులగురుఁడు ఘోషించినాఁడు. "కాలోహ్యయంనిరవధి ర్విపులా చపృథ్వీ" సత్యమెన్నటికయిన బయల్పడకమానదు. మాయ యెంత యావరించినను దానిని జీల్చికొని తన నిత్యసహజతేజమును బ్రసరింపఁ జేయుటయే దాని నైజము. కావునఁ బండితులు కేవలము చారిత్రకదృష్టితో సత్యముదెసనే మనముఁ బఱపి యథార్థనిర్ణయమునకై యత్నింతురుగాకయని సవినయముగఁ బ్రార్థించుచున్నాను.

ఓం తత్సత్.

సుభాషితభూషణయుగళము.

సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

ప్రాక్తనకాలమందైనను, అద్యతనసమయమందైనను ఘన జీవనబిందువులు స్వాతిని శుక్తిపుటములఁబడి, యాణిముత్తియములై వె యునటుల, కవిఘనసూక్తులు సాహితినిఁ గృతిపుటములఁబడి, సుభా షితమౌక్తికములై తనరారుచున్నవి. ముక్తాపరిణామమునకు వలెన సూక్తిపరిణతికిని కాలసరణికారణము కాదు.

అందుచేఁ బ్రాచీనకావ్యములకే విలువకలదు కాని, ఈనాటి కబ్బముల కట్టి నీటు రానేఱదని తలంపఁదగదు. కావుననే కాళిదాసవిద్వ న్మౌళి "పురాణ మిత్యేవ న సాధుసర్వం నచాపికావ్యం నవమిత్యవద్యం" అని ప్రకటించియున్నాఁడు. ఇందుచే సారకోవిదులగు చదువరులు గుణ ములఁ జాటింతురు కాని ప్రాఁగ్రొత్తల గణింపరను సంగతి విదితమగు చున్నది.

నిజమాడవలసినచోఁ బ్రత్యూషమున నిద్రాముద్రితములై కాసారవారితరంగసంచారములచే నిలకడలేక యూఁగాడు సరసిజకోరక ముల వరానురాగసుందరములగు కరస్పర్శలచే వికసింపఁజేసి, సౌందర్య సౌరభ్యసౌకుమార్యాదిసంపదలఁ దళుకొత్తఁజేయువాఁడే దినకరుఁడు. వ్యాకులతాముకుళితములై సంసారసాగరభంగాహతులచే స్థిరతలేక డోలాయమానములుగానున్న మానవజీవితరాజీవముకుళముల మనో హరభావభాసురములగు కవితాకల్పనములచే వికసింపఁజేసి ధైర్యౌ దార్యగాంభీర్యాదిగుణసంపదల నందఁజేయువాఁడే కవిభాస్కరుఁ డని పలుకవలయును.

అయనభేదములచే వేఱువేఱుకోచులతో నలరారు రవిమండల ములచాడ్పున సమయభేదముచే భిన్నభిన్నరుచులతో విరాజిల్లుచున్న

రెండు ఖండకావ్యమండనముల సహృదయులగు కవిసోదరు లుభయు లాదరముతో నాకొసంగియుండిరి. ఆకృతియుగళియందొకటి ధీరలలితుఁడగు దేవకుమారుఁడొకఁడు నిజప్రణయినికి నీరదద్వారమున నందఁజేసిన శ్రోత్రపేయమగు ప్రణయసందేశము. మఱియొకటి ధీరశాంతుఁడగు మానవనందనుఁ డొకఁడనురాగబద్ధయగు ముద్దియకుఁ దెలియఁజేసిన మనోహరమగు ప్రేమోపదేశము.

ప్రాథమికకావ్యరచయితలు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి మహాశయులు. ద్వితీయకృతినిర్మాతలు శ్రీరాయప్రోలు సుబ్బారాయ మహోదయులు. మొదటిగ్రంథమునకు "మేఘదూత" అని నామధేయము. రెండవ పుత్త్రమునకు "తృణకంకణము" అని పేరు.

ఈ కబ్బంపుజంటలో మొదటిదానియందు నాయకుఁడొకఁడే ప్రత్యక్షమగుచున్నాఁడు. ఈతఁడు శాపవశమున నిలువీడి యెడవినిఁబడి నిజమనోరమానురాగవివశుఁడై క్రుమ్మరు కాముకుఁడు. రెండవదానియందు నాయికానాయకు లుభయులు సాక్షాత్కరించుచున్నారు. ఈయువతీయువకు లిరువురు నిజహృదయజనితములగు ప్రేమగరిమ లొండొంటితో మేలవింపకమున్నే వీఁగిపోయిన బైరాగులు.

ఆదికావ్యమునందు నాయకుఁడు ముంజేతిపైఁడికడియము జారరిక్తప్రకోష్ఠముతో నడయాడుచున్నాఁడు. ద్వితీయకృతిని నాయిక, మొదటఁగట్టఁబడిన పట్టుదారంపుతోర మొదిగింపఁబడి యటఁగూర్పఁబడిన తృణకంకణముతోఁ జూపట్టు మణికట్టుతో నొప్పారుచున్నది.

మేఘదూతరచయితలు ప్రాచీనసాహితీమర్యాదాలోలురు. కావుననే పూర్వసాంప్రదాయానుసారము తమకు విద్యాప్రదానమొనర్చిన గురులఁ గావ్యాదినిఁ బ్రస్తుతించి యున్నారు. తృణకంకణస్రష్టలు నవ్యసాహిత్యసాంప్రదాయలోలుపురు. కావున నవీనరీతినిఁ గృత్యాదిని తమ కానందప్రదులగు కవికుమారుల నుతించియున్నారు.

మొదటికావ్యమునకుఁ గృతిపతులు సుప్రసిద్ధయశస్సాంద్రు
శ్రీశ్రీ విక్రమదేవవర్మ మహారాజావారు. రెండవగ్రంథమును గృతి
పది నీరదసుత. ఈపె నవీనోదిత యగుటచే నవిదితచరితగా నున్నయది
కావ్యద్వయమునందును నాద్యంతము లవిదితోదంతాంతములై వె
చున్నవి.

వైద్యశిఖామణి యోషధిమూలముల సంగ్రహించి చ
చక్కెరపాకముతోఁ జేర్చి, యారోగ్యప్రదమగు రుచ్యరసాయనము
మార్చునట్లు శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారు, 'మేఘ' మూలముల స్వీక
తెలుఁగు తేనెపాకముతోఁ జొనిపి లలితసుందరమగు ననువాదరస
ములుగా సమకూర్చియున్నారు. శ్రీ సుబ్బారావుగారన్ననో పర
నిజమేధామహిమచే నపూర్వవస్తుసృష్టిని జేయునట్లు స్వధీశక్తిచేఁ
కంకణకృతిని సొగసుమీఱ నిర్మించియున్నారు.

దూతను "పురుషుఁడొక్కరుఁ డొంటిగ్రుమ్మరుచునుండె...
అని యున్నటులనే కంకణమున "పడంతియొకర్తు కాల్నడకన బోవు
... ..." అని మొదట్టుచున్నది. దీనింబట్టిచూడ రాయప్రోలు
కాళిదాసమేఘసందేశమును మనసున నిడికొని కంకణారంభము సా
నటులఁ దోఁచుచున్నది. "కశ్చిత్కాంతా విరహగురుణా స్వాధికారా
మత్తః" అను మేఘపద్యఛాయనే వీరితెలుంగు పద్దెముకూడ నడ
"కాచిత్కాంతా విరహగురుణా స్వాభిలాషేణ ముగ్ధా" అని వీరిపద్దె
సంస్కృతములోని కనువదింపవచ్చును. కేవలము దూతకంకణము
గల సామ్యభేదవాదములతోఁ గాలముగడపుటకంటె పాఠకమహా
లకుఁ గావ్యద్వయసాహితీమాధుర్యములఁ జవిజూపుట సమంజ
తలంచి యుభయకావ్యములనుండి కొన్నిపద్యరత్నములఁ గ్రో
నెంచితిని. అందు ముందు దూతయందలి పద్దెంపు పసందుల వి
పిమ్మటఁ గంకణమునందలి నుడికారంపుసొంపులఁ బ్రకటింతును.

సీ. "లలితంబగు ప్రియంగులతఁ జూచి తలయూఁచు
గనులారఁ జిఱుతరంగముల నరయుఁ
బుష్పగుచ్ఛముల సొంపుల నెంచి పులకించు
బర్హిబర్హము సారె బాఱఁజూచుఁ
బరిపక్వబింబంబుఁ బలుమఱుఁబరికించు
నలికిన లేటి చూడ్కులను వలచుఁ
దలిరుటాకుల మెత్తఁదన మిచ్చఁగడుమెచ్చుఁ
జిలుకపలుకులకుఁ జెవియొసంగుఁ
బ్రకృతిసౌందర్యతత్త్వార్థపారపఠన
రీతియో, కాక, పూర్వానుభూతరమ్య
వస్తుసంస్మరణక్షణపరవశతయొ;
కవికుమారుఁడో, యాతండు కాముకుండొ !"

ఈపద్యము మూలానువాదము కాదు. అయినను శాపమునకుఁబూర్వము నాయకునకు ననుభూతములై యున్న మనోహరవిషయములు, క్రమవికసితంబు లగునటుల నిట నాటవికవస్తుసందర్శనవ్యాపారములు నీటుగాఁ జిత్రింపఁబడినవి.

ఉ. "అత్తఱి నొక్కవారిధర మంబరసీమ నలంకరించి యు
వ్వెత్తుగ నట్టిట్టుల్ మసలి యించుకయించుక డిగ్గవాఱి భూ
భృత్తటి నావరించెఁ దనియింపుల నచ్చెలిఁ జేరవచ్చి రే
కెత్తిన ప్రేమఁ గౌఁగిటఁగదించెను నెయ్యుని తియ్య మొప్పగన్."

సుమమంజరిని మనోహరమగు మధుబిందుసందోహసంపదయు మెత్తని నెత్తావిసిరియుఁ గలసియుండునట్లీ పద్యమున గంభీరమగు భావగుంభనమును సుందరమగు పదలాలిత్యమును వెలయుచున్నవి.

చ. "తమకృషి కెల్ల మూలమగు దైవమ పీవని పల్లెతొయ్యలుల్
బొమలవిలాసముల్ నెఱుపు పోఁడిమి నేరని ప్రేమచూడ్కులన్

గమికొని చూడ, మూలమనఁగాఁదగు క్షేత్రముఁ జక్కనెక్కినే
రిమి తగ శీరకర్షణపరిమళ మచ్చట వెల్లిగొల్పుమా."

ఈపద్యగుంభనము పొగడపూలయల్లికవలె నామోదావహమై యున్నది.

గీ. ప్రీతి రణభూమి కసువు లర్పించి నట్టి
భరతపుత్రుల రక్తప్రవాహతతులు
పాఱి పాయలు గట్టిన పట్టులచటఁ
గన్పడును, నేటికిని మేను గగురుపొడువ.

గీ. వరుస నచ్చటఁ బోడకట్టు భారతీయ
కదనవీరకపాలకంకాళసమితిఁ
గన్నులారగఁ నొకపరి కన్నఁ జాలు
బందకైన మగంటిమి పరిఢవిల్లు.

ఈపద్యఖనులఁ దళుకొత్తుచున్న శౌర్యగుణరత్నకాంతులు మనము మఱపోందిన పూర్వభారతవీర తేజోరూపములఁ గన్నులయెదుటఁ దాండవమాడించుచున్నవి.

సీ. లోకైకవందిత వైకుంఠపాదార
వింద నిష్యంది మరందధార
సర్వసర్వంసహా పర్వతాధీశ్వర
సామ్రాజ్య పట్టాభిషవణజలము
స్ఫుటమహానటజటా జూటాటవీవాటి
కా వికస్వరమల్లికా సుమంబు
శాపాగ్నినిర్దగ్ధ సగరతనూభవ
స్వర్గాధిరోహ సోపానపంక్తి
తే. గీ. తుంగతరభంగరింగణోద్ధూత సకల
భువనకిల్బిషకర్దమ, దివిజగంగ

తత్సమాలోకనము సుఖదాయకంబు
తత్సమారాధనము భవతారకంబు.

ఈపద్యరాజము దీపాలవారి సహజానర్గళకవితామకరందధారావతరణ రామణీయకమును జాటుచున్నది.

ఉ. ఆఱని చింతచే నుడిగి, యాభరణంబులు లేక సారెకున్
సారెకు దుఃఖదుఃఖముగ, శయ్యఁగలంగు లతాంగి మేనితీ
రారయ నీ వొగి స్నవజలాశ్రులరాల్చెద, వెట్లుచూడఁగా
నోరుతురయ్య! ఆర్ద్రహృదయుల్ మిముబోంట్లొరులొందుకష్టముల్.

ఈపద్యమునందలి ప్రశ్నంపునుడులజాడ చాలఁ జాలిఁగొలుపుచున్నయది. పెక్కేల; దూతకవితయందలి పద్యములెల్ల నక్లేశాస్వాద్యమాధుర్యభరితములగు కాశ్మీరద్రాక్షాఫలములవలె మనోహరములై యొప్పుచున్నవి. మఱియు, మూలమునలేని యమూల్యభావసంపదలెన్నియో యిందు వెలయుచున్నవి.

సీ. రమణీయభర్మ హర్మ్యములచేఁ గనులకు
విందుగొల్పెడు పుటభేదనములు
కమనీయకుసుమసుగంధమ్ముకలిమి మో
దమ్మునుగూర్చు నుద్యానతతులు
అలసినయపుడెల్ల నందందు విశ్రమిం
పఁగఁ దగు రమ్యపర్వతచయంబు
వలసినయెడలఁ ద్రావగ నగు పరిలఘూ
దకములనొలయు స్రోతస్వినులును
గలిగి గమనానుకూలమై వెలయు మార్గ
మును వచించెద ముందుగా వినుము సఖుఁడ
నేఢ్చ నామకసందేశ విషయమెల్ల
నవల వినియెదను శ్రోత్రపేయంబుగాఁగ.

ఈపద్యరాజము నిసర్గసుందరమగు భారతదేశనిస్తులవస్తుసంపదను గీర్తించుచున్నది.

ఇంతటితో శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారి కవితామృద్వీకోద్యానవీథులనుండి శ్రీ సుబ్బారావుగారి కవిత్వమాకందోద్యానవాటికలోని కేగుదము.

వసంతాగమసమయమున సహజారుణమృదులములగు తీయమామిడి లేఁజిగురుల మెసవి, పికయువకము నిసర్గసుందరములగు నిజకూజితగానముల శ్రుతిసుఖదముగఁ బాడునట్లు శ్రీ రాయప్రోలు పుంస్కోకిలము ప్రశాంతముగఁ బ్రేమరసాలకిసలయకుచులఁజొక్కి నవ్యసాహిత్యకల్పతరుశాఖపై నెక్కి కర్ణరసాయనముగఁ దృణకంకణ వీణానాదములతో వీనులకు విందుచేయుచున్నయది. నవ్యనాగరికతావిలాసిని యగు సువాసినినుదుటఁగుంకుమతిలక ముండునట్లు నవ్యసాహిత్యకలాభిమానుల పద్యముల మొదట చిహ్నము లుండవు. అందుచే వారి కైతలలక్షణమును వెంటనే కనిపెట్ట వీలుకాదు. అందుకుఁ గొంత ప్రయాస మవసరము.

ఆ విపంచీపంచమస్వరముల నిటఁ గొంచెము వినిపింతును.

"పసినిమ్మపండుచాయల
గొనరెడి యూకుసుమగంధి కోమలపుటొడల్
కనుగందిన కవటా కన
వసివాడె నిదాఘతాప పరిపీడనచేన్.

ఈపద్యవిధానమాధురి తేఁటనీటియూట బాటసారుల కాప్యాయ మొదవించునటులఁ బాఠకులకు హాయిని గలిగించును.

గీ. "గ్రీష్మ ఋతు వౌట వడగాలి కీలివోలె
వీచి ప్రాణికదంబంబు వేచుచుండె
గండశిలలు చెమర్చు నాయెండవేళఁ
బెండుపడియుండె నాతఁ డా కొండకోన."

మేఘదూతయందలి యీపద్యమును, తృణకంకణమునందలి మీఁదిపద్యమును, ఉష్ణమానసాశములవలె వేసఁగివేఁడిమిని సరిగాఁ జూపుచున్నవి.

"పదియు నాల్గు వసంతముల్ వదలనట్టి
వయసు సొగసుదనం బామె మెయినెసంగ
బాల్య మెడలిన మొలుచు జవ్వనపు నాగు
ఒడలియం దందముగ నుట్టిపడుచుచుండె.

ఇందలిపదముల నాగు పాఠకశిరముల నూగాడించుననుటకు సందియము లేదు.

"ముగ్ధమధురమైన లేడి ముద్దులాట
లోలపవనాకులలతావలోకనంబు
పొడుపుటేటిమెలపు, జారుప్రాద్దువలపు
నా యమ నొకానొక వికార మందజేసె."

ఈపద్యము ముద్దులొల్కు సుద్దులతో నొద్దికగా నున్నయది.

"చేలచెఱంగునన్ మొగముచెమ్మటలొత్తు, చెయిం బెనంచు, నీ
లాలకము ల్మొగమ్ము గవియన్ బయి కడ్డముదిద్దు, మోవిపై
వ్రేలిడి యాలకించు, మురిపెంపు కనుంగవనిండ వాలికల్
దేలగజూచు, నద్దిరొ మదిం దల పోయు ననేకరీతులన్."

కవిశిఖామణి యీపద్యమున వ్యాకులచిత్తయగు మత్తకాశినీ వ్యాపారముల ముచ్చటగాఁ జిత్రించియుండెను.

"కాలమా, యాస నడియాస గాగజేసి
వేసటల ద్రోసి యాయాసపెట్ట దలతె!
వృంత మెడసేసి తింక లతాంత మెంత
తడవు కృశియించి సొబగులు చెడకయుండు."

ఈ గేయము భక్తావతంసుఁడగు త్యాగరాజుని కృతిలాలిత్యగరిమను సరిగ ననువదించుచున్నది.

"విడుపు లెఱుగని కోర్కుల, నెడలు గనని
భావపరిచయముల నింతవఱకు దనిసి
తనియని యభేదరాగబంధములు పెనచి
యేల త్రెంపంగ నిపుడు సుహృద్వతంస !"

ఈపద్యమునందు భగ్నాభిలాషిణియగు యువతీమణి యడిగిన ప్రణయార్ద్రమగు ప్రశ్నవైఖరి శిలామయహృదయులనుగూడ ద్రవింపఁ జేయఁజాలియున్నది.

"ఈ తృణకంకణంబు ధరియింపుము నీమణిబంధమందు సం
ప్రీతిని నప్పుడప్పు వలపింపుల నెయ్యము జ్ఞప్తిఁగొన్న ప్రా
భాతికవేళ నీప్రణయబాష్పకణాంజలి నింత యిచ్చి, యే
రీతిని వాడకుండ నలరింపు, మిదే తుదివాంఛ సోదరీ !"

అనురాగకిసలయపోషకమగు నీ పద్యభావ మాలించినతోడనే పాపము మిడిమొండ నడుగులు బొబ్బలెత్తఁ బ్రణయవీథిని నోడలెరుంగక రొమియునితోఁగూడి సుఖంపవలయునను పేరాసతో వనికిఁ బరుగిడి, తుదకుఁ దనయాస యాయాసమాత్రఫలక మాయెనకదాయని ఖిన్నమైయున్న యాచిన్నదానిచందము పాఠకులకు విచార ముదయింపఁ జేయకమానదు.

"మనసుచే వాక్కుచేత గర్మంబుచేత
గలుషితములు కాదగిన నీవలపు లవని
తపసుచే తాల్మిచే ధ్యానధారచేత
లీనమై యైక్య మంద జాలినది ప్రేమ"

గీటురాతిగీఁత పసిడివిలువను విడఁబఱచిచూపునట్లు, ఈసిటుగీతిక ప్రేమమోహములవెలల వేఱుచేసి చూపుచున్నది.

శ్రీ సుబ్బారావుగారు నేఁటిభావకవితాసమితికిఁ జెందినవారైనను వీరికవితావాహినిలో నవ్యసాహిత్యపట్టభద్రులు కొందఱు చిత్రించెడి

యసభ్యశృంగారవికారములు కానరావు. వీరికవితాధార శరత్కాలవాహి
నీరమువలె నిర్మలమై ప్రశాంతమై సుఖసేవ్యమై యున్నతమార్గమున
బ్రవహించుచున్నది. తృణకంకణమునందలి పద్యములన్నియు రాగమా
ధుర్యసుందరములగు నంటుమామిడిపండ్లవలె నోరూరునీతి నూగాడ
చున్నవి. ఈకవిచంద్రు లుభయులును, ఇంకను నిట్టి సరసకవితాసుధావ
యచంద్రికల నాంధ్రదేశమునఁ బ్రసరింపఁజేసి విజ్ఞానసంపదల సమకూర్చ
రుగాక.

ఓం తత్సత్.

గ్రంథస్వీకారము.

1. రాజసూయరహస్యము:—బ్రహ్మశ్రీ పిండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే విరచితము. పిఠాపురము కౌండిన్యనిలయమున లభించును. వెల రు 1—0—0.

ఈగ్రంథమున మహాభారతమునందలి ధర్మజరాజసూయవృత్తాంతము చర్చింపఁబడినది. శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు గ్రంథకర్తల నభినందించుచు వ్రాసిన విపులమగు పీఠిక గలదు. ప్రథమభాగమున గ్రంథకర్త మహాభారతము పంచమవేదమనుటకు నది విధ్యర్థవాదమంత్రాత్మకమని నిరూపించియున్నారు. మొదట జయమనుగ్రంథము భారతమహాభారతములయినదని యందఱు అంగీకరింపవలసిన విషయమే. కాని వేదప్రతిపాదిత విషయములన్నియు మహాభారతమునఁగలవని విమర్శింపఁబూనుట సమంజసముకాదు. ప్రాచీనకాలమున రాజసూయమెటులజరిగెనో తెలియుటకై వీరు 'ఐతరేయబ్రాహ్మణ శుక్లయజుర్వేద' ములఁగల భాగములఁ గైకొనియున్నారు. శునశ్శేపునిగాథ రాజసూయమున కుదాహరణముగఁ గైకొనరాదని పీఠికలో శ్రీరామలింగారెడ్డిగారే వ్రాసియున్నారు. జరాసంధవధయు నట్టిదే. ప్రాచీనకాలములోఁగల నరమేధరాజసూయాదులకును, అర్వాచీనమహాభారతేతివృత్తమునకును ముడిపెట్టుట సరికాదు. విమర్శకులు వేదపురాణయుగముల కాలవ్యత్యాసమును గమనించినటుల దోఁచుటలేదు. గ్రంథకర్తలు విశేషపరిశ్రమమొనర్చి జయాఖ్యాన మహాభారతములందలి రాజసూయగాథలకుఁగల మార్పులను జర్చించియున్నారు. ధర్మజరాజసూయము వైదికరాజసూయమనియు, శిశుపాలవధ కృష్ణునిచే సంకులకే జేయఁబడినదనియు వీరు గ్రంథాంతమునఁ దమ యభిప్రాయమును వెలిబుచ్చిరి. వీరి విమర్శనము నూతనమార్గమును ద్రొక్కినది. విజ్ఞులిందలి విషయములఁ జర్చింతురుగాక. కృష్ణరాయల దండయాత్ర, అబిసీనియా యుద్ధము, మద్య

పాన నిషేధశాసనము మొదలగు కొన్ని యనవసర విషయములు గలవు. వేదకాలమునను దత్పూర్వమునను గల పశువధ, మాంసనిషేవణము, మద్యపానము, మొదలగునవి తరువాత నిషేధింపఁబడినవి. యజ్ఞయాగాదికములఁ బిష్టపశువును గైకొనుట యందుల కుదాహరణము. అటులనే సాంఘికవిషయములు, వివాహము, పుత్రస్వీకరణాదులలోఁ బెక్కుమార్పులు, కాలానుగుణములగు నిషేధములును వచ్చినవి. వానిని విమర్శకులు చారిత్రకదృష్టితోఁ గైకొనవలసియున్నది.

---

2. రామోపాఖ్యానము:—తద్విమర్శనము. బ్రహ్మశ్రీ పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచియింపఁబడినది. పిఠాపురము వెల రు 1—4—0.

ఈగ్రంథమున భారతారణ్యపర్వాంతర్గతమును, ఎఱ్ఱాప్రగడ విరచితమునగు రామోపాఖ్యానమూలమును, నూటనలువదిరెండుపుటల విపులమగు పీఠికయుఁ గలవు. ప్రథమమున మూలకథ వచనరూపమున నొసఁగఁబడినది. అందువాల్మీకిరామాయణము,సంస్కృతభారతము, భాస్కరరంగనాథుల యాంధ్రగ్రంథములకును, ఎఱ్ఱాప్రెగడ రచనమునకును భేదము లీయఁబడినవి. తరువాత నెఱ్ఱాప్రెగడ రచించినది నష్టభాగపూరణముగాదనియు నారణ్యపర్వశేషమనియు నిరూపింపఁబడినది. పీఠికాంతమున నన్నయతిక్కనయెఱ్ఱాప్రెగడల కవిత్వధోరణిని గూర్చి పెక్కువిషయములు చర్చింపఁబడినవి. ద్రౌపదీకీచకఘట్టమున తిక్కనమూలాతిక్రమణ మొనర్చుటయేగాక రసాభాసమను దోషమునకు గుఱియయ్యెననియు నప్పటికి ద్రౌపది కఱువదియేండ్లనియు వీరు నిరూపింపయత్నించిరి. వీరివాద మీసందర్భమునఁ బండితజనాదరణీయము కాదని తెలుపవలసియున్నది. మఱియు నెఱ్ఱాప్రెగడకుఁ బ్రబంధపరమేశ్వరబిరుదముండుటచే, రామోపాఖ్యాన మొక మహాప్రబంధమని యష్టాదశవర్ణన నవరసాదుల కుదాహరణము నొసఁగుటకై

ప్రయత్నించు టనవసరము. గ్రంథకర్తలు లాంధ్రులు, వారిభాష
(పు 51-82) గూర్చి పెక్కువిషయముల వ్రాసిరి. అవి వివా
గ్రస్తములగుటయేగాక నేటి భాషాశాస్త్ర చారిత్రకపరిశోధనలక
భిన్నముగ నున్నవి. ఆపస్తంబుఁడు సాల్వదేశీయుఁడని వీరి యభ
ప్రాయము. ఆర్యావర్తమునుండి యపుడపుడుచేరిన యార్యులసంస్కృ
తము, దండాదుల ప్రాకృతము, భోజకాకతీయాదుల శౌరసేని, ఖరాదుల
పైశాచి (ప్రాచీనద్రావిడము) కాలాంతరముల మిళితమై యాంధ్రమైన
దట. కాకతీయులు యెపుడో, యెట్లో యాంధ్రావనిఁ జేరిరట. వారితో
శౌరసేని దక్షిణాపథముఁ జేరెనట. ఆంధ్రకర్ణాటమళయాళభాషలు ప్రా
కృతమ్మట్ల ములోనివని వీరియభిప్రాయము. పాలమూరు, కొండనూగూరు
మాలెపాడుశాసనము లీయఁబడినవి. ప్రస్తావవశమున భోజునికథలును
గలవు. ఐతరేయబ్రాహ్మణమునఁగల యాంధ్రులప్రశంసకును, తైత్తిరీ
యమునఁగల 'ఆంధుని'కిని ముడిపెట్టఁబడినది. ఇట్టివిషయములు పెక్కు లు
గలవు.

---

3. అభిషిక్తరాఘవము:—శ్రీ వాడ్రేవు సీతారామస్వామిగారిచే
సుప్రసిద్ధమగు శ్రీ రామేతివృత్తముతో రచింపఁబడిన యేడంకముల
నాటకము. ఈనాటకము ప్రాచీనకవిపుంగవుల గ్రంథముల ననుసరించు
చున్నదనియు, 'కూరుపుభంగి క్రొత్త' యనియు వ్రాయఁబడినది. పెక్కు
తావుల భాసాదులనాటకములకుఁ గేవల మనువాదముగనే యున్నది.
ప్రతిమానాటకమునఁ బ్రథమపంచమాంకము లిందలి ప్రథమద్వితీ
యాంకములతోఁ బోల్చిచూడనగును. ఇది స్పష్టముగ నెచటను దెలు
పకపోవుటచే గ్రంథమునందలి విషయములు కవిగారిచేఁ గల్పిత
ములని పీఠికలోఁ బ్రమాదమున వ్రాయఁబడినది. భవభూతి రాజశేఖ
రాదులు రామాయణేతివృత్తమును నాటకమునఁ బ్రదర్శింపఁబూని విఫ

లుహైరనియు, కవిగారు కృతకృత్యులైరనియు వ్రాయుట యతిశయోక్తి. శ్రీరామేతివృత్తము నెందరెన్నివిధముల రచించినను హృద్యముగనుండు నని చెప్పనవసరములేదు. శైలి సరళము. మృదుమధురపదభూయిష్ఠ ము. విజయనగరవాస్తవ్యులగు రావుసాహేబు వి. జి. సుబ్బయ్యపంతులు గారి కంకితము వెల రు 1—0—0.

---

4. శ్రీమదాంధ్రమహాభారతసంశయవిచ్ఛేదము:—వఝ సూర్య నారాయణగారు ధూళిపూడి. మహాభారతమునందలి 'ధర్మముఖ్యవిష యాంతరభావపదార్థసారము'ల గ్రహింపలేక భారతమునకుఁ గొందఱ పార్థము వ్రాసి కుక్కలు చించిన పుల్లెఁ జేయఁగాఁ దొడగుటచే నీగ్రంథ మును రచించితిమని గ్రంథకర్తలు దెలిపియున్నారు. ఇందు ప్రశ్నోత్తర దృష్టాంతములుగఁ బద్యరూపమున మహాభారతమునందుఁ గల పెక్కు- విషయములు చర్చింపఁబడినవి. ప్రతియంశమునుగూర్చియు భారతము నుండి ప్రమాణములీయఁబడినవి. గ్రంథకర్తల యభిప్రాయము లెటు లున్నను విషయము మిగులఁ బ్రధానము నుపయోగకరమైనదనుట నిస్సం శయము. వీరీ పద్యరచనువిడచి గద్యమున నీగ్రంథమును రచించినచో వీరి ప్రయత్న మింకను శ్లాఘనీయముగ నుండి యుండును.

వెల రు 1—0—0.

---

5. ఆంధ్రకథాసరిత్సాగరము ౫వ లంబకము:—ఇది శ్రీపీఠికా పురమహారాజాస్థానకవీశ్వరులగు బ్ర॥ శ్రీ॥ ఓలేటి వేంకటరామశాస్త్రులు గారు రచించిన కథాసరిత్సాగరములోని నైదవలంబకము. దీనికిఁ జతు ర్దారికాలంబకమని పేరు. ఈలంబకమున మూఁడుతరంగములుకలవు. ఇంచు మించుగా ౮౦౦ పద్యము లున్నవి. ౧౯౮ పుటలు. శాస్త్రిగారి కవిత్వ ధారను బరిషత్పత్త్రిక లోకమున కిదివఱకే వెల్లడిచేసియున్నది. ఈసం పుటమునందలి పద్యములు నిర్దుష్టములును హృద్యములునై యున్నవి.

ఆంధ్రీకరణవిధానము.

శ్లో. కిరీటీ కుండలీ దివ్యః ఖడ్గీ చావాతర త్పుమాన్
ప్రణతం కల్పితాతిథ్యం తేనా ద్వత్సేశ్వరోఽథ తమ్
క స్త్వం కిమిహ తే కార్య మిత్యపృచ్ఛ త్సకౌతుకమ్
సో ప్యవాదీ దహం మర్త్యో భూత్వా విద్యాధరాధిపః
సమ్పన్న శ్శక్తి వేగాఖ్యః ప్రభూతాశ్చ మమారయః.

గీ. అనుచు నిట్లు యౌగంధరాయణుండు దెల్ప
చుండఁ గుండలియును ఖడ్గియును గిరీటి
యునగు నొకదివ్యపూరుషుం డుప్పరమున
నుండి చయ్యన డిగి నృపునొద్ద నిలిచె.

క. నిలిచిన నచ్చెరుపడి భూ
తలనాథుండు భక్తివినయతత్పరుఁ డై యం
జలి ఘటియించి నమస్కృతి
సలిపి తనిపె నతని నతిథి సత్కారములన్.

చ. పదపడి యాతనిం గని నృపాలకుఁ డిట్లనెనో మహాత్మ యే
పదమున నుండి నీ విటకు వచ్చితి వెవ్వఁడ వీవు కార్యమె
య్యది యిట నీకుఁ దెల్పఁదగు నేని వచింపఁగఁ గోరువాఁడ నా
కది విన గౌతుకంబు హృదయంబునఁ దద్దయు నుప్పతిల్లెడున్.

క. అనుటయు నతఁ డిట్లనెనో
జననాథా నేను మర్త్యజన్ముఁడ నట్ల
య్యును విద్యాధరవిభుతన్
గనినాఁడను శక్తివేగ నామాంకితుఁడన్.

వ. నాకుఁ బెక్కండ్రు శత్రువులు కలరు.

ఏలాగో వీరు ప్రకటించు భాగములకు వెలలు తెల్పుట లేదు.

పత్రికాస్వీకారము.

1. విభూతి. సికింద్రాబాదు పట్టణమునఁ బ్రతిమాస శివరాత్రిని వెలువడు పత్రిక. ప్రథమపుండ్రమునందుఁ బ్రథమ రేఖాంకిత మగు సంచిక యీసంవత్సర మహాశివరాత్రికిఁ బ్రచురింపఁబడినది. కేవలము వీర శైవ మతవిషయములను గూర్చిన వ్యాసములే గాక సారస్వతవిషయములకు సంబంధించిన వ్యాసములు, భారతదేశమునందలి భాషాసమస్య, శుద్ధబోధిజాతకము, మేఘదూతకథకు మూలము మొదలగునవి కలవు. నిజాము రాష్ట్రమునఁ బ్రకటింపఁ బడుచున్న యీ పత్రిక యచటి యాంధ్రుల విజ్ఞానమునకుఁ దోడ్పడి యభివృద్ధిని గాంచు గాక.

సంవత్సర చందా రు 2-8-0 వలయువారు 4298 సజన్‌లాల్ వీథి సికింద్రాబాదు, దక్కన్ అని వ్రాయవలయును.

2. ఆంధ్రి. ఇది కాకినాడ తాలూకా పల్లిపాలెములో శ్రీమధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారిచేఁ బ్రకటింపఁ బడుచున్న మాస పత్రిక. ఈపత్రిక వైశాఖసంచిక మాకార్యస్థానమును జేరినది. గ్రామవాసులలో విద్యావిజ్ఞానవ్యాప్తికై యుదయించినటుల సంపాదకులు వ్రాసియున్నారు. ఇందు ఆంధ్రనాటకోత్పత్తి, కళావిష్కరణము మొదలగు వ్యాసములుగలవు. వ్యాసములచివరసంపాదకులయభిప్రాయములుగలవు. అవి గమనింపఁదగినవి. సంవత్సరచందా యొక రూప్యముమాత్రమే. వీరలు యువకులయ్యు నేకాగ్రతతో నిట్టి యమూల్యభాషాసేవకులగుట మిక్కిలి శ్లాఘనీయము. ఆంధ్రీకుటీరమునుండి వెలువడుచున్న నీ యాంధ్రిని యాంధ్రు లాదరింతురుగాక.

3. నవశక్తి. బెజవాడలో నాంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ వారిచేఁ బ్రకటింపఁ బడుచున్న వారపత్రిక. సోషలిస్టు సంఘమువారి యాశయములతో రాజకీయవిషయములు విమర్శింపఁబడును. కార్మిక, కర్షకజీవనముల నూతనశక్తిని, యుత్సాహమును గలుగఁ జేయుటయే యీపత్రికముఖ్యోద్దేశము. సంవత్సరచందా రు 3-0-0.

4. ఆంధ్రవాణి. ఈపత్రిక బెజవాడలో వారమునకు రెండుసారులు ప్రకటింపఁబడుచున్నది. ఇందు రాజకీయ, సాంఘికాది విషయములు జర్చింపఁబడును. సంవత్సరచందా రు 6-0-0.